ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
4-1-2023 బుధవారం సంపుటి : 28 సంచిక : 335, పేజీలు : 10+4 వెల : 6.50

27 మందికి ప్రవాస భారతీయ సమ్మాన్ 5లో
టిపిసిసి శిక్షణ కోసం సీనియర్లకు ఖర్గే ఫోన్ 7లో



## 31 నుంచి పార్లమెంటు

### ఫిబ్రవరి 1నే కేంద్ర బడ్జెట్

**న్యూఢిల్లీ, జనవరి 3:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభమవుతాయని కేంద్ర ప్రభుత్వవర్గాలు తెలిపాయి. తొలిరోజు పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో జరిగే సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభలను ఉద్దేశించి ప్రారంభోపన్యాసం చేస్తారు. ఆ తర్వాత పార్లమెంట్‌లో ఆర్థిక సర్వేను కేంద్రప్రభుత్వం ప్రవేశపెడుతుంది. ఫిబ్రవరి 1న ఆర్థికమంత్రి నిర్మలా ≫2



## టాప్ టెన్‌లో భారత్

### శాస్త్రీయ విజ్ఞానంలో ముందంజ: ప్రధాని

**న్యూఢిల్లీ, జనవరి 3:** విజ్ఞాన శాస్త్రానికి సంబంధించి అత్యుత్తమ దేశాల జాబితాలో భారత్‌దేశం కూడా ఉందని ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. టాప్‌టెన్ దేశాల్లో భారత్‌కూడా ఒకటి అని ప్రధాని అన్నారు. మంగళవారం 108వ ఇండియన్‌సైన్స్‌కాంగ్రెస్‌ను ప్రధాని వర్చువల్ విధానంలోప్రారంభించి ప్రసంగించారు. మహారాష్ట్రలోని సంత్ తెకాదోజీ మహారాజ్ నాగ్‌పూర్ యూనివర్సిటీలో ఈసదస్సు జరుగుతోంది. ఈ సదస్సులోప్రధాని వర్చువల్‌గా మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రంలో భారత్‌ను ≫2

# ఈసారి ఎన్నికల పద్దు!



### కొత్త పథకాలు, సంక్షేమ కార్యక్రమాలకు భారీగా నిధులు
### శాఖలవారీగా సిద్ధమవుతున్న ప్రతిపాదనలు
### కేంద్ర ప్రభుత్వ కేటాయింపులపై 1న స్పష్టత
### సొంత ఆదాయాలపైనే తెలంగాణ సర్కార్ దృష్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి3:** రాష్ట్ర వార్షిక (2023-24)బడ్జెట్ కసరత్తు కోసం రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు సన్నద్ధమవుతున్నారు. త్వరలో ప్రిబడ్జెట్ కసరత్తుకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వనుంది. సిఎం కెసిఆర్ ఆదేశాలతో ఆర్థిక శాఖ ఎన్నికల బడ్జెట్ రూపకల్పనకు సిద్దమవుతోంది. కేంద్ర బడ్జెట్ నుంచి తెలంగాణకు వచ్చే ఆర్థిక కేటాయింపులు,ఇతర అంశాలపై ఫిబ్రవరి 1న స్పష్టత రానుంది. కేంద్ర వనరులు, గ్రాంట్లు,సాయాలపై ఆధారపడకుండా సొంత వనరుల ఆదాయంపైనే సర్కార్ దృష్టి సారించింది. ఈ మేరకు బడ్జెట్ పద్దులను,బడ్జెట్ పరిమాణాన్ని పెంచుకోవాలని భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా శాఖల వారీగా విస్తృత కార్యాచరణ మొదలైంది. ఈ ఏడాదిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కొత్త పథకాలు,సంక్షేమ కార్యక్రమాలకు భారీగా నిధులను కేటాయించేలా సిఎం కెసిఆర్ ఆర్థిక శాఖను ఆదేశించినట్లు సమాచారం.పన్నులు, పన్నేతర ఆదాయాలపై 20శాతంమేర అంచనాలను పెంచుకునేందుకు సర్కార్ కార్యాచరణను ఆర్థిక శాఖ సిద్దం చేయనుంది.

వచ్చే ఆర్థిక ఏడాదిలో సంక్షేమ పథకాలకు భారీగా వ్యయాలు, అందుకు అనుగుణంగా కేటాయింపులు చేయాల్సి ఉంది. రైతుబంధు, ఆసరా పింఛన్లు,దళితబంధు,రైతుబీమా, విద్యుత్ సబ్సిడీలు,విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు,కెసిఆర్ కిట్,షాదీ ముబారక్,కళ్యాణలక్ష్మీ,కొత్త ఇంటి పథకంతో పాటు అనేక పథకాలకు భారీగా నిధుల సమన్వయం, సర్దుబాటు తప్పనిసరి కానుంది. ఎన్నికల ఏడాదిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ తప్పనిసరి కావడంతో డిసెంబర్‌లో రాబడుల ఆధారంగా ప్రభుత్వం అంచనాలను రూపొందించుకుంటోంది. ప్రస్తుత ఆర్థిక ఏడాది చివరి త్రైమాసికానికి చేరడంతో రాష్ట్ర రాబడులు, అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం త్వరలో సమీక్షించనుంది. బడ్జెట్ కూర్పునకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో రాష్ట్ర ప్రభుత్వం తాజా బడ్జెట్‌ను సమీక్షించుకోనున్నది. శాఖల వారీగా ఇప్పటి వరకు నిధుల వ్యయం,ఇంకా పెండింగ్‌లు,పథకాల వారీగా కావాల్సిన మొత్తాలు, ఈ ఆర్థిక ఏడాది చివరకు ఇంకా ఎంత మొత్తం తప్పనిసరి పథకాలు, వ్యయాలు,ఖర్చులు ఉన్నాయనే కోణంలో సమగ్రంగా సమీక్షించనుంది. ఇదిలా ఉండగా, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన గ్రాంట్లలో కోతలు,సెస్సుల పేరుతో ఎగవేతలు,జిఎస్టీ బకాయిలు,పెండింగ్ బకాయిలను విడుదల చేయడంలో కేంద్ర వైఖరి కారణంగ రాష్ట్ర ఖజానాకు తీరని నష్టం కలుగుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర బడ్జెట్ అంచనాలు తారు మారు అవుతున్నాయి. రకరకాలుగా బడ్జెట్‌లో నిర్దేశించుకున్న రాబడులు,ఆదయాలపై రూ.50వేల కోట్లులోటు ఏర్పడనుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఈ ఏడాది 80శాతం మేర రాష్ట్రానికి రావాల్సిన నిధులు తగ్గాయని సిఎం కెసిఆర్‌కు ఆర్థిక శాఖ ఇచ్చిన నివేదికలో వెల్లడించింది. అన్ని రకాల పెండింగ్ నిధులు కలుపుకుని ఈ ఏడాదికి కేంద్రంనుంచి ఇంకారూ.35వేల కోట్లు తెలంగాణకు రావాల్సి ఉందని ఆర్థిక శాఖ అధికారులు అంచనా వేశారు.

ఎఫ్ఆర్‌బిఎం పరిమితులను సకాలంలో ఇవ్వకపోవడం,అప్పుల పరిమితుల్లో కోతలు విధించడం వంటి వాటితో పాటు,కొత్త కొత్త చట్టాలతో షరతులు విధించి వాటిని అమలు చేస్తేనే అప్పుల పరిమితిన పెంచుతామని బహిరంగ బెదిరింపులకు కేంద్రం దిగుతోంది. ఇలా ఈ ఏడాదిలో ఎఫ్ఆర్‌బిఎంలో కోతలు విధించకుండా ఉండి ఉంటే రాష్ట్ర ఆదాయం మరింతగా పెరిగి,దాదాపు 22శాతం వృద్ధిరేటు నమోదయ్యేదని ఆర్థిక అధికారులు భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రయోజిత పథకాల రూపంలో గత 8 సంవత్సరాల్లో రాష్ట్రానికి రూ.47,312 కోట్ల నిధులు మాత్రమే ≫2



బిజెపి అధ్యక్షుడిగా నడ్డా
## పొడిగింపు?
### 16,17 తేదీల్లో పార్టీ కార్యవర్గం భేటీ

**న్యూఢిల్లీ, జనవరి 3:** భారతీయ జనతాపార్టీ జాతీయ కార్యవర్గసమావేశం ఈనెల 16,17 తేదీల్లో ఢిల్లీలో నిర్వహించేందుకు నిర్ణయించింది. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా పదవీకాలం మూడేళ్ల కాలపరిమితి ముగియడంతో బహుశా ఈసమావేశంలో ఆయన పదవీకాలం పొడిగించవచ్చని పార్టీలో చర్చలు కొనసాగుతున్నాయి వచ్చేనెలాఖరులోనే నడ్డాపదవీకాలం ముగుస్తోంది. బిజెపికి అత్యంత కీలకమైనీ కార్యవర్గ సమావేశంలోనే ఈ ఏడాదివచ్చే ఏడాది తొలినాళ్లలోజరిగే తొమ్మిది రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కార్యాచరణపైనా చర్చిస్తారని అంచనా. వీటితోపాటే బిజెపిఅధ్యక్షుడు నడ్డాపదవీకాలం పొడిగింపు అంశంకూడా చర్చకువస్తుందని, రానున్న ఎన్నికల దృష్ట్యా కొత్త అధ్యక్షుడి నియామకం కంటే ప్రస్తుత ≫2



థియేటర్లలో తినుబండారాలపై
## ఓనర్లదే విచక్షణ
### సుప్రీం కోర్టు తీర్పు

**న్యూఢిల్లీ, జనవరి 3:** సినిమాహాళ్లు,మల్టీప్లెక్స్‌ల్లోకి ప్రేక్షకులు తమ సొంత తినుబండారాలను తీసుకెళ్లడానికి సినిమాహాళ్లు జిమ్‌లు కాదని, ఈ సంస్థలు ప్రైవేటు ఆస్తులని, వాటి యజమానులకు బయటి తినుబండారాలను అనుమతించాలా వద్దా అనే హక్కులు ఉంటాయని సుప్రీంకోర్టు సూచించింది. ఇక సినిమాహాళ్లలోనికి జిలేబీలు కూడా చిత్రాలు చూసేందుకు అనుమతించాలాఅని బెంచ్ ప్రశ్నించింది. బయటి తినుబండారాలను అనుమతించడంపై ఉన్న నిషేధం తొలగించాలంటూ వచ్చిన పిటిషన్‌ను విచారించిన సుప్రీం సినిమాహాళ్లు, మల్టిప్లెక్స్‌లకే ఈ ≫2

## ఎపిలో రోడ్లపై సభలు, ర్యాలీలు నిషిద్ధం!

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న విపరిణామాల రీత్యా సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్రంలో రహదారులపై బహిరంగ సభలు,ర్యాలీలను నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఇకపై జాతీయ,రాష్ట్ర, మున్సిపల్. పంచాయతీ రాజ్ రహదారులపైన, మార్జిన్లలో సభలు, ర్యాలీలకు అనుమతించేంది లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది.మార్జిరల్లో సభలు,ర్యాలీలకు అనుమతించేది లేదని స్పష్టంచేసింది. అత్యంత అరుదైన సందర్భాల్లో జిల్లా ఎస్పీలు, పోలీసు కమీషనర్లు కచ్చితమైన షరతులతో అనుమతి ఇవ్వొచ్చునని మినహాయించింది. ఈ మేరకు హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 1861 పోలీసు చట్టం ప్రకారం హోంశాఖ ముఖ్య కార్యదర్శి ≫2


ఆనంద్‌కు అదనపు బాధ్యత


స్వాతీ లక్రా బదలీ


స్టీఫెన్ రవీంద్రకు అదనపు బాధ్యత

## భారీగా ఐపిఎస్‌ల బదలీలు

### పోలీస్ హౌజింగ్ ఎండీగా రాజీవ్ రతన్ బదలీ
### సివి ఆనంద్‌కు యాంటీ నార్కోటిక్స్ అదనపు డిజిగా అదనపు బాధ్యత
### స్టీఫెన్ రవీంద్రకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఐజిగా అదనపు బాధ్యత
### టిఎస్ఎస్‌పి బెటాలియన్ అడిషనల్ డిజిగా స్వాతి లక్రా బదలీ


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి3:** రాష్ట్ర ప్రభుత్వం భారీగా ఐపిఎస్ అధికారులను బదిలీ చేసింది. ఏకంగా 29 మంది ఐపిఎస్ అధికారులను మంగళవారం రాత్రి పొద్దుపోయాక బదిలీ చేసింది. వారి బదిలీల వివరాలు ఇలా ఉన్నాయి. అదనపు డీజీ రాజీవ్ రతన్ రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ ఎండీగా బదిలీ అయ్యారు. కొత్తగా ఏర్పాటైన యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అదనపు డీజీగా నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. రైల్వేస్ రోడ్ సెఫ్టీ అడనపు డీజీపీగా ఉన్న సందీప్ శాండిలయ్యను తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా బదిలీ చేశారు. అపరేషన్స్ అదనపు డీజీగా ఉన్న కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డిని అర్గనైజేషన్ లీగల్ అడిషనల్ డీజిపిగా బదిలీ చేశారు. అడిషనల్ డిజిపి(పర్సనల్)గా ఉన్న బి.శివోధర్‌రెడ్డిని రైల్వేస్, రోడ్ సేఫ్టీ అడిషినల్ డిజిపిగా బదిలీ అయ్యారు. టిఎస్ఎస్‌పి బెటాలియన్ అడిషనల్ డిజీపీగా ఉన్న అభిలాష్ బిస్తను వెల్ఫేర్, స్పోర్ట్స్ అదనపు డిజిపిగా బదిలీ అయ్యారు. ఇదే సమయంలో ఆమెకు హోమ్ గార్డ్స్ అడిషినల్ డీజీపీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఏసీబీ డైరెక్టర్‌గా ఉన్న శిఖా గోయల్‌ను వుమెన్ సేఫ్టీ,షీ టీమ్స్ అదనపు డిజిగా బదిలీ చేశారు. టిఎస్ఎల్‌పిఆర్‌బీ చైర్మన్‌గా వివి శ్రీనివాసరావుకు పోలీస్ కంప్యూటర్ సర్వీస్ అడిషనల్ డిజి బాధ్యతలు అప్పగించారు. వుమెన్ సేఫ్టీ అడిషినల్ డిజీగా ఉన్న స్వాతీ లక్రాను టిఎస్ఎస్‌పి బెటాలియన్ అడిషనల్ డీజీగా బదిలీ చేశారు. పోస్టింగ్ కోసం వేచియున్న విజయ్‌కుమార్‌ను గ్రేహౌండ్స్ అక్టోపస్ అదనపు డిజీగా బదిలీ చేశారు. నార్త్ జోన్ అడిషనల్ డీజీగా ఉన్న వై.నాగిరెడ్డిని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్‌గా బదిలీ చేశారు. పోస్టింగ్ కోసం వేచియున్న విక్రమ్‌సింగ్ మాన్‌ను లా అండ్ ఆర్డర్ అదనపు కమిషనర్‌గా నియమించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ఉన్న ≫7

## 18న కంటి వెలుగు

### రెండో విడతలో 100 రోజులు
### ప్రారంభించనున్న సిఎం కెసిఆర్
### సన్నద్ధతపై మంత్రి హరీష్ సమావేశం


మంగళవారం హైదరాబాద్‌లో కంటివెలుగుపై నిర్వహించిన సమీక్షలో మంత్రులు హరీష్‌రావు, తలసాని, ఎర్రబెల్లి, జగదీశ్‌రెడ్డి, సిఎస్ సోమేశ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి3:** రాష్ట్ర ప్రజలకు కంటి సమస్యలు దూరం చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈనెల 18న రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు కంటి వెలుగు సన్నద్ధతపై గురువారం బిఆర్‌కే భవన్‌లో మంత్రుల ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా రాష్ట్రంలో ఈ నెల 18 నుంచి కంటి వెలుగు రెండో దశను ప్రారంభించనున్నట్లు హరీష్ రావు తెలిపారు. ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు మంగళవారం బీఆర్‌కే భవన్‌లో మంత్రులతో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో మంత్రులు జగదీష్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్,ఎర్రబెల్లి దయాకరరావుతోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్, వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ ఇతర వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు. బీఆర్‌కే భవన్ నుంచి మంత్రులు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఇతర జిల్లాల నుంచి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, జిల్లా కలెక్టర్లు, వైద్య, ఆరోగ్య శాఖతోపాటు ఇతర శాఖల అధికారులు వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ ముగిసిన అనంతరం ఈ నెల 18 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వ్యాప్తంగా రెండో దశ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని మంత్రి హరీష్ తెలిపారు. నివారించ తగిన అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందన్నారు. ప్రపంచంలోనే నిర్దేశిత కాలంలో పెద్ద సంఖ్యలో కంటి పరీక్షలు నిర్వహించి, మొదటి దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం విజయవంతం చేసిందని, 1.54కోట్లమందికి స్క్రీనింగ్ చేసి 50లక్షల కళ్లద్దాలు ఇచ్చామన్నారు. అదే స్ఫూర్తితో రెండో దఫా కంటి వెలుగు ప్రారంభిస్తున్నామని, గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డు కేంద్రంగా ఎక్కడికక్కడే ≫7


చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్

సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్
## ఆత్మహత్య

**నేరెడ్‌మెట్, జనవరి 3 ప్రభాతవార్త:** హకీంపేట్‌లో విధుల నుంచి తొలగించబడిన ఓ సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జవహార్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హకీంపేట్‌లో జరిగిన ఈ సంఘటన ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్ కథనం ప్రకారం. నిజామాబాద్ జిల్లా సింగాయపల్లి గ్రామానికి చెందిన ≫2

రేపో, మాపో భారీగా
## ఐఎఎస్‌ల బదలీలు
### ముఖ్య కార్యదర్శులు సహా పలువురికి స్థానచలనం

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను ఇటీవల పెద్ద ఎత్తున పునర్వ్యవస్థీకరించిన నేపథ్యంలో తాజాగా ఐఏఎస్ అధికారుల బదిలీలపై తెలంగాణ ప్రభుత్వం దృష్టిసారించింది. అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్నందున ఈ నెల 5వ తేదీ తర్వాత ఐఏఎస్ అధికారులను బదిలీ చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే దీనికి సంబంధించి కసరత్తు పూర్తయింది. ప్రస్తుతం ఈ బదిలీల జాబితా ముఖ్యమంత్రి కార్యాలయం పరిశీలించిన తదుపరి, స్వల్ప మార్పులతో సీఎం కేసీఆర్ అందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. అధికారిక వర్గాల వివరాల ప్రకారం కలెక్టర్‌ల దగ్గర నుండి కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రటరీలతో పాటు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శుల వరకూ ఐఏఎస్ అధికారులను పునర్వ్యవస్థీకరణ చేస్తున్నారు. చివరిసారిగా 2020 ఫిబ్రవరి 3వ తేదీన వివిధ జిల్లాలకు కలెక్టర్లతో సహా 50 మంది ఐఏఎస్‌న అధికారులను బదిలీ చేశారు. ఈ ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికలనేపథ్యంలో సిఎం కేసీఆర్ ఇప్పుడు కూడా ఇదే తరహాలో పునర్నిర్మాణం చేస్తున్నారు. ≫2



సునీల్‌కు హైకోర్టులో
## చుక్కెదురు
### వార్ రూం కేసులో పోలీసుల విచారణకు హాజరు కావాలని ఆదేశం

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన కాంగ్రెస్ వార్ రూం కేసులో పార్టీ సోషల్ మీడియా నిర్వహణదారు సునీల్ కనుగోలుకు హైకోర్టులో చుక్కెదురయ్యింది. టిఆర్ఎస్ సహా బిజెపి నేతలపై సోషల్ మీడియాలో ఇబ్బందికర పోస్టింగులు పెట్టినందుకు సిటీ సిసిఎస్ పోలీసులు సునీల్ కనుగోలు సహా నలు గురిపై గత నవంబర్ నెల 24వ తేదీన కేసు నమోదు చేయడంతో పాటు ≫2

## పోలవరంపై కెసిఆర్ వైఖరి ఏమిటి?



### జాతీయ అధ్యక్షుడు లేని బిఆర్ఎస్‌కు రాష్ట్ర అధ్యక్షుడా?: బండి సంజయ్

**హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌కు జాతీయ అధ్యక్షుడు లేకుండానే రాష్ట్ర అధ్యక్షుడిని ప్రకటించడం విడ్డూరంగా ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇక్కడ ఉన్న ఆంధ్రా ఓటర్లను నమ్మించి ఓట్లు వేయించుకోవడం సిఎం కెసిఆర్‌కు తెలిసిన విద్య అన్నారు. ఓట్లు అయినపోయిన తరువాత వాటా పేరుతో ఏపి, తెలంగాణ అని మళ్లీ రెచ్చగొడతారని అన్నారు. గతంలో ఏపి వాళ్లను ఎన్నో సార్కు అవమానించలేదా అంటూ ప్రశ్నించారు. ఒక పార్టీకి జాతీయ అధ్యక్షుడు ఉంటే ఆయన రాష్ట్ర అధ్యక్షుడిని ప్రకటిస్తారని, కానీ బిఆర్ఎస్ ఇప్పటి వరకు జాతీయ అధ్యక్షుడే లేడు అన్నాడు. సొంత రాష్ట్రంలోనే పార్టీ అధ్యక్షుడిని ప్రకటించలేదు. కానీ పక్క రాష్ట్రానికి అధ్యక్షుడిని ప్రకటించారు. అంటే బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి ఏమిటో తెలిసిపోతుందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ గురించి ≫7



మంగళవారం ఘజియాబాద్‌లో జరిగిన భారత్ జోడో యాత్ర సభలో అభివాదం చేస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ తదితరులు

# సునీల్‌కు హైకోర్టులో చుక్కెదురు

విచారణకు రావాలని సిఆర్‌పిసి 41 సెక్షన్ కింద నోటీసులు జారీ చేయడం తెలిసిందే. అయితే పోలీసుల విచారణకు రాకపోవడంతో మాదాపూర్ లోని మైండ్‌షేర్ యునైటెడ్ ఫౌండేషన్‌లో గల అతని కార్యాలయంపై గత నెల 13వ తేదీన సిసిఎస్ పోలీసులు దాడి చేసి అక్కడవున్న కంప్యూటర్లు, ఇతర వస్తువులను జప్తు చేయడం విదితమే. దీని తరువాత సిసిఎస్ నోటీసులు అందుకోకుండా సునీల్ అజ్ఞాతంలో వెళ్లగా అక్కడ వున్న ముగ్గురు ఉద్యోగులను అదుపులోకి తీసుకుని నోటీసులు ఇచ్చి విడుదల చేశారు. దీని తరువాత సునీల్‌కు నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు పలుమార్లు ప్రయత్నించగా అ తను అందుబాటులో రాలేదు. ఇదే సమయంలో అతని తరపున కాంగ్రెస్ నాయకులు నోటీసులను అందుకోవడం మరింత సంచలనం రేపింది. ఇప్పటికే పలుమార్లు వి చారణకు రావాలని కోరినా సునీల్ రాకపోవడంతో అతని కోసి సిసిఎస్ పోలీసులు గాలింపు చేబట్టారు. ఇదే సమయంలో పోలీసులు తనకు జారీచేసిన తాఖీదులను సస్పెండ్ చేయాలని సునీల్ దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం నాడు హైకోర్టులో విచారణ జరిగింది. విచారణ సందర్భంగా సునీల్ తరపు న్యాయవాది, పోలీసుల తర పు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు పోలీసుల నోటీసును సస్పెండ్ చేయాలన్న సునీల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. పోలీసుల నోటీసులకు సునీల్ వెంటనే స్పందించడంతో పాటు విచారణకు కచ్చితంగా హాజరు కావాల్సిందేనని ఆదేశించింది. ఇదే సమయంలో వార్ రూం వ్యవహారంలో పోలీసుల విచారణకు సహకరించాలని ఆదేశించింది. అయితే విచారణ సమయంలో కానీ విచారణ తరువాత కానీ సునీల్‌ను పోలీసులు అరెస్టు చేయరాదని హైకోర్టు పోలీసులను ఆదేశించింది.

# ఎపిలో రోడ్లపై సభలు, ర్యాలీలు నిషిద్ధం!

హరీశ్‌కుమార్ గుప్తా పేరిట ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రోడ్లపై బహిరంగ సభలు,ర్యాలీలతో ప్రజలకు అసౌకర్యం కలిగిస్తుండటంతో పాటు, వాటి నిర్వహణలో లోటుపాట్లు,నిర్వాహకుల నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుంది.దీంతో పోలీసు శాఖ 30 పోలీసు యాక్ట్‌ను అమలు చేస్తూ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. వివిధ పార్టీలు,ఇతర సంస్థల సభలను ఎంపిక చేసిన ప్రదేశాల్లో నిర్వహించుకోవచ్చునని చెప్పింది.ఒక వేళ అత్యంత అరుదైన సందర్భాల్లో జిల్లా ఎస్పీలు, పోలీసు కమీషనర్లు సంతృప్తి చెందితే షరతులతో సభలు,ర్యాలీలకు అనుమతినివొచ్చనని ఉత్తర్వుల్లో ఉంది.అయితే నిర్వాహకులు ముందుగా లిఃత పూర్వకంగా అనుమతిని తీసుకోవాల్సి ఉంటుంది.సభను ఏ ఉద్దేశంతో నిర్వహిస్తున్నారు. ఏ సమయం నుంచి ఏ సమయం వరకు నిర్వహిస్తారు,కచ్చితమైన రూట్ మ్యాప్,హాజరయ్యేవారి సంఖ్య,సక్రమ నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. వాటిపై జిల్లా ఎస్పీ,పోలీసు కమిషనర్ సంతృప్తి చెందితే నిర్వాహకులు పేరిట షరతులతో అనుమతినిస్తారు. సభ,ర్యాలీ నిర్వహణలో షరతులను ఉల్లంఘిస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.

## కొత్త సెక్రటేరియట్‌కు 18న పూజ!

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** తెలంగాణ సచివాలయ నూతన భవన నిర్మాణం చివరి దశకు చేరుకుంది. ఈ నెల 18వ తేదీ నాటికి భవన నిర్మిణం పనులు పూర్తి కాకపోయినా, అదే రోజు పూజలు నిర్వహించేందుకు వీలుగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ రోజున సచివాలయ నూతన భవనాన్ని ప్రారంభించాలని గత నెలాఖరులోనే సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టారు. అనివార్య కారణాలతో ఆ తేదీ నాటికి మంత్రులు, కార్యదర్శుల ఛాంబర్లు పూర్తి కాకున్నా పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలుగా ముఖ్యమంత్రి కార్యాలయంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మరో రెండు లేక మూడు శాఖల మంత్రుల కార్యాలయాలను పూర్తి చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి, సిఎస్ కార్యాల యాలు ఇప్పటికే 95 శాతం పనులు పూర్త య్యాయి. ఇదే సమయంలో మంత్రులు, సం బంధిత శాఖల ముఖ్య కార్యదర్శుల చాంబర్లు, సెక్షన్ కార్యాలయాలు కూడా శరవేగంగా సిద్ధమవుతున్నాయి. వైరింగ్, ఫర్నిచర్ ఏర్పాట్లకు సంబంధించిన పనులు సైతం చకచకా జరుగుతున్నాయి. మొత్తం ఈ పనులన్నింటిలోనూ సుమారు 3 వేల మంది కార్మికులు మూడు షిఫ్టుల్లోన పనులు చేస్తున్నారు. ఇటీవలే సచివాలయం పై భాగాన డోమ్‌లను ఏర్పాటుశారు. దీనికి సంబంధించి డోమ్‌ల కాంక్రీట్ పనులు పూర్తయ్యాయి.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:03/01/23

DAY - SINGAM SERIES Dr No:168
1st Prize Rs.100000/- 858794
2nd Prize Rs.7000/- 91004
3rd Prize Rs.3500/-
02059 06567 15697 17640 18704
28626 35713 41313 60124 83852
4th Prize Rs.200/-
2427 2842 3381 4123 4651 5120 5475
7881 9031 9914
5th Prize Rs.100/-
0299 0874 3843 4648 6015 6165 7491
7581 7591 9670
6th Prize Rs.50/-
0079 1570 3234 4457 6040 7798 9301
0343 1763 3256 4578 6233 8003 9488
0357 1914 3479 4706 6693 8054 9578
0436 1995 3775 4865 6791 8115 9581
0449 2007 3893 4948 6888 8143 9653
0454 2033 3924 5023 6980 8273 9721
0519 2131 3967 5067 7012 8318 9741
0553 2262 4003 5154 7112 8409 9943
0715 2440 4031 5214 7127 8410 9968
0799 2492 4139 5422 7131 8523 9978
0871 2557 4209 5500 7216 8905
1012 2677 4236 5667 7259 9138
1157 2752 4272 5766 7319 9198
1432 2989 4309 5963 7516 9233
1494 3120 4319 5987 7638 9295

DAY - KUIL SERIES Dr No:168
1st Prize Rs.100000/- 983247
2nd Prize Rs.7000/- 16427
3rd Prize Rs.3500/-
03869 29078 48510 50474 50590
54879 68560 75592 77512 88079
4th Prize Rs.200/-
0950 1379 1781 2222 2741 3552 5147
5503 6756 9526
5th Prize Rs.100/-
0381 0570 1663 2855 3944 4142 4880
5249 6485 6582
6th Prize Rs.50/-
0141 1695 3391 4302 5647 7024 8579
0305 2196 3413 4409 5701 7066 8600
0312 2250 3587 4450 5743 7275 8604
0336 2286 3595 4638 6043 7682 8612
0382 2356 3599 4965 6166 7702 8944
0629 2549 3645 4995 6220 7779 9030
0740 2708 3651 5111 6259 7780 9183
0768 2757 3697 5117 6339 7944 9389
0892 2808 3715 5243 6382 7997 9447
0927 2834 3853 5422 6489 8025 9896
0988 3006 3876 5466 6754 8115
1199 3021 3881 5475 6776 8337
1214 3064 3930 5480 6820 8389
1483 3096 4197 5500 6868 8546
1520 3376 4247 5531 6961 8550

### ROSA DEER SUPER TUESDAY
DrawDate on:03/01/23

DAY - ROSA SERIES Dr No:168
1st Prize Rs.100000/- 612315
2nd Prize Rs.7000/- 64712
3rd Prize Rs.3500/-
04570 09332 29635 37615 50267
59632 64483 77245 92771 95796
4th Prize Rs.200/-
0869 2244 4170 4926 4974 5971 6343
6758 7080 8372
5th Prize Rs.100/-
0201 0445 0467 1220 2998 6481 7014
7643 8598 8723
6th Prize Rs.50/-
0016 2087 3270 4614 6011 7481 9054
0017 2176 3306 4617 6083 7596 9196
0078 2188 3517 4695 6096 7605 9329
0144 2289 3537 4699 6161 7734 9370
0300 2493 3605 4722 6163 7885 9703
0439 2585 3730 4867 6183 7907 9715
0468 2622 3775 4922 6615 8182 9783
0478 2702 3870 4995 6675 8186 9824
0594 2716 3907 5040 6818 8198 9868
0705 2873 3951 5298 6843 8436 9996
0785 2990 4125 5501 6855 8547
1013 3050 4262 5614 7006 8606
1554 3093 4360 5639 7036 8890
1619 3130 4515 5899 7224 8919
1864 3140 4525 5997 7377 8982

DAY - DEER SERIES Dr No:168
1st Prize Rs.100000/- 975729
2nd Prize Rs.7000/- 28879
3rd Prize Rs.3500/-
04330 06615 29916 32018 33271
44855 45221 63792 83941 92180
4th Prize Rs.200/-
0800 1791 2898 2931 5250 6068 6476
9385 9484 9959
5th Prize Rs.100/-
1147 2900 4503 4931 5608 5964 6516
7070 7379 7694
6th Prize Rs.50/-
0134 1613 2895 4910 6277 7748 9063
0174 1623 2896 5017 6486 7791 9152
0197 1649 3250 5156 6590 7875 9188
0233 1664 3257 5160 6667 7909 9355
0399 1891 3298 5383 6862 8116 9444
0442 1963 3337 5445 6914 8320 9469
0573 2024 3416 5518 7014 8428 9509
0593 2150 3463 5676 7116 8611 9585
0676 2188 3484 5717 7224 8619 9823
0912 2336 3561 5727 7359 8634 9899
0918 2412 3934 5736 7362 8713
1002 2414 4088 5788 7525 8857
1513 2432 4458 5789 7596 8860
1519 2782 4534 5978 7655 8981
1577 2876 4695 6081 7727 9002

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:03/01/23

DAY - THANGAM SERIES Dr No:168
1st Prize Rs.100000/- 226242
2nd Prize Rs.7000/- 95117
3rd Prize Rs.3500/-
17782 19175 25590 28777 30998
32272 49962 77331 90128 98167
4th Prize Rs.200/-
2029 2621 3006 4048 5110 5175 5203
8198 9096 9880
5th Prize Rs.100/-
0068 1113 1670 3305 3990 5527 6269
6507 6990 8840
6th Prize Rs.50/-
0034 1730 2693 3957 5279 7513 9119
0112 1825 2816 4135 5392 7637 9136
0231 1844 2829 4140 5467 7662 9199
0288 1951 2839 4168 5492 7706 9244
0333 1990 2901 4207 5543 7768 9373
0361 2075 3294 4330 5643 8267 9530
0394 2134 3373 4432 6020 8337 9601
0419 2417 3437 4437 6224 8400 9756
0484 2459 3467 4616 6309 8442 9793
0636 2502 3477 4867 6322 8693 9924
0738 2542 3568 4955 6560 8722
0778 2566 3572 4965 6799 8733
0912 2591 3599 5017 7079 8785
1008 2619 3809 5120 7248 8876
1058 2631 3883 5191 7482 8977

DAY - VAIRAM SERIES Dr No:27
1st Prize Rs.50000/- 664738
2nd Prize Rs.7000/- 14135
3rd Prize Rs.3500/-
01162 01742 20882 30560 37533
45926 63608 65656 74713 78451
4th Prize Rs.200/-
0813 1383 1788 2453 3389 6133 6216
6717 7404 7557
5th Prize Rs.100/-
0707 1609 1985 2815 4786 6496 6854
8286 8709 9837
6th Prize Rs.50/-
0036 1502 3051 4526 5425 6892 8343
0093 1894 3107 4541 5528 7013 8353
0212 1920 3493 4708 5574 7048 8422
0320 1935 3518 4778 5827 7181 8511
0346 2123 3563 4825 5875 7261 9056
0385 2147 3584 4925 6001 7604 9252
0573 2157 3611 4961 6006 7644 9304
0574 2160 3658 4999 6101 7662 9377
0724 2202 3697 5033 6248 7716 9619
0725 2387 3798 5058 6269 7766 9875
0832 2395 3837 5128 6288 7914
0965 2413 3914 5185 6356 7994
1018 2525 4068 5301 6592 8063
1086 2728 4203 5337 6594 8121
1164 3009 4496 5406 6755 8306

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:03/01/23

DAY - NALLANERAM SERIES Dr No:168
1st Prize Rs.50000/- 512306
2nd Prize Rs.7000/- 45653
3rd Prize Rs.3500/-
04819 18426 28612 30216 57802
59159 62529 67227 70442 95790
4th Prize Rs.200/-
3793 4732 5098 5170 5329 6004 6166
8105 8193 8963
5th Prize Rs.100/-
1141 1673 2301 5417 5735 6581 6803
7314 8091 9778
6th Prize Rs.50/-
0061 1881 3388 5007 6303 7703 9099
0302 1899 3454 5014 6339 7777 9185
0422 1904 3687 5160 6389 7884 9218
0630 2021 3756 5182 6628 7929 9300
0644 2038 3910 5202 6646 8110 9328
0663 2064 3932 5303 6649 8127 9427
0702 2102 4063 5348 6714 8207 9539
0819 2220 4064 5433 7014 8260 9672
0926 2229 4072 5483 7085 8265 9804
1044 2544 4210 5879 7140 8365 9875
1231 2645 4313 5969 7244 8517
1247 2834 4430 6030 7306 8546
1422 3177 4551 6035 7439 8589
1486 3298 4650 6174 7471 8624
1551 3380 4943 6236 7550 8645

DAY - MANI SERIES Dr No:27
1st Prize Rs.50000/- 299557
2nd Prize Rs.7000/- 65221
3rd Prize Rs.3500/-
15107 19089 30094 50403 50484
61269 74484 80542 82703 99533
4th Prize Rs.200/-
0685 1786 2552 5895 6227 6451 6862
7914 8003 8828
5th Prize Rs.100/-
0016 2152 2502 3134 5967 6429 6494
7031 7245 7392
6th Prize Rs.50/-
0163 1297 3409 4520 6306 7770 8838
0203 1425 3675 4692 6327 7983 8941
0375 1623 3746 4954 6554 8216 9035
0420 1893 3803 5009 6577 8406 9188
0559 2150 3829 5023 6638 8446 9493
0740 2249 3893 5089 6720 8595 9501
0743 2303 3909 5208 6748 8597 9503
0773 2400 3921 5451 6899 8616 9648
0787 2434 4013 5525 6915 8692 9698
0922 2457 4070 5528 6964 8699 9725
0984 2603 4249 5564 7022 8727
0995 2701 4366 5615 7236 8742
1077 2826 4402 5683 7265 8786
1178 3249 4415 5882 7371 8813
1239 3317 4463 5989 7495 8826

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:03/01/23

DAY - KUMARAN SERIES Dr No:168
1st Prize Rs.50000/- 939604
2nd Prize Rs.7000/- 33396
3rd Prize Rs.3500/-
03710 05326 17580 27545 42079
49309 59607 64040 80622 82058
4th Prize Rs.200/-
0368 1349 4380 6021 7826 8803 9107
9287 9524 9770
5th Prize Rs.100/-
0771 1289 1844 2890 4409 7316 8521
8674 9334 9565
6th Prize Rs.50/-
0001 1572 3081 4473 6010 7866 9206
0161 1630 3368 4512 6186 7923 9456
0203 1703 3386 4562 6298 7988 9529
0315 1726 3393 4566 6369 8056 9548
0543 1823 3575 4683 6449 8157 9634
0815 1863 3691 4734 6507 8189 9648
0886 1866 3699 4748 6552 8415 9897
1017 2080 3784 4782 6562 8488 9914
1033 2259 3794 4801 6724 8649 9923
1157 2374 3937 4883 6780 8771 9953
1206 2436 4137 4892 6980 8798
1212 2637 4153 4951 7555 8813
1297 2753 4211 5102 7589 8814
1365 2883 4254 5338 7753 8821
1535 3019 4402 5680 7766 9112

DAY - VISHNU SERIES Dr No:168
1st Prize Rs.50000/- 756930
2nd Prize Rs.7000/- 43268
3rd Prize Rs.3500/-
18504 20381 22392 28324 30889
44525 65523 76929 80107 82448
4th Prize Rs.200/-
0426 0582 2493 2610 3204 3396 4624
5517 8497 9701
5th Prize Rs.100/-
0999 3149 4229 5246 6862 9019 9159
9309 9994 9995
6th Prize Rs.50/-
0053 1679 3189 4196 5697 7513 8925
0144 1794 3235 4226 5713 7684 8966
0361 1843 3309 4261 5930 7687 9067
0409 1874 3319 4517 5964 7897 9123
0427 2015 3328 4753 5988 7927 9210
0629 2187 3333 4781 5999 8009 9476
0815 2199 3352 4927 6053 8226 9522
0847 2267 3415 4969 6170 8292 9534
0912 2424 3659 5011 6199 8305 9575
0955 2548 3700 5111 6352 8346 9796
0961 2576 3979 5512 6421 8431
1076 2629 4092 5627 6649 8463
1543 2801 4137 5639 6924 8530
1547 2823 4143 5653 6991 8700
1596 3181 4160 5654 7004 8878

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:03/01/23

SWARNALAXMI SERIES Dr No:168
1st Prize Rs.50000/- 532348
2nd Prize Rs.7000/- 76116
3rd Prize Rs.3500/-
19370 21213 32126 43748 54525
54848 65396 76902 87214 98413
4th Prize Rs.200/-
0962 1066 1483 1791 4567 7633 8460
8482 8735 9314
5th Prize Rs.100/-
1161 1450 1494 1773 4021 4056 4163
4434 5792 7934
6th Prize Rs.50/-
0071 1868 3266 4361 6151 7793 9303
0414 1897 3304 4396 6165 7979 9346
0573 1946 3363 4497 6529 8027 9409
0943 1998 3405 4692 6671 8033 9446
1003 2001 3552 4714 6693 8120 9449
1013 2093 3661 4807 6699 8372 9460
1148 2099 3738 5033 6802 8379 9539
1325 2131 3751 5183 6963 8525 9581
1368 2166 3811 5348 7062 8571 9667
1432 2333 3957 5362 7105 8615 9950
1717 2414 3975 5381 7113 8977
1737 2427 3995 5414 7205 8978
1777 2944 4031 5655 7296 8979
1803 3028 4162 5742 7526 9109
1832 3198 4319 6138 7769 9146

DAY - LION SERIES Dr No:27
1st Prize Rs.50000/- 386108
2nd Prize Rs.7000/- 75390
3rd Prize Rs.3500/-
18349 29124 29719 31617 42422
53828 64400 86456 86877 97601
4th Prize Rs.200/-
1043 2642 3413 3470 5092 5514 7335
7728 7915 9743
5th Prize Rs.100/-
0665 1868 2597 2819 4501 4582 5597
6143 6369 9896
6th Prize Rs.50/-
0204 1620 2793 4642 6208 7262 8896
0208 1743 2863 4664 6347 7322 8931
0237 1767 2888 4686 6385 7369 9068
0357 1808 2926 5179 6416 7495 9101
0397 1874 3045 5215 6454 7545 9108
0504 2025 3055 5402 6502 7878 9113
0746 2038 3061 5678 6515 7948 9142
0917 2096 3494 5716 6709 8008 9427
1061 2172 3523 5753 6860 8116 9462
1124 2189 3817 5810 6916 8147 9528
1144 2392 3916 5902 6991 8240
1215 2567 4134 5991 7053 8277
1257 2637 4198 6061 7059 8617
1373 2716 4467 6089 7060 8747
1399 2719 4630 6171 7112 8761

# బిజెపి అధ్యక్షుడిగా నడ్డా పొడిగింపు?

అధ్యక్షుడిని పొడిగించడమే మేలన్న భావన వ్యక్తం అవుతోంది. అలాగే దేశవ్యాప్తంగా వివిధ ప్రముఖనగరాల్లో జి20 కూటమి సమావేశాలు నిర్వహించేప్రణాళిక ఉన్నందున సమావేశంలో వీటిపైనా చర్చలు జరగనున్నాయి. ప్రధాని నరేంద్రమోడీ ఇందుకు సంబంధించి చేసిన కృషిని అభినందిస్తూ ప్రత్యేక తీర్మానం ఆమోదిస్తారు. ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ పనితీరు ఉత్తమ ఫలితాలనివ్వడంతో కేంద్రంలోను, రాష్ట్రం, జిల్లా, క్షేత్రస్థాయి కేడర్‌లోకూడా జోష్ కనిపిస్తోంది. ఇదే తీరుతో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ వ్యూహరచన కూడా కీలకం అవుతోంది. 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికలతోపాటు ముందుగా జరిగే తొమ్మిది రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకోసం పార్టీ సంస్థాగత ఎన్నికలను వాయిదావేయాలనినిర్ణయించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాతనే అంటే ఏప్రిల్‌మేనెల 2024లో ఎన్నికలు ముగిసిన తర్వాత నిర్వహించేందుకు నిర్ణయించినట్లు సమాచారం. నడ్డాకు ముందుపనిచేసిన హోంమంత్రి అమిత్‌షా కూడా ప్రత్యేక ముఖ్య వ్యూహకర్తగా పనిచేస్తున్న సంగతి తెలిసిందే. అప్పటివరకూ అధ్యక్షుడిగా ఉన్న అమిత్‌షా పదవీకాలాన్నికూడా లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా 2019లో పొడిగించారు. ఇపుడు నడ్డాకు కూడా అదే విధంగా పొడిగించాల్సి ఉంటుందని అంచనా. ఆతర్వాతనే ఎన్నికలు ముగిసాయి. అటుపిమ్మట బిజెపి సంస్థాగత ఎన్నికల కార్యక్రమం జరిగింది. జెపి నడ్డా పోటీలేని న్యాకుడిగా ఎన్నికయ్యారు. అలాగే అమిత్‌షా కేంద్ర కేబినెట్‌లో స్థానంసంపాదించారు. ఆర్‌ఎస్‌ఎస్‌తో మంచి సంబంధాలున్న జెపినడ్డా సంస్థాగతంగా మంచి పటిష్ట పలుకుబడి ఉనన నాయకుడు. అంతేకాకుండా మోడీకి విశ్వాసపాత్రునిగా ఉన్నారు. నడ్డాకుముందు పనిచేసిన అమిత్‌షా పార్టీకేడర్‌లోనింపిన జోష్‌ను అదేస్థాయిలో కొనసాగించడంలో నడ్డా అవిరళకృషిచేసారని అందువల్ల నేటి ఎన్నికల ముందుకూడా నడ్డా స్థానం భర్తీచేయడంకంటే నడ్డానే మరికొంతకాలం కొనసాగించడం ఉత్తమం అన్న భావనలో బిజెపి హైకమాండ్ ఉంది.

# ఈసారి ఎన్నికల పద్దు!

తెలంగాణకు అందినట్లు లెక్కలు ధృవీకరిస్తున్నాయి. రైతు రుణమాఫీ,రైతుబంధులలో కొత్త లబ్దిదారులతోపాటు కొత్తగా సామాజిక పించన్ల పెంపుతో ఖజానాపై మరింత భారం పడనుంది. ఇప్పటి వరకు లోటు ప్రభావం పడకుండా నెట్టుకొచ్చిన ప్రభుత్వానికి తాజా విపత్కర పరిస్థితిని ధీటుగా ఎదుర్కొనేందుకు నిధుల సమీకరణ, అత్యవసర వ్యయాలు,వడ్డీలు,రుణాల రీపేమెంట్ వంటివి పెద్ద సవాలుగా మారాయి. ఇప్పటికే కార్పొరేషన్ల పేరుతో చేసిన గ్యారంటీ అప్పులను నిలిపివేయగా తుది దశలో ఉన్న ప్రాజెక్టులు,ఇతర అవసరాలకు నిధుల సమన్వయం రాష్ట్ర ప్రభుత్వానికి కత్తీమీద సాముగా మారింది. ఇంతటి విషమ సమయంలో ప్రజలపై భారం మోపకుండా,కొత్త పన్నులు వేయకుండా సంపద పెంచి సరికొత్త రీతిలో ఆర్థిక సర్దుబాటు దిశగా సర్కార్ కార్యచరణ చేస్తోంది. కేంద్రం వద్ద ఉన్న పెండింగ్ జిఎస్టీ బకాయిలు, జిఎస్టీ రిజిస్ట్రేషన్ల పేరుతో ఏపీకి తరలిన నిధులు,ఇతర ఆదాయాలపై త్వరలో కేంద్రంపై వత్తిడి పెంచేందుకు త్వరలో జాతీయ స్థాయిలో వినిపించేలా సిఎం కెసిఆర్ సన్నాహాలు చేసుకుంటున్నారు. తాజాగా ప్రణాళికేతర వ్యయాన్ని వీలైనంతగా తగ్గించుకోవాలని చూస్తోంది. రెవెన్యూ ఖర్చులతో ఉండే ప్రణాళికేతర వ్యయాన్ని వీలైనంతగా తగ్గించుకోవాలని ఆర్థిక శాఖకు ఆదేశాలు వెళ్తాయి. ప్రణాళికేతర వ్యయాల్లో భారీగా ఉద్యోగులు వేతనాలు,ఫించన్లు,పీఆర్సీ పరిహారాలు వంటివి ఉన్నాయి. ప్రతీ నెలా వివిధ మార్గాలో దాదాపు రూ.10వేల కోట్ల రాబడి ఖజానాకు చేరుతుండగా ఖర్చు మాత్రం రూ.12వేల కోట్లుగా ఉంటోంది. ఈ నేపథ్యంలో రూ.2వేల కోట్ల నిధులను సర్దుబాటు చేయడం ఆర్థిక శాఖకు కష్టంగా మారింది. 2022-23 ఆర్థిక ఏడాదిలో రూ1.33 లక్షల కోట్ల ఆదాయాన్ని పన్నుల రూపంలో పొందేందుకు ఆర్థిక శాఖ లక్ష్యంగా పెటుకుంది. ఈ మేరకు అన్ని సొంత వనరుల రాబడి శాఖలకు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. జిఎస్టీ,అమ్మకం పన్ను,స్టాంపులు,రిజిస్ట్రేషన్లు,ఎక్సైజ్,ఇతర ఆదాయాలపై సర్కార్ దృష్టి సారించింది. ఆయా శాఖల రాబడిపై ఈ ఆర్థిక ఏడాదిలో నెలవారీ సమీక్షలకు సిఎం కెసిఆర్ ఆదేశించారు. మరో కీలక వనరుగా ఉన్న పన్నేతర రాబడులను కూడా ఈ ఏడాది రూ.7వేల కోట్ల నుంచి రూ.25,442 కోట్లకు పెంచుకున్నారు. ఇందులో భూముల అమ్మకం ద్వారా రూ.15,500కోట్లను ప్రతిపాదించారు. కేంద్ర పన్నుల వాటా,ఇతర సాయాల్లో రూ.59,396 కోట్లను అంచనా వేసుకోగా ఈ సాయం అందే పరిస్థితి ఆశాజనకంగా లేదని సమాచారం.



బుద్ధగయలో మంగళవారం విజ్ఞాన కేంద్రానికి శంకుస్థాపన చేసిన దలైలామా, కేంద్రమంత్రి కిరణ్ రిజిజు తదితరులు

# టాప్ టెన్‌లోభారత్

ఆత్మనిర్భర్‌గా మార్చాలని పిలుపునిచ్చారు. ప్రయోగశాలలనుంచి వినియోగంలోకి ఫలితాలు వచ్చినపుడే సైన్స్ ప్రయత్నాలు మంచి ఫలితాలిస్తాయన్నారు. విజ్ఞానశాస్త్రంలోప్రపంచంలోని టాప్‌పది దేశాల్లో భారత్ ఒకటిగా చేరడం మనకు ఎంతో గర్వకారణం అన్నారు. 21వ శతాబ్దంలో డేటా, టెక్నాలజీలే భారత దేశ విజ్ఞానశాస్త్రాలను కొత్త శిఖరాలకు తీసుకెళ్లగలవన్నారు. సమాజంలో మహిళల భాగస్వామ్యం పెరగడం సైన్స్ పురోగతికి నిదర్శనమని చెప్పారు. స్టార్టప్‌ల విషయంలోప్రపంచంలోనే తొలి మూడు దేశాల్లో భారత్ ఒకటని మోడీ చెప్పారు. గ్లోబల్ ఇన్నొవేషన్ ఇండెక్స్‌లో భారత్ 201లో 81వ స్థానంలో ఉంటే 2022లో 40వ స్థానానికి ఎగబాకిందని చెప్పారు. నూతన ఆవిష్కరణలతో శాస్త్రసాంకేతిక రంగాన్ని మరింతబలోపేతంచేయాలనిశాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు. 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన అంశాన్ని ప్రధానిమోడీ ఈ సందర్భంగా తనప్రసంగంలోప్రస్తావించారు.

# థియేటర్లలో తినుబండారాలపై ఓనర్లదే విచక్షణ

అధికారం ఉంటుందని, వారికే నియమనిబంధనలు రూపొందించునే అధికారం ఉంటుందని స్పష్టంచేసింది. చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ అధ్యక్షతన జస్టిస్ పిఎస్ నరసింహ ఉన్న బెంచ్‌పై విచారణకు వచ్చిన ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు వ్యతిరేకించింది. జమ్ముకాశ్మీర్ హైకోర్టు గతంలో ఉన్న బ్యాన్‌ను తొలగించడంపై సుప్రీంలో విచారణకు వచ్చింది. సినిమాహాలు అంటే వ్యాయామం చేసే జిమ్ కాదని, జిమ్‌లకు వెళ్లేవారికి ఆరోగ్యకరమైన ఆహారం అవసరం అవుతుందని, సినిమాహాలు వినోదం పంచే వేదికలని సినిమాహాలు ఒకప్రైవేటు ఆస్థిఅని పేర్కొన్నది. చట్టపరమైన నిబంధనలు రూపొందించుకునేందుకు యజమానికి హక్కు ఉంటుందన్నారు. అయితే ఆయుధాలను మాత్రం అనుమతించడానికి వీలులేదని, అలాగే కులం, లింగవివక్షను కూడా థియేటర్లలో చూపించకూడదని సూచించారు. ఈ అంశంలో జమ్ముకాశ్మీర్ హైకోర్టు సినిమాహాళ్లలోకి బయటి తినుబండారాలను ఎలా అనుమతించేందుకు ఆదేశాలిచ్చిందో అంతుబట్టడంలేదని బెంచ్ వ్యాఖ్యలుచేసింది. ఇప్పటికే సినిమాహాళ్లలో తినుబండారాలుప్రత్యేకించి చిన్నపిల్లలు సేవించే తినుబండారాలు, ఉచిత ఆహారం, సురక్షిత మంచినీరు అందించాలన్న ఉత్తర్వులున్నాయన్నారు. జమ్ముకాశ్మీర్ హైకోర్టు బయటి తినుబండారాలను అనుమతించడంపై స్టే విధించినందున థియేటర్లలో ఏది అమ్మితే అదే తినేపరిస్థితి నెలకొన్నదని, దీనివల్ల ఎక్కువ మంది అనారోగ్యం పాలయ్యేప్రమాదం ఉందన్నారు.

# రేపో, మాపో భారీగా ఐఎఎస్‌ల బదలీలు

దీనికి సంబంధించి నవంబరు 6వ తేదీన మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నిక ఫలితాలు వెలువడిన వెంటనే ఐఏఎస్ అధికారుల పునర్విభజన విషయంపై సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌తో చర్చించినట్లు తెలిసింది. తదుపరి ఐఏఎస్ అధికారుల బదిలీలకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైంది. దీనికి తగినట్లుగా తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా ఐదుగురు రెవెన్యూయేతర ఉద్యోగులకు త్వరలో ఐఏఎస్ హోదా లభించనుంది. దీని నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన 25 మంది సీనియర్ అధికారుల జాబితాను కేంద్ర సిబ్బంది, శిక్షణ శాఖ (డిఒపిటి)కి సమర్పించింది. ఈ కన్ఫర్మ్‌డ్ ఐఏఎస్‌లకు జిల్లా కలెక్టర్లుగా బాధ్యతలు అప్పగించనున్నారు. నవంబరు నెల నుండి డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్స్ సవరణను చేపట్టే విషయంలో జిల్లా కలెక్టర్లు ఎన్నికల అధికారుల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ఐఏఎస్ బదిలీ ప్రక్రియకు అవాంతరం ఏర్పడింది. ఓటర్ల జాబితాల సవరణ సమయంలో కలెక్టర్లను బదిలీ చేయడానికి ఎన్నికల కమిషన్ అనుమతించనందున ఈ ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేశారు. అది పూర్తి కావడంతో పాటుగా, అనేక ప్రధాన ప్రభుత్వ విభాగాల్లోన పూర్తి సమయ కార్యదర్శులు, కమిషనర్లు, డైరక్టర్లు లేకపోవడంతో వీటి బాధ్యతలను ప్రస్తుతం ఇంచార్జ్‌లు నిర్వహిస్తున్నారు. ప్రధాన కార్యదర్శి రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, ఎక్సైజ్, వాణిజ్య పన్నులతో సహా అన్ని ప్రధాన ఆదాయ శాఖల అదనపు బాధ్యతలను నిర్వహిస్తున్నారు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తలమునకలైన బాధ్యతలు ఉండగా, వీటికి తోడు కీలకమైన తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ ఛైర్‌పర్సన్, భూ పరిపాలన ప్రధాన కమిషనర్‌గా అదనపు బాధ్యతలను కూడా నిర్వర్తించడం తలకుమించిన భారం అవుతోంది. అలాగే రాష్ట్రంలోని నాలుగు జిల్లాలకు కలెక్టర్లు లేరు. ఇతర జిల్లాల కలెక్టర్లే వాటికి అదనపు బాధ్యతలను నిర్వహిస్తున్నారు. కాగా 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుండి గత ఎనిమిదేళ్లుగా కొంత మంది ఐఏఎస్ అధికారులకు స్థాన చలనం లేకపోవడంతో అదే స్థానాల్లో కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు వీరందరికీ బదిలీలు తప్పనిసరి కానుందని ప్రభుత్వ వర్గాల ద్వారా వెల్లడైంది.

## వారం - వర్జ్యం

4-1-2023 బుధవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి పూర్వాషాఢ
త్రయోదశి రా.11-41; రోహిణి రా.07-14
వర్జ్యం ఉ.10-45 ల 12-26
తిరిగి వర్జ్యం రా.01-16 ల 02-59
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** సాహస నిర్ణయాలు అమలు. నూతన వ్యక్తులతో పరిచయం.

**వృషభం:** ఆలోచనలు ఫలిస్తాయి. వృత్తి విద్యాకోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**మిథునం:** ఉద్యోగులకు పదోన్నతి సూచన. మొండి బకాయిలు వసూలు.

**కర్కాటకం:** శత్రువులు మిత్రులవుతారు. స్త్రీలకు స్థిరాస్తి లభిస్తుంది.

**సింహం:** శుభ వార్తలు వింటారు. ధర్మ రక్షణకై పాటుపడతారు. వాహన యోగం.

**కన్య:** పెట్టుబడులు లాభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**తుల:** పెట్టుబడులు లభిస్తాయి. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు.

**వృశ్చికం:** చిరు వ్యాపారులకు సామాన్యం. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృశ్చికం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మకరం:** కుటుంబంలో స్వల్ప మనస్పర్థలకు ఆస్కారం. గృహ రుణాలు తీరుస్తారు.

**కుంభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**మీనం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. హోల్ సేల్ వ్యాపారులకు ఆశాజనకంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# పార్లమెంటు

సీతారామన్ 2022..23 వార్షిక బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెడ్తారు. బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా జరగనున్నాయి. తొలి విడత సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభమై ఫిబ్రవరి 10న ముగియనున్నాయి. ఆ తర్వాత కొన్ని రోజుల విరామం అనంతరం రెండో విడత సమావేశాలు మార్చి 6 నుంచి ప్రారంభమై ఏప్రిల్ 6న ముగియనున్నాయి.

మొదటి విడత సమావేశాల్లో రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంతోపాటు బడ్జెట్‌పైన ఉభయసభల్లోనూ చర్చ జరుగుతుంది. రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ప్రధాని మోడీ, బడ్జెట్‌పై జరిగిన చర్చకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సమాధానమిస్తారు.

రెండో విడత సమావేశాల్లో వివిధ మంత్రిత్వశాఖలకు కేటాయించిన పద్దు లపై చర్చ జరుగుతుంది. దాంతోపాటు ద్రవ్య బిల్లును కూడా రెండో విడత సమావేశాల్లోనే ప్రవేశపెడ్తారు.

త్వరలో పలు రాష్ట్రాల్లో ఎన్ని కలు జరగనున్న నేపథ్యంలో నిర్వహిస్తున్న ఈ సమావేశాల్లో అధికార,ప్రతిపక్షాల మధ్య వాడి, వేడిగా చర్చలు సాగనున్నట్లు భావిస్తున్నారు.

## కానిస్టేబుల్ ఆత్మహత్య

కుమ్మరి రవీందర్(30) హాకీంపేట్‌లో కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా 2017లో విధుల్లో చేరి ఒరిస్సా రాష్ట్రంలోని రూర్కెలాలో విధులు నిర్వహించాడు. తరువాత అతనిని ఏదో కారణంతో 2020లో డ్యూటీ నుంచి తొలగించబడ్డాడు. ఈ విషయాన్ని ఎవరికి చెప్పకుండా రవీందర్ 2019లో శిరిషతో వివాహం చేసుకున్నాడు. వీరికి మూడు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. తనను విధుల నుంచి తొలగించబడిన విషయాన్ని ఇంట్లో చెప్పకుండా హాకీంపేట్‌లో ఉంటున్నాడు.

ప్రతి రోజు డ్యూటీకి వెళ్లుతున్నానని బార్యకు చెప్పి యూనిఫాంతో వెళ్లేవాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం యూనిఫాం వేసుకొని తన బార్యతో డ్యూటీకి వెల్లుతున్నట్లు చెప్పి ఇంట్లో నుంచి వెళ్లాడు. సాయంత్రం 4గంటల ప్రాంతంలో హాకీంపేట్ ఆర్మీ అటవీ ప్రాంతంలో అతను ఉరివేసుకొని చెట్టుకు వేలాడుతూ స్థానికులకు కనిపించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని రవీందర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు పంపించారు.

విధుల్లో నుంచి తొలగించి నెలలు గడుస్తున్నా డ్యూటీ రావడంలేదని కలత చెంది ఆత్మహత్యకు పాల్పడి వుండవచ్చునని తెలుస్తోంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మహిళా నాయకురాలు సావిత్రిబాయి పూలే

- బిసిలకు కేంద్రం అన్యాయం చేస్తోంది: మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- వైభవోపేతంగా 192వ జయంతి వేడుకలు



సావిత్రిబాయిపూలే చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, వకుళాభరణం, జాజులశ్రీనివాస్‌గౌడ్, మణిమంజరి తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 3, ప్రభాతవార్త :** కేవలం భారతజాతేకాదు యావత్ ప్రపంచమే గర్వించదగ్గ గొప్ప మహానాయకురాలు సావిత్రిబాయిపూలే అని, ఆమెనే లేకపోతే మహిళలకు విద్య, సాంఘిక దురాచారాలు, కులవ్యవస్థ నిర్మూలన జరిగేవేకావని, ఆమె 1848లోనే ఉద్యమం ప్రారంభించిన కారణ జన్మరాలు, భగవత్‌స్వరూపరాలు, మహిళాజాతిలో పుట్టి మహిళలు చదువుకొంటేనే ఈ వ్యవస్థ, సమాజం బాగుపడుతుందని భావించి దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా దేశవ్యాప్తం 52పాఠశాలలను ప్రారంభించి విద్యాబోధనలు చేశారని, ఆమెకి భర్త మహాత్మా జ్యోతిబాపూలేనే గురువని, అంతటి మహోన్నతరాలి 192వ జయంతి వేడుకలను ప్రభుత్వం తరపున నిర్వహించుకోవడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మనం కేవలం వేడుకలను జరుపుకోవడమే కాకుండా అట్టడుగు ప్రజలకు చదువు నేర్పించాలి, రిజర్వేషన్లు కల్పించాలన్న తదితర ఆమె ఆశయాలకు అనుగుణంగా ముందుకుపోవాల్సిన అవసరముందని, అన్నిరాష్ట్రాల పాఠ్యాంశాలలో వారి జీవితచరిత్ర చేర్చాలని, పార్లమెంటు భవనం వద్ద జ్యోతిబాపూలే, సావిత్రిబాయిపూలే విగ్రహాలను, స్మృతి భవనాన్ని, దేశంలో 80, 90కోట్ల జనాభావున్న బిసిలకు కేంద్రంలో మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. సావిత్రిబాయి పూలే ఒక మహిళాశక్తిగా ఎదిగి కోట్లాదిమందిని చైతన్యపరిచిందని, ఉన్నత విద్యావంతుల్ని చేశారని, రాష్ట్రంలోని అన్ని గ్రామ, జిల్లాల్లో వీరి విగ్రహాలు పెట్టుకోవాలని, చరిత్రను ఇంకాముందుకు తీసుకెళ్లాలని, ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని, తెలంగాణ ప్రభుత్వం వీరిపేరుమీద స్కూళ్లు, హాస్టళ్లు, స్కాలర్‌షిప్‌లు, విదేశీవిద్యకు సబ్సిడీ 20లక్షల రూపాయలిచ్చే పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తుచేశారు.

తెలంగాణ రాష్ట్ర బిసి మహిళ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే 192వ జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ 2023 రాష్ట్ర ఛైర్మన్ మణిమంజరి సాగర్ నేతృత్వంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నిర్వహణలో జరిగిన వేడుకల్లో ముఖ్యఅతిథులుగా మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, కమిషన్ సభ్యులు, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, రాష్ట్ర బిసి సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, కార్పొరేటర్లు మహేశ్వరిసాగర్, భూక్య సుమన్‌కార్తిక, స్వాతి మహేందర్‌యాదవ్, సీసావిజయశ్రీగౌడ్, సామలహేమ, బిసి మహిళాసంఘ నాయకులు స్వర్ణగౌడ్, తారకేశ్వరి, సమతాయాదవ్, గౌతమి, శ్యామల, సంధ్యారాణి తదితరులు పాల్గొని సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

జాజుల శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షోపన్యాసంలో తెలంగాణ రాష్ట్రమేర్పడి 9సంవత్సరాలైనా ఇప్పటివరకు జ్యోతిబా, సావిత్రిబాయి పూలేల విగ్రహాలు నగరంలో పెట్టలేదని, అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం, సెక్రటేరియట్‌కు అంబేద్కర్ పేరుపెట్టడం ఆహ్వానిస్తున్నామని, అయితే అంబేద్కర్ గురువైన పూలేను తగినరీతిలో గౌరవించడం లేదని ఆవేదన వ్యక్తపరుస్తూ నగరంలో 2ఎకరాల్లో పూలే స్మృతివనాన్ని ఏర్పాటు చేయాలని, బిసి ఆత్మగౌరవ భవనానికి 10ఎకరాల భూమి, 10కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు.

అనంతరం మరో ముఖ్యఅతిథి డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ ఈ సమాజంలో అంటరానితనం, కులమత అసమానతలు పోవాలని, సమాజం బాగుపడాలని, చైతన్యం రావాలని, అందుకు స్త్రీవిద్య ఎంతో అవసరమని జ్యోతిబాపూలే తన భార్యకు సావిత్రిబాయికి చదువునేర్పించి, తొలి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారని తెలిపారు.

దేశంలో సగభాగమున్న స్త్రీమూర్తులకు చట్టసభల్లో తదితర అన్నిరంగాల్లో సరైన వాటా లభించడంలేదని, మహిళాబిల్లు పార్లమెంటు గోడలు దాటడమేలేదని, కానీ రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ప్రభుత్వం స్త్రీలకు మానవీయ కోణంలో విలువనిస్తూ సరైన హక్కులిస్తున్నారని, ఎన్నో సంక్షేమ పథకాలు, రాజకీయంలో రిజర్వేషన్లు కల్పిస్తుందన్నారు. పూలే పేరుమీద బాలికల, మహిళా, గురుకుల పాఠశాలలు ఏర్పాటుచేసి విద్యనందిస్తున్నారని, ఎన్నో సంస్కరణలు తీసుకొస్తున్నారని వివరించారు. చివరిగా ఉత్సవ కమిటీ ఛైర్‌పర్సన్ మణిమంజరి ప్రసంగించి వివిధరంగాల్లో విశేషకృషిచేసిన మహిళామణులు 300మందిని ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.



## మత్స్యకారుల సభ్యత్వంపై స్పెషల్ డ్రైవ్

### పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీనివాసయాదవ్

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** తెలంగాణలో 1.30 లక్షల మంది మత్స్యకారులకు సభ్యత్వం కల్పించడమే లక్ష్యంగా మూడు నెలల పాటు ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు పశుసంవర్ధక శాఖ మంత్రి టి శ్రీనివాసయాదవ్ తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం హైదరా బాద్‌లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి వనరులు ఉండి సంఘాలు లేని గ్రామాలను గుర్తించి, అక్కడ అర్హులైన వారితో నూతన సొసైటీ లను ఏర్పాటు చేయడమే ఈ డ్రైవ్ ఉద్దేశ్యమన్నారు. స్పెషల్ డ్రైవ్ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు వెల్లడించారు. మొదటి విడత డ్రైవ్‌లో 406 సంఘాలను ఏర్పాటు చేయగా, మలివిడతలో ఈ నెలాఖరు నాటికి మరో 241 సంఘాలను అందుబాటులోకి తెస్తామన్నారు. తెలంగాణలో ప్రస్తుతం 5,200 మత్స్య సహకార సంఘాల్లో 3.57 లక్షల మంది సభ్యులు ఉన్నారని చెప్పారు. అలాగే 5,859 కోట్ల రూపాయల విలువైన 3.89 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి జరిగిందని తెలిపారు. రాష్ట్ర జీఎస్‌డిపిలో మత్స్య సంపద వాటా 0.5 శాతంగా ఉందన్నారు. అన్ని నీటి వనరులను జియో ట్యాగింగ్ చేసినట్లు చెప్పారు. ఇందులో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధర్‌సిన్హా తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబరులో 67.3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

### సింగరేణి సిఎండి శ్రీధర్

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాత వార్త:** సింగరేణిలో గత నెలలో 67.3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగిం దని ఆ సంస్థ సిఎండి శ్రీధర్ తెలిపారు. రోజుకు సగటున 2.18 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిం దన్నారు. హైదరాబాద్‌లో మంగళ వారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇదే ఒరవడితో పనిచేస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 34 వేల టన్నుల లావాదేవీలే కాకుండా అత్యధిక లాభాల దిశగా సింగరేణి చరిత్రలోనే నిలుస్తుందన్నారు. గత ఏడాది ఇదే నెలలో 56.5 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించగా, ఈ సారి 19 శాతం వృద్ధి రేటు సాధించిందని తెలిపారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో టిఎస్‌ఎస్‌పి పాత్ర కీలకం

- డిజిపి అంజనీకుమార్ వెల్లడి

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ ప్రత్యేక పోలీసు బలగం (టిఎస్‌ఎస్‌పి) పాత్ర కీలకంగా వుందని డిజిపి అంజ నీ కుమార్ అన్నారు. శిక్షణ, విధుల నిర్వహణ విషయంలో టిఎస్‌ఎస్‌పి ఎక్కడా రాజీపడకుండా వుండడం వల్ల ఇది సాధ్యమయ్యిందని ఆయన తెలిపారు. నగరంలోని యూసుఫ్‌గూడలో గల టిఎస్‌ఎస్‌పి హెడ్ క్వార్టర్స్ శౌర్య భవనంలో మంగళవారం నాడు ఆ విభాగం బెటాలియన్ల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఎస్‌ఎస్‌పి సిబ్బంది మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు, నిరంతర శిక్షణ అవసరమని తెలిపారు. ఉ త్తమ విధుల నిర్వహణ, బెటాలియన్లలో పరిపాలన సంబంధిత అంశాలు, పరిశుభ్రమైన క్యాంపస్ నిర్వహణ, సమర్థవంతమైన పర్యవేక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు విషయంలో పోటీ నిర్వహించి, ఇందులో ఉత్తమంగా నిలిచే బెటాలియన్‌కు రోలింగ్ ట్రోఫీని అందజేయనున్నట్లు డిజిపి తెలిపారు. మారుతున్న కాలంతో పాటు శాంతి భ ద్రతల నిర్వహణ, విధుల్లో పోలీసులకు అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని, ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారుల నుంచి సిబ్బంది వరకు అత్యున్నత ప్రమాణాలు క లిగి వుండాల్సిన అవసరం వుందని ఆయన తెలిపారు. ఇందుకోసం వృత్తి నైపుణ్యతను పెంపొందించుకోవాలని ఆయన కోరారు. టెక్నాలజి విషయంలో ఎప్పటికప్పుడు అప్‌గ్రేడ్ కావాలని డిజిపి కోరారు. క్షేత్రస్థాయిలో వున్న సిబ్బంది సమస్యలను అధికారులు వెంటనే తెలుసుకుని వాటిని పరిష్కరించాలని ఆయన డిజిపి సూచించారు. డ్రైవింగ్, మెకానిక్ విభాగాల్లో స్థానికంగా వుండే పోలీసు రవాణా శాఖ ద్వారా శిక్షణ ఇప్పించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టిఎస్‌ఎస్‌పి చీఫ్ అభిలాష్ బిష్త్, డిఐజి సిద్దిఖీ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఆగని డ్రగ్స్ స్మగ్లర్ల ఆగడాలు

### హాష్ ఆయిల్ విక్రయిస్తూ దొరికిపోయిన నలుగురు నేరగాళ్లు

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో డ్రగ్స్ స్మగ్లర్ల ఆగడాలు ఆగడం లేదు. పోలీసులు వరుసగా దాడులు చేస్తున్నా మాదకద్రవ్యాల స్మగ్లర్లు మాత్రం తమ నేరాలను వీడడం లేదు. తాజాగా హాష్ ఆయిల్‌ను స్మగ్లింగ్ చేస్తున్న ఓ నేరగాడితో పాటు దీనిని విక్రయిస్తున్న మరో ముగ్గురిని నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ అధికారులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 60 బాటిళ్లలో వున్న హాష్ ఆయిల్, 400 లీటర్ల పెట్రో ఈథర్‌తో పాటు మూడు సెల్‌ఫోన్లు, ఒక ట్రక్కును జప్తు చేశారు. వీటి విలువ 14 లక్షల రూపాయల వరకు వుంటుందని తేలింది. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి మంగళవారం నాడు మీడియాకు వెల్లడించారు. శివార్లలోని కుత్బుల్లాపూర్‌కు చెందిన ఎన్.ప్రవీణ్ కుమార్ (32), చాలా కాలంగా హాష్ ఆయిల్ స్మగ్లింగ్ చేస్తున్నాడు. ఇందుకోసం అ తను వైజాగ్‌లోని జి.మాడుగుల మండలంలోని ఆలగాం గ్రామానికి చెందిన కొందరు గంజాయి సాగుదారులతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఇదే సమయంలో ఇతను గంజాయి నుంచి మేలు రకం హాష్ ఆయిల్‌ను తయారు చేసేందుకు అమలుచేసే రసాయన ప్రక్రియకోసం అవసరమయ్యే పెట్రో ఈథర్ (పెట్రోలియం ఉత్పత్తుల్లో ఒక పదార్థం)ను హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో గల కెమికల్ ట్రేడర్స్ ఏజెన్సీల నుంచి కొనుగోలు చేసి గంజాయి సాగుచేసే రైతులకు ఇచ్చేవాడు. ప్రవీణ్ ఇచ్చే పెట్రో ఈథర్ సహాయంతో రసాయన ప్రక్రియ ద్వారా ఆలగాం రైతులు గంజాయి నుంచి నాణ్యమైన హాష్ ఆయిల్‌ను ఉత్పత్తి చేసేవారు. ఆనక ఈ హాష్ ఆయిల్‌ను ప్రవీణ్ కొనుగోలు చేసి దానిని ఐదు గ్రాముల బరువుతో వుండే చిన్నసైజు బాటిళ్లలో వుంచి హైదరాబాద్‌తో పాటు బెంగళూరులో తనకు నమ్మకంగా వుండే స్మగ్లర్లకు అమ్మేవాడు. అనంత రం స్మగ్లర్లు తమకు నమ్మకంగా వుండే వారికి వీటిని మంచి ధరకు అమ్మేవారు. కాగా ప్రవీణ్‌కు హైదరాబాద్ వరకు 15 మంది నమ్మకమైన స్మగ్లర్లు వున్నారు. ఇందులో పటాన్‌చెరుకు చెందిన మోహన్ యాదవ్ (28), కూకట్‌పల్లికి చెందిన కల్యాణ్ (24), సురేష్ (26)లు ప్రధాన అనుచరులుగా వున్నారు. కాగా ప్రవీణ్ గోల్‌మాల్ వ్యవ హారాలపై నిఘా వుంచిన నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు అతని కదలికలపై నిఘా వుంచగా చిక్కడపల్లిలో ఇతను హాష్ ఆయిల్ విక్రయాలు చేస్తున్నట్లు స మాచారం అందుకున్నారు. ఈ సమాచారం మేరకు నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌తో పాటు చిక్కడపల్లి పోలీసులు దాడిచేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ తో పాటు అతని అనుచరులు మోహన్ యాదవ్, కల్యాణ్, సురేష్‌లు దొరికిపోయారు.

## తల్లులకు దగ్గరైన శిశువులు

### డిఎన్ఎ నివేదికతో వారం రోజుల ఉత్కంఠకు తెర



డిఎన్ఎ నివేదికతో తల్లులకు దగ్గరైన పిల్లలు

**ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** గతం వారం రోజులుగా జరుగుతున్న ఉత్కంఠకు తెర పడింది. జిల్లా ఆస్పత్రిలో శిశువుల తారుమారుపై సస్పెన్స్ వీడింది. మంగళవారం రోజున డిఎన్ఏ నివేధికతో ఉన్న సీల్డ్ కవర్స్ డిసిపి ఆఫీసులో తెరిచారు. ఆ నివేధికలో జన్మించిన బాబు ఆసిఫాబాద్‌కు చెందిన పావని బిడ్డగా నిర్ధారించారు. అలాగే పాప కోటపల్లి మండలం రొయ్యల పల్లికి చెందిన మమత బిడ్డగా గుర్తించారు. అనంతరం ఇద్దరు శిశువుల తల్లిదండ్రులకు డిసిపి అఃల్ మహాజన్ కౌన్సిలింగ్ నిర్వహించారు. డిసెంబర్ నెల 27న జిల్లా ఆస్పత్రిలో సిబ్బంది నిర్లక్ష్యం వల్ల శిశువులు తారుమారయ్యారు. పుట్టిన బాబు మావాడు అంటే మా వాడని రెండు కుటుంబాలు పట్టుబట్టాయి. నిజాన్ని తేల్చేందుకు అధికారులు డిఎన్ఎ టెస్ట్ నిర్వహించారు. తన బాబును తనకి అప్పగించడంతో పావని హర్షం వ్యక్తం చేసింది.

# గత యేడాది 403 మంది రైతుల ఆత్మహత్య

### దెబ్బతిన్న పంటలకు దక్కని పరిహారం

### రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ వెల్లడి

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** తెలంగాణలో గత ఏడాదిలో 403 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని రైతు స్వరాజ్య వేదిక వెల్లడించింది. అయితే క్షేత్ర స్థాయిలో వాస్తవ సంఖ్య దీని కంటే ఎక్కువ కూడా ఉంటుందన్నారు. ఈ మేరకు రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ నాయకులు కన్నెగంటి రవి, విస్సా కిరణ్‌కుమార్, బి కొండల్ మంగళవారం ఒక ప్రకటనలో ఆత్మహత్యలు చేసు కున్న వారిలో 80 శాతం కౌలు రైతులేనన్నారు. పంట నష్టానికి పరిహారం రాకపోవడం, పంటల బీమా లేకపోవడం తదితర అంశాలు రైతుల ఆత్మహత్యలకు ముఖ్య కారణాలని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని, భారీ వర్షాలు, వరదలు వంటి పకృతి వైపరీత్యాల్లో దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం ఇవ్వడం లేదని ఆరోపించింది. దెబ్బతిన్న పంటల నష్ట పరిహారం విషయంలో హైకోర్టులో తాము వేసిన కేసులో రాష్ట్రంతో పాటు, కేంద్రాన్ని కూడా జవాబుదారీ చేశామన్నారు. కేంద్రం నుండి వచ్చిన 188 కోట్ల రూపాయలను కూడా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించ లేదని ఆరోపించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జరుగుతున్న లొల్లిలో రైతుల ప్రయోజనాలు మంటలో కలవకూడదన్నదే తమ గోస అన్నారు. సమస్యలను మరుగు పరచకుండా చర్చించి వాటిని పరిష్కరిస్తేనే రైతులకు ప్రయోజనం ఉంటుందని స్పష్టం చేసింది. రైతు బంధు అధ్యక్షులు రైతు స్వరాజ్య వేదిక కార్యకర్తలపై బెదిరింపు ధోరణితో వ్యవహరించడానికి తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. రైతుల సమస్యలు, వాటి పరిష్కారాలపై గణాంకాలతో సహా తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ నేతలు వెల్లడించారు.

## ఆరోరోజు 'రైతు బంధు'కు రూ.262.60 కోట్లు

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** రైతు బంధు కింద ఆరో రోజు 262.60 కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో మంగళవారం రాష్ట్రంలోని 1,49,970 మంది రైతులకు చెందిన 5,25,200.21 ఎకరాలకు సంబంధించి నిధులు విడుదల చేశామన్నారు. ఇప్పటి వరకూ మొత్తం 51,50,958 మంది రైతులకు 3,767.35 కోటన రూపాయల మేర పంపిణీ చేసినట్లు వివరించారు. దేశమంతా తెలంగాణ పథకాలు అమలు కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వంపై సీఎం కేసీఆర్ సంధించిన ప్రశ్నలపై దేశ వ్యాప్తంగా చర్చ మొదలైందని చెప్పారు. కేంద్రం ఒక్క రూపాయి సాయం చేయకున్నా కరెంటు, సాగు నీరు, రైతు బంధు, రైతు బీమా పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# రెండో బూస్టర్ డోస్ అవసరం లేదు: కేంద్రం

**న్యూఢిల్లీ, జనవరి 3:** చైనాతోపాటు మరికొన్ని దేశాల్లో కరోనా కేసులు మరోసారి పెరుగుతున్న నేపథ్యంలో మన దేశంలో ఎలాంటి పరిస్థితి ఉంటుందోనన్న ఆందోళన సహజం. అందుకు సమాధానమిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వవర్గాలు కసరత్తు చేస్తున్నాయి. వైద్య నిపుణులతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఆ క్రమంలోనే కరోనా కట్టడికి మరో బూస్టర్ డోస్ అవసరమా..? అన్న చర్చ జరుగుతోంది. దీనిపై ప్రభుత్వవర్గాలు స్పందించాయి. ప్రస్తుతానికి రెండో బూస్టర్ డోస్ అవసరం లేదని చెప్పాయి. ముందుగా మన దేశంలో ఇప్పటికే ప్రారంభించిన బూస్టర్ డోస్ డ్రైవ్‌ను పూర్తి చేయాలని తెలిపాయి. అంటే..ఇంకా బూస్టర్ డోస్ తీసుకోని వారికి దానిని పంపిణీ చేయాలని పేర్కొన్నాయి. మన దేశంలోనూ ఒమిక్రాన్ సబ్ వేరియంట్లు కొన్ని కొత్త కేసులకు కారణమవుతున్నా..వాటి తీవ్రత అంతగా లేదని, ఆస్పత్రుల్లో చేరుతున్నవారి సంఖ్యలోనూ ఏమంత పెరుగుదల లేదని ప్రభుత్వవర్గాలు విశ్లేషించాయి. దాంతో, రెండో బూస్టర్ డోస్ ఇప్పుడే అవసరం లేదని తేల్చి చెప్పాయి. ఇప్పటివరకూ దేశంలో 220 కోట్ల 11 లక్షల డోసుల కరోనా వ్యాక్సిన్ల పంపిణీ జరిగింది. అందులో 95 కోట్ల 13 లక్షల డోసులు రెండో డోసుగా ఇచ్చినవి కాగా, 22 కోట్ల 41 లక్షల డోసులు బూస్టర్ లేదా ప్రికాషన్ డోస్‌గా ఇచ్చినవని కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది.

## పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

### ఎఎస్ఐ మాన్యుమెంట్ అభివృద్ధిపై కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, హార్దీప్‌సింగ్ పూర్తి సమీక్ష

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా స్మారక కట్టడాల వద్ద ఇండియన్ ఆయిల్ ఫౌండేషన్ నిధులు, నేషనల్ కల్చర్ ఫండ్ ద్వారా సంయుక్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా చేయాలని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, హర్దీప్‌సింగ్ పూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఏఎస్ఐ మాన్యుమెంట్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశంలోని వివిధ ఏఎస్ఐ మాన్యుమెంట్స్ వద్ద సౌండ్ అండ్ లైటింగ్, ఇల్యుమినేషన్ మొదలైన పనుల ప్రగతిపై ఆయా ప్రాంతాల్లోని ఏఎస్ఐ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ నుంచి గోల్కొండ, చార్మినార్, వరంగల్ కోటకు సంబంధించి పనులపై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

## 1950 నుంచి సుప్రీంకోర్టు తీర్పులన్నీ ఆన్‌లైన్‌లో ఫ్రీ

### పోర్టల్ ప్రారంభించిన సిజెఐ చంద్రచూడ్



**న్యూఢిల్లీ, జనవరి 3:** సుప్రీంకోర్టు ఓ సృజనాత్మక నిర్ణయం తీసుకుంది. 1950 నుంచి ఇప్పటి వరకు వెల్లడించిన తీర్పులన్నిటినీ డిజిటల్ రూపంలో అందుబాటులోకి తెచ్చింది. ఇ..ఎస్‌సిఆర్ అనే పోర్టల్ ద్వారా గత 72 ఏళ్లలో సుప్రీం కోర్టు వెల్లడించిన 34,000 తీర్పులను ఉచితంగా అందుబాటులోకి తెచ్చింది. సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో వీటిని చూడవచ్చునని పోర్టల్‌ను ప్రారంభిస్తూ చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ ప్రకటించారు. దీంతో యువ న్యాయవాదులు గత తీర్పుల ప్రతుల కోసం పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు చేయాల్సిన బాధ తప్పినట్లే. పరిశోధనలు చేసే యువ న్యాయవాదులకు ఇది ఎంతో ప్రయోజనకారి అని జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. సుప్రీంకోర్టు ఎడిటోరియల్ విభాగం, లైబ్రరీ విభాగం, అధికారులు కలిసి 15 రోజుల వ్యవధిలోనే 34,013 తీర్పు కాపీలను డిజిటల్‌గా మార్చారు. అధునాతన భారత న్యాయ వ్యవస్థకు ఇది తొలి అడుగుగా చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు.

# మతాలపై ఎప్పుడైనా కాంగ్రెస్ వ్యాఖ్యలు చేసిందా?

- కేంద్ర మాజీమంత్రి బలరాంనాయక్
- మతంతో బిజెపి రాజకీయం చేస్తోంది:

### పిసిసి ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** దేశంలో బిజెపి మతాన్ని ఉపయోగించుకుని రాజకీయం చేస్తుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ మండిపడ్డారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మరో ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ మాట్లాడుతూ హిందూ దేవతలపై చేస్తున్న దూషణలపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతుందన్నారు. అయ్యప్పస్వామి, సరస్వతిపై దూషణలు చేయడం అప్రజాస్వామికం అన్నారు. దేవుళ్లపై దూషణలు చేస్తున్న వారి వెనుక ఎవరు ఉన్నారు? దాని వెనుక ఉన్న కుట్ర ఏమిటని ప్రశ్నించారు. బైరి నరేష్‌తో బండి సంజయ్, ఈటల రాజేందర్ భేటీ వెనుక ఉన్న రహస్యం ఏమిటన్నారు. బైరి నరేష్, రాజేష్ దేవుళ్లపై చేసిన వ్యాఖ్యల=ను కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. గాంధీని చంపిన గాడ్సేకి బిజెపి ఎంపిలు గుడి కట్టాలన్నారు. 100 సంవత్సరాల క్రితం ఆర్ఎస్ఎస్ పుట్టిందన్నారు. బిజెపి పుట్టి 40 సంవత్సరాలు దాటలేదన్నారు. సూడో బిజెపి మతాన్ని ఉపయోగించుకుని రాజకీయం చేస్తుందన్నారు. హిందూ మతంపై ఎవరు వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఊరుకోదన్నారు. బిజెపి చేస్తున్న మత రాజకీయాలపై ప్రజలు అప్రమత్తగా ఉండాలన్నారు. అన్ని మతాల సమాహారమే భారతదేశం అన్నారు. ఆ దేశ మూలం ఆధ్యాత్మికం దానికి అంబేద్కర్ కూడా అంగీకరించారన్నారు. బిజెపికి అనుకూలమైన రాజకీయ వాతావరణాన్ని సృష్టిస్తున్నారని అన్నారు. భారత రాజ్యాంగం మా విధానంఅన్నారు. పిసిసి ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్ మాట్లాడుతూ మత విద్వేషాలను రెచ్చగొట్టి ఏం సాధించారని ప్రశ్నించారు. హలాల్ పేరు పెట్టుకున్నందుకు దానికోసం కూడా ఉద్యమం అన్నారు. బండి సంజయ్ మాట్లాడితే సర్జికల్ స్ట్రైక్ చేస్తామని అంటున్నారు. అసలు సర్జికల్ స్ట్రైక్ అంటే ఏమిటో మీకు తెలుసా అంటూ ప్రశ్నించారు. బండి సంజయ్, ఈటల రాజేందర్, బైరి నరేష్ సమావేశంపై కెసిఆర్ విచారణ చేపట్టాలన్నారు. మాజీ మంత్రి బలరాం నాయక్ మాట్లాడుతూ మతాలపైన కాంగ్రెస్ ఎప్పుడైనా వ్యాఖ్యలు చేసిందా అంటూ ప్రశ్నించారు. అన్ని కలాలు, మతాలకు అతీతంగా వెళ్లేది భారతదేశం అన్నారు. అందరూ శాంతి యువతంగా ముందుకుపోవాలన్నారు.

## గోదావరి వరద బాధితులకు ఇంకా సహాయం అందించరా?: షర్మిల

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** గోదావరి వరద బాధితులకు ఇంకా సహాయం అందించకపోవడంపై ట్విట్టర్ వేదికగా ముఖ్యమంత్రి కెసిఆర్‌పై వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆమె ట్వీట్ చేశారు. అకాల వర్షాలకు గోదావరి ఉగ్ర రూపం దాల్చిందని, అధికారికంగానే 26వేల కుటుంబాలు ఆగం అయ్యాయని, లక్షల ఎకరాల పంటలు నీట మునిగాయన్నారు. వేలాది ఇండ్లు వరదల్లో కొట్టుకుపోతే గాలిమోటార్ వచ్చి గాలి మాటలు మాట్లాడారన్నారు.

# గురుకులాల్లో 11 వేల పోస్టులకు ఒకేసారి నోటిఫికేషన్

### సంక్షేమ గురుకుల నియామక బోర్డు నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీతో పాటు, సాధారణ గురుకులాల్లో 11 వేలకు పైగా పోస్టులకు ఒకేసారి త్వరలో నోటిఫికేషన్ ఇవ్వాలని గురుకుల నియామక బోర్డు నిర్ణయించింది. ఈ ఏడాదికి మంజూరైన 33 బిసి గురుకుల పాఠశాలలు, 15 బిసి గురుకుల డిగ్రీ కళాశాలల్లో మంత్రిమండలి ఆమోదించిన సుమారు 2,591 ఖాళీ పోస్టులకు ఆర్థిక శాఖ అనుమతికై పంపించింది. సంక్షేమ గురుకులాల్లో ఇప్పటికే 9,096 పోస్టులను మంజూరు చేసింది. సంక్షేమ శాఖల వారీగా ప్రతిపాదనలు పరిశీలించిన గురుకుల నియామక బోర్డు ఈ అనుమతులు వచ్చిన వెంటనే మొత్తం అన్నింటికీ ఒకేసారి నోటిఫికేషన్ ఇచ్చేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేసింది. గురుకులాల్లో ఒక్కో అభ్యర్థి అర్హతలను బట్టి రెండు, మూడు పోస్టులకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండటంతో అందుకు వీలు కల్పించాలని బోర్డు నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా అన్ని పోస్టులకు సన్నద్ధమై, పరీక్షలకు హాజరు అయ్యే విధంగా షెడ్యూలును రూపొందించాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో నోటిఫికేషన్ విడుదలైన తర్వాత వాటి రాత పరీక్షలు వంటి భర్తీ ప్రక్రియకు కనీసం మూడు నెలల సమయం ఉండేలా గురుకుల నియామక బోర్డు చర్యలు తీసుకోనుంది. తొలుత ఉన్నత స్థాయి పోస్టులకు సంబంధించిన నియామకాలు పూర్తయిన తదుపరి దిగువ స్థాయి పోస్టులకు గాను పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సంక్షేమ గురుకుల నియామక బోర్డు నిర్ణయించింది.

తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ
Rc.No.206/2022/S4 ఇ'ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది:31.12.2022
జోగులాంబ గద్వాల్ జిల్లాలో ఈక్రింది పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. 1) 2022-23 సంవత్సరంలో CAMPA పథకం క్రింద (ECV- రూ.45.17 లక్షలు) జోగులాంబ గద్వాల్ జిల్లా యొక్క గద్వాల్ రేంజ్‌లో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఆఫీస్ బిల్డింగ్ నిర్మాణం. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ 03.01.2023 ఉ.10.00గం. టెండరు దాఖలుకు చివరి తేదీ: 17.01.2023 మ.03.30గం. టెక్నికల్ బిడ్ తెరచుట: 17.01.2023 సా.04.00 గం. ప్రైస్ బిడ్ తెరచుట: 18.01.2023 ఉ.11.00గం. తదుపరి వివరాలు https://tender.telangana.gov.in నుండి పొందవచ్చును.
సం/-.జిల్లా అటవీశాఖాధికారి, జోగులాంబ గద్వాల్.
DIPR.No.2969-DP/CL/Advt/1/2022-23 తేదీ:03.01.2023

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము
మట్టపల్లి మహాక్షేత్రము, మఠంపల్లి మండలము, సూర్యాపేట జిల్లా
టెండర్-కం-బహిరంగ వేలముల ప్రకటన
లేఖ నెం.24/యస్.యల్.యన్.యస్.డి/2022, తేది: 02.01.2023. ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! సదరు దేవస్థానమునకు సంబంధించిన ఈ క్రింద తెలుపబడిన వేలములు తేది: 10.01.2023, మంగళవారము, ఉ॥10.00 లకు శ్రీయుత సహాయ కమిషనరు, నల్లగొండ కార్యాలయము నందు దేవాదాయ శాఖ అధికారుల సమక్షములో నిర్వహించబడును. వేలము వివరము: 1) తలనీలాలు సేకరించుకొను హక్కు, 2) కొబ్బరికాయలు అమ్ముకొను హక్కు 3) కిరాణ, జనరల్ & ఫ్యాన్సీ సామాగ్రి అమ్ముకొను హక్కు, 4) క్యాంటీన్ నిర్వహణ హక్కు, 5) పూలు అమ్ముకొను హక్కు డిపాజిట్ డిడి (రూ): 1) 4,00,000/-, 2) 3,00,000/-, 3) 3,00,000/-, 4) 25,000/-, 5) 50,000/-, కాలపరిమితి: 1 నుండి 5 వరకు: 11.01.2023 నుండి 10.01.2024 వరకు అన్నింటికీ ఇవే తేదీలు. కావున పైన తెలిపిన టెండర్-కం-బహిరంగ వేలం నిర్వహించుటకు ఒక గంట ముందు ఆసక్తి గలవారు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనగలరని కోరనైనది. ఇతర వివరములకు మొబైల్ నెంబర్: 9494855713 సంప్రదించగలరు.
చెన్నూరు విజయ్‌కుమార్, అనువంశిక ధర్మకర్త, సిరికొండ నవీన్, కార్యనిర్వహణాధికారి
DIPR.No.10908-PP/CL/Advt/1/2022-23, తేది: 03.01.2023

వార్త

గురువులేని బడి, దేవుడు లేని గుడి,
మనసులేని మనిషి సమానం.


-జాన్ లాసెటర్

-సత్యసాయి బాబా

# 'ధరణి' కష్టాలు గట్టెక్కేదెప్పుడు?

భూ హక్కుల రికార్డును పక్కాగా నిర్వహించడంతోపాటు భూమి బదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులుచేసి భూ యజమానులకు హక్కు పత్రం ఇచ్చి, భరోసా కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కొత్త రెవెన్యూ చట్టం ఇంతకాలమైనా బాలారిష్టాల నుంచి బయటపడలేకపోతున్నది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది భూ యజమానులు ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయాల చుట్టూ నెలల కొద్దీ తిరుగుతున్నా సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందో? ఎవరు చేస్తారో? తెలియని మీమాంసలో కొట్టుమిట్టాడుతున్నారు. దీనిని ఆసరాగా తీసుకొని కొందరు దళారులు మరికొందరు అవినీతి అధికారులు వేలాది రూపాయలు లంచాలు వసూలు చేసుకుంటున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో భూముల విలువలు ఊహించిన రీతిలో పెరగడంతో లక్షల్లో లంచాలు డిమాండ్ చేస్తున్నారు. కొన్నిసార్లు అవినీతి నిరోధక శాఖకు పట్టుబడిన సంఘటనలు కూడా వెలుగు చూశాయి. వాస్తవంగా రెవెన్యూశాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టే పారదర్శకత్వంతో కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టినధరణిపోర్టల్ సమస్యల వలయంగా మారుతున్నది. ఇప్పటికే ఇది ప్రభుత్వ దృష్టికి రావడంతో గుర్తించి గత యేడాది జూన్ 14వతేదీన మెదక్‌జిల్లా ములుగుగ్రామంలో ఆర్థికమంత్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శితోపాటు పలువురు ఉన్నతాధికారులు రైతులతో సమావేశమై వారిసమస్యలపై సమగ్రంగా చర్చించి దరఖాస్తులు తీసుకున్నారు. ఆ చిన్న గ్రామంలోనే మొత్తం రెండువందల డెబ్భైకిపైగా దరఖాస్తులు వచ్చాయి. అందులో కొన్నిపరిష్కారం అయ్యాయనే చెప్పొచ్చు. ధరణిలో ఇప్పటివరకు అందుబాటులో ఉన్న ముప్పైమూడు మాడ్యూల్స్‌తో వివిధ భూసమస్యలు పరిష్కారం అవుతున్నాయి. కానీ భూములు కొనుక్కున్న హక్కుదారులకు సంబంధించి మాడ్యూళ్లు అందుబాటులో లేకపోవడం ఇబ్బందిగా మారుతున్నది. ధరణిలో భూవివరాలుననమోదు చేసేటప్పుడు అధికారులు సమగ్రంగా పరిశీలించకపోవడంవల్ల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ధరణి పోర్టల్ ఇచ్చినమాడ్యూళ్లలో తాజాగా హక్కుదారు పేరునునమోదు చేసేందుకు ఆప్షన్‌లేకపోవడం కూడా అర్హులైన యజమానులు ఆందోళన చెందుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో భూయజమానులు రెవెన్యూ కార్యాలయాల ముందు ఆందోళనలకు దిగిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. సంస్కరణలు, చట్టాలు ఏవితెచ్చినా అవిప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. కష్టనష్టాలను సమగ్రంగా అధ్యయనం చేసి ఆచరణసాధ్యమవుతుందా? అందుకు తగిన సిబ్బంది ఉందా? వారికి ఏమేరకు నైపుణ్యం ఉంది? తదితర అంశాలు పరిగణనలోకి తీసుకొని చట్టాలు చేయాలి. అంతేకాదు వీటివల్ల ఉత్పన్నమయ్యే కొత్త సమస్యలకు పరిష్కారం ఏమిటి? ఎవరు పరిష్కరిస్తారు? తదితర కోణాల్లో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఈ చట్టం తెచ్చేముందు రాబోయేసమస్యల గురించి అంతగా పట్టించుకున్నట్లు లేదు. రెవెన్యూ రికార్డుల విషయంలో ఆది నుంచి భూయజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇప్పుడే కాదు భూములకు సంబంధించి గత పాలకులు కూడా ఎన్నోచట్టాలుచేశారు, సవరణలు చేశారు. కానీ సమస్యలు పెరుగుతున్నాయే తప్పతగ్గలేదని చెప్పొచ్చు. దశాబ్దాల తరబడి వేలాది కేసులు న్యాయస్థానాల్లో కొనసాగుతూనేఉన్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణిపోర్టల్ కొత్త చట్టం రికార్డుపరంగా ఎంతో ప్రయోజనం చేకూర్చేలా కన్పిస్తున్నా ఆచరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. క్షేత్రస్థాయి అధికారులు చేసిన చిన్నచిన్న పొరపాట్లకు రైతులు నెలలతరబడి కార్యాలయాల చుట్టూ తిరిగి సమయాన్ని వృధా చేసుకోవడమే కాదుఎంతో వ్యయం చేసుకుంటున్నారు. రికార్డుల్లో జరిగిన పొరపాట్లకు ఇప్పటికీ కొందరు రైతులు ప్రభుత్వం నుంచి పొందాల్సిన రైతు బంధులాంటి పథకాల ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. అయినా అస్తవ్యస్తంగా ఉన్నభూరికార్డుల హక్కులను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త రెవెన్యూచట్టం ఆహ్వానించదగినదే. భూరికార్డుల నిర్వహణలో అధునాతనమైన పరిజ్ఞానాలను వినియోగించి పట్టాదారు పాసుపుస్తకాల జారీలోజాప్యాన్ని నివారించడం, రెవెన్యూశాఖలో అవినీతిని నిర్మూలించడమే లక్ష్యంగా ఈ చట్టాన్ని తీసుకువచ్చిన మాటవాస్తవమే కావచ్చు. ఏకగవాక్ష విధానం ద్వారా భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, పట్టాల జారీఅన్నీ ఒకేరోజు, ఒకే కార్యాలయంలో జరిగేలా నిబంధనలను ఈచట్టంలో పొందుపరిచారు. ఇది తప్పులు లేకుండా, పొరపాట్లు జరగకుండా అమలు అయితే భూ యజమానులకు ఎంతోమేలు జరుగుతుంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అలాలేవు. ఒక్క నెంబరు పొరపాటుగాపడినా, పేరులో ఒక అక్షరం తప్పుగా దొర్లినా వాటిని సరిదిద్దుకోవడానికి నెలలతరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం పట్ల గ్రామాల్లో ఉన్న రైతులకు అంతగా అవగాహన లేకపోవడంతో కొత్త దళారులు పుట్టు కొచ్చారు. గతంలో వందల్లో అయిపోయే పని ఇప్పుడు ఏకంగా వేలుకాదు కొన్ని సందర్భాల్లో లక్షలరూపాయలు చేతులు మారుతున్నాయి. అవినీతి మరింతగా పెరిగిపోతున్నది. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకొని క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను స్వతంత్ర ఏజెన్సీల ద్వారా తెప్పించుకోగలిగితే వాస్తవాలు తెలుస్తాయి. భూముల విషయంలో ఏ నిర్ణయం తీసుకున్నా అన్ని కోణాల్లో ఆలోచించి అడుగులు వేయాలి. గతంలో ఈ విషయంలో జోక్యం చేసుకొని చేతులే కాదు, ఒళ్లు కాల్చుకున్న పెద్దలున్నారు. అవన్నీ దృష్టిలో ఉంచుకోవాలి.

సరైన సమయంలో, సరైన క్షణంలో పలికిన పలుకు తరతరాలు నిలుస్తుంది.



థామస్ కార్లైల్

మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాలమీదనే చెబితే సమాజం నిలబడటం కష్టం.



బాల్జాక్

## ప్రజావాక్కు



### ప్రభుత్వ అపసవ్య విధానాలు

దేశంలో కోట్లాది గ్రామీణశ్రామికులకు కనీస ఉపాధిని గ్యారంటీ చేసే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి ప్రభుత్వఅపసవ్య విధానాలుశాపంగా మారాయి. ఉపాధిహామీ నిధులను సకాలంలో విడుదల చేయకుండా కేంద్రప్రభుత్వం కాలయాపన చేస్తోంది. దాదాపు రూ.10 వేల కోట్ల బకాయిలను కేంద్రంచెల్లించాలని పార్లమెంట్‌కు ప్రభుత్వంవెల్లడించిన గణాంకాలే తెలుపుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన బకాయిలు ఇప్పటివరకు రూ.700కోట్లకు చేరుకుంది. కరోనా లాక్‌డౌన్లతో పట్టణాల్లోఉపాధిపోయాక ఉపాధిహామీ ప్రాధాన్యత పెరిగింది. వ్యవసాయ సంక్షోభం, భారీ యంత్రాల ప్రవేశంతో వ్యవసాయ కార్మికుల పనిదినాలు తగ్గిపోయి ఉపాధి హామీ అవసరం పెరిగింది. ఈ నేపథ్యంలో గతేడాది రూ.93వేల కోట్లుగా ఉన్న బడ్జెట్ ఈ సంవత్సరం రూ.73వేల కోట్లకు తగ్గిపోయింది. ఈ ఉపాధిహామీ పథకం నెమ్మదించడంవలన పట్టణాలపై ఒత్తిడి పెరుగు తుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### మారుతున్న పరిస్థితులు

ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశంలో జనాభా రీత్యా యువతీయువకుల సంఖ్య ఎక్కువగా ఉంది. అందులో ప్రతిభ కనపరిచిన విద్యావంతులైన యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ విదేశాల బాట పడుతున్నారు. విదేశాలకు వెళ్లి లక్షలాదిరూపాయలు సంపాదిస్తున్నందుకు తల్లిదండ్రులకు సంతోషంగానే ఉంటుంది. అయితే వారు తమ ఉద్యోగాల్లో, వ్యాపారాలతో కొద్దికాలంలోనే బిజీ కావడంతో రాకపోకలు క్రమంగా తగ్గిపోతాయి. తల్లిదండ్రులు మన దేశంలో ఒంటరి వారు అవుతున్నారు. భౌతికంగా, మానసికంగా తమ సంతానం క్రమంగా దూరంకావడం తట్టుకోలేనిస్థితి. దీనికితోడు అనారోగ్యంతో ఆస్పత్రిపాలైతే సమస్యరెట్టింపుఅవుతుంది. అందుకే అన్ని పరిణామాలకు మానసికంగా సిద్ధం కావాలి.

-డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్, వరంగల్

### బస్సుల సంఖ్యను పెంచాలి

విజయవాడ నుంచి రాయచూర్‌కు ఎక్కువ బస్సులు నడుపుటకుచర్యలుతీసుకోవాలి. కర్ణాటకప్రాంతమైన రాయచూర్ నుంచి విజయవాడ పరిసర ప్రాంతాల ప్రజలకు సత్సంబంధాలు ఉన్నాయి. విజయవాడ నుంచి రాత్రిపూట బస్సులు తక్కు సంఖ్యలో తిరుగుతున్నాయి. అందువల్ల ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం బస్సుల సంఖ్యను పెంచాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### రీయింబర్స్‌మెంట్ ప్లీజ్

గత రెండు విద్యాసంవత్సరాలకు ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకపోవడంతో దాదాపు 16లక్షల మంది విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఫీజు చెల్లించలేదని కాలేజీలు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు పైచదువులు చదవడానికి మార్గం లేకుండాపోతుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విద్యార్థులు తల్లిదండ్రులు రెండుఏళ్ల తరబడిగా నిరీక్షిస్తున్నారు. అప్పు చేసి ఫీజుచెల్లించిన వారు వడ్డీలు కట్టుకుంటూ రీయింబర్స్‌మెంట్ కోసంఅధికారుల చుట్టూతిరుగుతున్నారు. 2019-20, 2020-21విద్యాసంవత్సరాలకు రూ.3,350కోట్లకు పైగా రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్ బకాయిలు అధికారిక లెక్కలే చెబుతున్నాయి. గతవిద్యాసంవత్సరానికి సంబంధించి టోకెన్లు జారీచేసి నెలలు గడుస్తున్నాఇప్పటివరకు విద్యార్థులఖాతాలోనగదు జమకాలేదు.

- సభావట్ కళ్యాణ్, కర్నూల్

### రైతు రాజ్యంతోనే భారత్ అభివృద్ధి

భూమాతనే నమ్ముకొని పొద్దస్తమానం కష్టపడడమే వారికి తెలుసు. ప్రకృతి కన్నెర్రచేసినా, కాలంకలిసి రాకున్నా నష్టపోయేది తిప్పల పాలయ్యేది రైతులే. మట్టిని నమ్ముకొని బురదలో నుంచి బువ్వను ఈ సమాజానికి అందించడానికి రైతు కష్టం అంతా ఇంతాకాదు. తన శక్తినంతా ధారబోసి చీడపీడల నుంచి పంటను రక్షించడానికి పడరాని పాట్లు పడుతూ లాభాలు లేకపోయినా భూమిని నమ్ముకుని సమాజానికి అన్నంపెట్టే దేవుళ్లు రైతులు. రైతులను రాజులుగా మారుస్తామని చెప్పే పార్టీలే తప్పా రైతుల కోసం వారి భద్రత కోసం, సంక్షేమం కోసం ఆలోచించిన వారెవరూ లేరు. రైతు బిడ్డగా రైతు గోసలు తెలిసిన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలో చేపట్టిన రైతు సంక్షేమ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా అనుసరించేలా చేశారు.

-సంపత్ గడ్డం, కామారెడ్డిజిల్లా

### ప్రభుత్వం నిలిచేనా!

చాన్నాళ్ల తరువాత ఒక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అయితే ఈ ప్రభుత్వంపూర్తికాలం అధికారంలో ఉండగలదా అనేది అనుమానం. ఎందుకంటె కేంద్రంలో పనిచేస్తున్న బిజెపిప్రతిపక్ష ప్రభుత్వాలను కూలగొడుతూ వస్తోంది. ఇప్పటికే 8 రాష్ట్రాలలో ఆ పని చేసి తమ ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకుంది. హిమాచల్‌ప్రదేశ్‌లోనూ అలాంటి ప్రయత్నం తప్పక చేసి తీరుతుంది బిజెపి. అందుకని ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

# పతానవస్థలో పంచదార పరిశ్రమ!

**చెరకు విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం ఉండరాదని కర్మాగారాల యాజమాన్యాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. రైతు సంఘాల వాదనను పరిగణనకు తీసుకున్న సుప్రీంకోర్టు చెరకు ఉత్పత్తి ఖర్చుల్లో హెచ్చుతగ్గులు రావడం సహజం. ఖర్చులు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం సలహా ధరను సూచించవచ్చు అని 2006లో తీర్పు వెలువరించింది. ఫ్యాక్టరీలు వెనక్కు తగ్గినా, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం సలహాధరను నిర్ణయించడంలో విఫలమయ్యాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరకుకు గిట్టుబాటు ధర సూచించే అవకాశాలు కనుచూపుమేరలో కనిపించకపోవడంతో రైతులు క్రమక్రమంగా చెరకు సాగుకు స్వస్తి చెపుతున్నారు. ఫలితంగా చెరకు ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది.**

దాసరి ఆళ్వారస్వామి

ప్రజలకు తీపిని పంచి, పరిశ్రమలకు లాభాల పూలు పూయించిన పంచదార పరిశ్రమ పతనావస్థకు చేరుకుంది. తెలుగురాష్ట్రాల్లోని పంచదార పరిశ్రమలు దాదాపు 70 శాతం మూతపడటమే అందుకు తార్కాణం. తెలంగాణ రాష్ట్రం విడిపోకముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 38 చక్కెర కర్మాగారాలు పంచదారను ఉత్పత్తి చేస్తుండేవి. రాష్ట్రాలు విడిపోయాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలోకి 28, తెలంగాణ రాష్ట్ర పరిధిలోకి 10 వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ పరిధిలో ప్రస్తుతం ఐదు ఫ్యాక్టరీలు, తెలంగాణ పరిధిలో ఏడు ఫ్యాక్టరీలు అరకొరగా క్రషింగ్ జరుపుతున్నాయి. 26 ఫ్యాక్టరీలు మూతపడటానికి ప్రధాన కారణం వాటికి అవసరమైనంత చెరకు సరఫరా కాకపోవటమే. సహజంగా సెప్టెంబరు రెండవ వారం నుంచి చెరకు సీజను ప్రారంభమై, మరుసటి యేడాది ఆగస్టుతో ముగుస్తుంది. నవంబరు నాటికి క్రషింగ్ ముమ్మరమవుతుంది. అలాంటిది ఈ యేడాది క్రషింగ్ జరపాలనుకుంటున్న కర్మాగారాలకు కూడా అవసరమైనంత చెరకు సరఫరా కాదన్న విషయం నగ్నసత్యం. అందుకే ఆలస్యంగా క్రషింగ్ ప్రారంభిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 28 ఫ్యాక్టరీలలో 18 ప్రైవేట్ యాజమాన్యం కింద నడిచేవి. 10 మాత్రం సహకార రంగంలోనివి. ప్రయివేట్ యాజమాన్యం పరిధిలోని సంకిలి, తాడువాయి, ఉయ్యూరు, యస్.ఆర్ పురంలోని ప్రైవేట్ ఫ్యాక్టరీలు మాత్రం క్రషింగ్‌కి సిద్ధమవుతుండగా, చోడవరంలోని సహకార రంగం ఫ్యాక్టరీతో కలుపుకొని ఆంధ్రాలో ఐదు ఫ్యాక్టరీలు మాత్రం క్రషింగ్ జరపబోతున్నాయి. తెలంగాణ ప్రాంతంలోని 10 ఫ్యాక్టరీలు ప్రైవేట్ యాజమాన్యం కింద నడిచేవే. వాటిలో ఏడు ఫ్యాక్టరీలు అరకొరగా క్రషింగ్ జరపబోతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 28 కర్మాగారాలకు ఐదు మాత్రమే క్రషింగ్‌కి సిద్ధంకాగా, తెలంగాణ రాష్ట్రంలోని 10ఫ్యాక్టరీలలో ఏడు క్రషింగ్‌కి సిద్ధమై, చెరకు సాగులో ముందుండటం విశేషం. శ్రీకాకుళంజిల్లా, లచ్చయ్యపేటలోని య.సి.యస్. షుగర్స్, తూర్పు గోదావరి జిల్లాలోని నవభారత్ షుగర్స్, సర్వారాయ షుగర్స్, పశ్చిమ గోదావరి జిల్లా చాగల్లులోని జైపూర్ షుగర్స్, తణుకులోని ఆంధ్ర షుగర్స్, భీమడోలులోని ఆంధ్ర షుగర్స్, కృష్ణాజిల్లా నాయుడు పేటలోని యం.పి షుగర్స్ చిత్తూరు జిల్లా, సుద్దాలగుంట రెండు యూనిట్లు, పుంగనూరులోని కె.డి.బి. షుగర్స్ కర్మాగారాలు క్రషింగ్ జరిపే అవకాశాలు కనిపించడం లేదు. ఇక సహకార రంగంలో ఆంధ్రలో 10ఫ్యాక్టరీలు ఉండగా, విశాఖపట్నం జిల్లా, పరవాడలోని సహకార కర్మాగారం మాత్రం క్రషింగ్‌కి సిద్ధమవుతోంది. ఏటికొప్పాక, తాండవ, విజయరామ, కొవ్వూరు అనకాపల్లి, చిత్తూరు, జంపని, కడప, గాజుల మాండ్యంలోని సహకార కర్మాగారాలు క్రషింగ్ ప్రారంభించడానికి



అవసరమైన చెరకు లభ్యం కాదని చెబుతున్నారు. ఇక తెలంగాణలోని కాకతీయ షుగర్స్, మధుకాన్ షుగర్స్, కృష్ణవేణి షుగర్స్, గణపతి షుగర్స్, జహీరాబాద్ షుగర్స్ కర్మాగారాలతో పాటు గాయత్రి షుగర్స్ రెండు యూనిట్లు క్రషింగ్ కొనసాగించే అవకాశాలున్నాయి. కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టి వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించిన పంచదార కర్మాగారాలు మూతబడటానికి మూలకారణం చెరకు కొరతే. పంచదార ఫ్యాక్టరీలు మూతబడటం వల్ల నష్టం ఎవరికి?అనే ప్రశ్న తలెత్తక మానదు. రైతులకే నష్టం అనే మాట తరచుగా ఒకప్పుడు వినిపించేది. ఇప్పుడు ఫ్యాక్టరీలకే నష్టం అన్న విషయం స్పష్టమైపోయింది. ఆ తర్వాత ప్రభుత్వాలకు. చెరకు రైతు కష్టజీవి. ఆరుగాలం శ్రమించి, ప్రజలకు అవసరమైన పంటలు పండించి, అందించడం అతని దినచర్య. అలాంటి పంటల్లో చెరకు ఒకటి, చెరకు పంట వల్ల సమకూరే ఆదాయం మరొక పంట ద్వారా రాదన్న విషయం ఒకప్పుడు నిజం. ఇప్పుడు అంతకన్నా అదనపు ఆదాయం, తక్కువ కాలంలో ఫలితాన్నందించే పంటలు అనేకం రైతుకు అందుబాటులోకి వచ్చాయి. 20ఏళ్ల క్రితం చెరకు లాభసాటి పంటే. ఇప్పుడు నష్టాల పంటగా ముద్ర వేసుకుంది. అందుకు కారణం ప్రభుత్వాలు, ఫ్యాక్టరీలు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర గిట్టుబాటు కావడం లేదు. టన్ను చెరకు ఉత్పత్తి వ్యయం రూ.4000లకు మించినట్లు అనేక గణాంకాలు సూచిస్తున్నాయి. కానీ మద్దతు ధర నిర్ణయించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమై రూ. 2,821లుగా నిర్ణయించింది. ఈ ధర ప్రకారం చెరకు పండించిన రైతు ప్రతి టన్నుకు రూ.1100 నష్టపోతున్నాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరాసరి చెరకు దిగుబడి ప్రకారం ఎకరానికి సుమారుగా 33 టన్నులు పండించిన రైతు ఎకరానికి సుమారుగా రూ.40వేల వరకూ నష్టపోవలసి వస్తుంది. ఇలాంటి భారీ నష్టాలను తట్టుకోగల శక్తి రైతులకు లేదు. కేంద్రం నిర్ణయించిన మద్దతు ధర గిట్టుబాటు కావడం లేదని 20ఏళ్ల క్రితం రైతు సంఘాలు ఆందోళన చేశాయి. వారి ఆందోళన సమంజసమని భావించిన రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సలహా ధరసూచించి, ఆ అదనపు ధరనుఫ్యాక్టరీల నుంచి ఇప్పించే చారిత్రాత్మక విధానం అమలుచేసింది. ఇది ఫ్యాక్టరీ యాజమాన్యాలకు కంటకప్రాయమైంది. చెరకు విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం ఉండరాదని కర్మాగారాల యాజమాన్యాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. రైతు సంఘాల వాదనను పరిగణనకు తీసుకున్న సుప్రీంకోర్టు చెరకు ఉత్పత్తి ఖర్చుల్లో హెచ్చుతగ్గులు రావడం సహజం. ఖర్చులు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం సలహా ధరను సూచించవచ్చు అని 2006లో తీర్పు వెలువరించింది. ఫ్యాక్టరీలు వెనక్కు తగ్గినా, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం సలహాధరను నిర్ణయించడంలో విఫలమయ్యాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరకుకు గిట్టుబాటు ధర సూచించే అవకాశాలు కనుచూపుమేరలో కనిపించకపోవడంతో రైతులు క్రమక్రమంగా చెరకు సాగుకు స్వస్తి చెపుతున్నారు. ఫలితంగా చెరకు ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఐ.ఐ.డి ఫ్యాక్టరీ లిమిటెడ్, ఆంధ్రషుగర్స్, కె.సి.పి.షుగర్స్, యన్.యన్.జె షుగర్స్, చోడవరం షుగర్స్ కర్మాగారాలు మాత్రమే క్రషింగ్ కొనసాగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మిగిలిన 23 ఫ్యాక్టరీలు మూతబడ్డాయి. ●

# పాఠశాల విద్యలో ఉపాధ్యాయుల కొరత

మోటె చిరంజీవి

పాఠశాల విద్యారంగంలో నెలకొన్న మౌలిక వసతుల కొరత వల్లే విద్యార్థులు బడికి దూరమవుతున్నారని, నాణ్యమైన విద్య అందడం లేదని గతంలో అనేక అధ్యయనాలు చాటాయి. ప్రస్తుత పరిస్థితుల్లో మౌలిక వసతులతోపాటు మానవ వనరుల కొరత తీవ్రంగా ఉందని యునెస్కో ఆధ్వర్యంలో వెలువడిన విద్యా నివేదిక 2021 చాటుతోంది. ఆ నివేదిక ప్రకారం దేశంలో మొత్తం 15.51 లక్షల పాఠశాలలు ఉండగా, వాటిలో 21.83 కోట్ల మంది విద్యార్థులు చదువుతున్నారు. 91.30 లక్షల మంది ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. అందులో ఏడు శాతం ఏకోపాధ్యాయ పాఠశాలలే కావడం గమనార్హం. ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఖ్య యేటా పాఠశాలల్లో తగ్గుతూ ఉంది. పాఠశాలల్లో విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి 26:1 క్షేత్రస్థాయిలో పరిస్థితి ఉంది. ప్రధానంగా ప్రాథమికోన్నత పాఠశాలలోనే ఉపాధ్యాయుల కొరత అధికంగా ఉంది. ప్రాథమికోన్నత పాఠశాలల్లో గణితం, సైన్స్, సోషల్, భాషా సబ్జెక్టులను బోధించేందుకు తప్పనిసరిగా అధ్యాపకులు ఉండాల్సి ఉన్నా క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితి లేకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. నీతి ఆయోగ్ 2019లో విడుదల చేసిన పాఠశాల విద్యానాణ్యత సూచీ ప్రకారం దేశంలో ఎనిమిదో తరగతి చదివే విద్యార్థుల్లో కేవలం 30 శాతానికే గణితంలో ప్రావీణ్యం ఉందని తేలడం వంటి ఉదంతాలే ఇందుకు నిదర్శనం. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉండటం, విద్యావ్యవస్థపై ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. 2019 లెక్కల ప్రకారం మధ్యప్రదేశ్‌లో 20177, ఉత్తరప్రదేశ్‌లో 17,683 బడులు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా పనిచేస్తున్నాయి. దేశంలోని పాఠశాలల్లో ఇప్పుడున్న విద్యార్థుల నిష్పత్తికి సుమారుగా 11.16 లక్షల మంది ఉపాధ్యాయుల అవసరం ఉంటుందని యునెస్కో స్పష్టం చేసింది. అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 3.23 లక్షలు, బీహార్‌లో 2.22 లక్షలు, మధ్యప్రదేశ్‌లో 87,630, పశ్చిమబెంగాల్‌లో 84,912 మంది ఉపాధ్యాయుల కొరత ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో 27,398 మంది ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. గత దశాబ్దకాలంలో అనేకరాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయ నియామకాలను విస్మరించాయి. అనేక పాఠశాలల్లో విద్యావలంటీర్లతో సరిపెడుతూ ఉన్నారు. మిజోరం, ఒడిశా, మధ్యప్రదేశ్, పంజాబ్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో ప్రత్యక్ష



నియామకాలు చేపట్టడం లేదు. ఏళ్లతరబడి ఒప్పంద ఉపాధ్యాయులు, విద్యావలంటీర్లతో సరిపెడతుండడంతో విద్యా వ్యవస్థ గాడి తప్పుతోంది. ఈ క్రమంలో సర్కారీ విద్యావ్యవస్థను బలహీనపరుస్తూ, పరోక్షంగా ప్రైవేట్ పాఠశాలల విశృంఖల విద్యావ్యాపారానికి ప్రభుత్వాలే కారణమవుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయ నియామకాలు లేకపోవడంతో ఈ వృత్తిలోకి రావడానికి ఆసక్తి సన్నగిల్లుతోంది. కొన్ని విద్యా సంవత్సరాల్లో ఉపాధ్యాయ వృత్తి విద్యా కోర్సయిన బిఎడ్‌లో భారీగా సీట్లు మిగిలిపోవడమే అందుకు నిదర్శనంగా నిలుస్తోంది. కరోనా మహమ్మారి కారణంగా గ్రామీణ ప్రాంతాల్లోని అనేక ప్రైవేట్ పాఠశాలలు మూతపడ్డాయి. ఆయా పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మరోమార్గం లేక ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు ముందుకొస్తున్నారు. హరియానాలో 2020వ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల మంది విద్యార్థులు ఉండగా ఈ యేడాది వారి సంఖ్య 25లక్షలకు పెరిగింది. అయిదు లక్షల మంది విద్యార్థులు అదనంగా చేరారు. ఈ యేడాది తెలంగాణలో సుమారు రెండు లక్షలకుపైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోకి అదనంగా వచ్చి చేరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలో 69,15,241 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వరంగ విద్యాసంస్థల్లో 33,03,699 మంది, ఎయిడెడ్ 90,601 మంది, ప్రైవేట్ సంస్థల్లో 35,14,380 మంది విద్యార్థులు ఉన్నారు. రాష్ట్రంలో ఇప్పటికీ 18వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో విద్యార్థులు ఉపాధ్యాయుల నిష్పత్తి 22:1గా ఉన్నప్పటికీ, ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత ఉంది. రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ పరిణామాలతో ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులపై మరింత భారం పడే అవకాశం ఉంది. విద్యాశాఖ యంత్రాంగం ముందుగా నే స్పందించి ప్రణాళికబద్ధమైన కార్యాచరణతో, ఉపాధ్యాయుల కొరత తలెత్తకుండా జాగ్రత్తపడాల్సిన అవసరం ఉంది. విద్యార్థుల సంఖ్య పెరగడంతో మూతపడిన సర్కారీ బడులు మళ్లీ తెరుచుకుంటున్న తీరు ప్రభుత్వ పాఠశాలలకు మంచి రోజులు వస్తున్నాయనేందుకు సూచికగా కనిపిస్తోంది. ఈ క్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాఠశాల విద్యారంగాన్ని పూర్తి స్థాయిలో బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. తాత్కాలిక విద్యావలంటీర్లతో కాలం గడపకుండా తక్షణమే ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ●

# సూకీ జీవితకాల నిర్బంధం అమానవీయం

జె.జె.సి.పి. బాబూరావు

మయన్మార్ ప్రజాస్వామ్య ఉద్యమకారిణి, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, నేషనల్ లీగ్ ఫర్ డెమొక్రసీ అధినేత్రి ఆంగ్‌సాక్ సూకీ ప్రజాస్వామ్య మయన్మార్‌కోసం ఉద్యమిస్తూ సైనిక జుంటా ప్రభుత్వంచే అన్యాయంగా అత్యధిక కాలంపాటు నిర్బంధంలో కొనసాగుతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఆమె నేటికీ కూడా నిర్బంధమే ఒక జీవితంగా జీవిస్తున్నారు అని పేర్కొనవచ్చు. ఒకపక్క ఆమె నిర్బంధంలో కొనసాగుతున్ననూ కూడా సైనిక జుంటా ప్రభుత్వం ఆమెపై మళ్లీ మళ్లీ అనేక అక్రమ కేసులు మోపుతూ జైలుశిక్ష కాలాన్ని కోర్టు ద్వారా పొడిగింపచేస్తుంది. 77 సంవత్సరాల వయస్సు ఉన్న సూకీకి ఇప్పటికే 26 సంవత్సరాల జైలు శిక్షను సైనిక కోర్టు విధించగా ఆ శిక్షకు అదనంగా తాజాగా రహస్య చేపట్టి విచారణ మరో ఏడేళ్ల శిక్షను విధించడంతో ఆమె జీవితాంతం జైలుశిక్షని విధించడం ఏమాత్రం సహేతుకం కాదు. తన తండ్రి ఆంగ్‌సాన్ నుండి ఉద్యమ వారసత్వాన్ని స్వీకరించి పలు నిర్బంధాలు అధిగమించి ప్రజాగొంతుకగా మయన్మార్‌లో ప్రజాస్వామ్య సాధనకు ఉద్యమించిన ఆంగ్‌సాక్ సూకీకి సైనిక కోర్టు జీవితకాలం నిర్బంధం విధించడం అమానవీయం. ఆమె జైలుశిక్ష పొడిగింపుని ఆమ్నెస్టీసహా పలు సంస్థలు వ్యతిరేకించడం గమనార్హం. జుంటా ప్రభుత్వం మొదటగా సూకీని 1989 జులై 20 నాడు గృహ నిర్బంధం గావించి 1995 జులై 10నాడు స్వల్ప ఆంక్షలతో విడుదల చేశారు. మరోసారి జుంటా ప్రభుత్వం సూకీని 2000 సెప్టెంబర్ 23 నుండి 2002 మే 5 వరకు గృహ నిర్బంధంలో ఉంచి 19 నెలల తర్వాత 2002 మే 6 నాడు ఐక్యరాజ్యసమితి జరిపిన చర్చల ఫలితంగా విడుదల చేసింది. కొంతకాలం తర్వాత ప్రభుత్వం మళ్లీ ఆమెని అరెస్ట్ చేసి రంగూన్‌లోని ఇన్సేన్ జైలులో బంధించి 2003లో గృహ నిర్బంధానికి పంపింది. 2005 నవంబర్ 28 నాడు సూకీ గృహ నిర్బంధాన్ని మరో యేడాది పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. 2006 మే 27నాటికి సూకీ గృహ నిర్బంధం ముగియాల్సిఉండగా బర్మా ప్రభుత్వం దానిని మరో యేడాది పొడిగించింది. 2007 మే 25 నాడు ఐక్యరాజ్యసమితి విజ్ఞప్తి చేసినప్పటికీ గృహ నిర్బంధాన్ని మరో యేడాది పొడిగించారు. మరోసారి 2009 మే 13 నాడు సూకీని అరెస్ట్ చేసి గృహ నిర్బంధ నిబంధనలు ఉల్లంఘించినట్లు అభియోగాలు మోపి 2009 ఆగస్టు 11నాడు దోషిగా నిర్ధారించారు. ఆమెకి మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధింపబడిననూ అంతర్జాతీయ సమాజం ఒత్తిడి దృష్ట్యా దాదాపు సగం శిక్ష పూర్తి అయ్యాక 2010 నవంబర్ 13 నాడు సూకీ గృహ నిర్బంధం నుండి విడుదలయ్యా రు. సూకీ 1989 నుండి 2010మధ్యగల 21 సంవత్సరాలలో మొత్తంగా 15ఏళ్లపాటు గృహ నిర్బంధంలో కొనసాగడంగమనార్హం. 1990 తర్వాత 2016లోతిరిగి బహుళపార్టీ ఎన్నికలు దేశంలో తొలిసారిగా స్వేచ్ఛగా జరుగగా నేషనల్ లీగ్‌ఫర్ డెమొక్రసీ పార్టీ 86శాతం సీట్లు గెలుపొంది చారిత్రాత్మక విజయాన్ని సాధించననూ సూకీ దేశ అధ్యక్షురాలు కాలేకపోయారు. మరోసారి 2020 నవంబర్ 8 నాడు జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో నేషనల్ లీగ్ ఫర్ డెమొక్రసీ మెజారిటీ సీట్లను గెలుచుకుని విజయం సాధించింది. 2021 ఫిబ్రవరి 1 నాడు కొత్తగా ఎన్నికయిన పార్లమెంట్ మొదటి సెషన్‌ని నిర్వహించాల్సిన ఆ రోజున సైన్యం అన్యాయంగా అధికారాన్ని హస్తగతంచేసుకొని సూకీని అరెస్ట్‌చేసింది. సాధారణ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలతో ఆమెని పదవినుండి తొలగించారు. అప్పటినుండి సూకీని నిర్బంధంలోనే ఉంచి కేసులు మోపుతున్నారు. 2021 ఏప్రిల్ 1నాడు సూకీపై అధికార రహస్యాల చట్టాన్ని ఉల్లంఘించి నట్లుగా ప్రకటించారు. 2021 డిసెంబర్ 6 నాడు సూకీకి నాలుగు సంవత్సరాల జైలుశిక్ష విధించబడింది. 2022 జనవరి 10నాడు మిలటరీ కోర్టు మరో ఆరోపణపై వాకీ-టాకీలను సొంతం చేసుకోవడం, కరోనా నియమాలను ఉల్లంఘించడం వంటి అనేక ఆరోపణలపై అదనంగా నాలుగు సంవత్సరాల శిక్ష విధింపబడింది. 2022 ఏప్రిల్ 27 నాడు అవినీతి ఆరోపణలపై జుంటా కోర్టు ఆమెకు అయిదు సంవత్సరాల జైలుశిక్షని విధించింది. 2022 ఆగస్ట్ 15నాడు మరో నాలుగు అవినీతి ఆరోపణలపై దోషిగా తేల్చారు. దేశద్రోహం, అవినీతి తదితర ఆరోపణలపై సూకీకి 17 సంవత్సరాల జైలుశిక్ష విధించబడింది. 2022 సెప్టెంబర్ 2 నాడు ఎన్నికల్లో జరిగిన అవినీతి కేసులో సూకీకి మరో మూడేళ్ల పాటు శిక్షను విధిస్తూ సైనిక కోర్టు తీర్పుని వెలువ రించింది. అభియోగాలు, గృహ, జైలు నిర్బంధాలు ఆమె జీవితంలో నిత్యకృత్యం కావడం విషాదకరం. ఆంగ్‌సాక్ సూకీ తనపై మోపిన నేర అభియోగాలు అన్నింటినీ నిర్ద్వంద్వంగా ఖండించారు. మయన్మార్‌లో సైనికపాలన రద్దు కోసం ఉద్యమించి స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం కోసం సుదీర్ఘ పోరాటం చేసి జీవిత చరమాంకంలో ఉన్న ఆమెపై సైనిక జుంటా కోర్టు అన్యాయంగా శిక్షలు విధించడం కర్కోటకానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఆమెపై అన్యాయంగా మోపబడిన నేరాలకు శిక్షలు అనుభవించడానికి ఆమె జీవితకాలం కూడా సరిపోదు అనేది యదార్థసత్యం. అందువల్ల సైనిక జుంటా ప్రభుత్వం మానవతా దృక్పథంతో సూకీని నిర్బంధం నుండి విముక్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రోహింగ్యాల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో విమర్శలు ఎదుర్కోవడం మినహాయిస్తే మిగతా అన్ని ప్రజాస్వామిక ఉద్యమాలలో సూకీ ప్రజాస్వామికంగా వ్యవహరించారు. నిర్బంధమే ఆంగ్‌సాన్ సూకీ ఆచూకి' అనే దానికి తార్కాణంగా నిలిచి కళ్లముందు కదలాడుతున్న సూకీని నిర్బంధం నుండి విముక్తి గావించేందుకు ప్రగతిశీల ప్రజాస్వామ్యశక్తులు అంతర్జాతీయంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైనది. ●



ఆంగ్‌సాక్ సూకీ

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఢిల్లీలో స్కూటీ ప్రమాదం కేసు

## బాధితురాలితో పాటు వాహనంపై మరో యువతి!

## పోలీసుల చేతిలో పోస్టు మార్టం నివేదిక

**న్యూఢిల్లీ, జనవరి 3:** దేశ రాజధాని ఢిల్లీలో సంచలనం సృష్టించిన యువతి యాక్సిడెంట్ కేసులో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ప్రమాదం జరిగిన సమయంలో స్కూటీపై బాధితురాలితో పాటు మరో యువతి కూడా ఉందని సిసిటివి ఫుటేజీ పరిశీలనలో బయటపడింది. ఓ హోటల్‌లో జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో పాల్గొన్న స్నేహితులు ఇద్దరూ అర్ధరాత్రి దాటాక 1:45 గంటలకు స్కూటీపై బయలుదేరడం కనిపించిందని పోలీసులు చెబుతున్నారు. హోటల్ ముందున్న సిసిటివి కెమెరాల్లో వాళ్లు స్కూటీపై బయలుదేరడం రికార్డయిందని చెప్పారు. ఆదివారం తెల్లవారుజామున స్కూటీని ఢీ కొట్టిన కారు, ఓ యువతిని 12 కిలోమీటర్ల మేర లాక్కెళ్లిన విషయం విదితమే. ఈ ప్రమాదంలో చనిపోయిన యువతిని అంజలి సింగ్‌గా పోలీసులు గుర్తించారు. ప్రమాదం జరిగిన సమయంలో అంజలితో పాటు ఆమె స్నేహితురాలు నిధి కూడా ఉందని, స్వల్ప గాయాలతో బయటపడ్డ నిధి, భయంతో అక్కడి నుంచి వెళ్లిపోయిందని చెప్పారు. స్నేహితురాళ్లు ఇద్దరూ ఓ హోటల్‌లో జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో పాల్గొని తిరిగొస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని చెప్పారు. హోటల్ దగ్గర బయలుదేరినప్పుడు స్కూటీని నిధి నడుపుతోందని మధ్యలో వాళ్లిద్దరూ తమ సీట్లు మార్చుకున్నారని వివరించారు. కాగా నిధి జాడ కనుకున్నామని, ప్రమాదం ఎలా జరిగిందనే విషయంపై తనను ప్రశ్నిస్తామని పోలీసులు చెప్పారు. మరోవైపు ప్రమాదానికి కారణమైన కారులో ఐదుగురు యువకులు ఉన్న విషయం విదితమే. ప్రమాదం జరిగినప్పుడు తాము మద్యం మత్తులో ఉన్న విషయం నిజమేనని వాళ్లు ఒప్పుకున్నట్లు తెలిసింది. కారు కింద ఏదో చిక్కుకున్నట్లు తనకు అనిపించిందని ప్రమాద సమయంలో డ్రైవింగ్ చేస్తున్న దీపక్ ఖన్నా విచారణలో చెప్పినట్లు సమాచారం. అయితే మిగతా నలుగురు తన మాటలను కొట్టిపారేయడంతో కారును ఆపకుండా తీసుకెళ్లినట్లు దీపక్ వివరించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అనంతరం మరో వ్యక్తికి కారు కింద చేయి కనిపించడంతో వెంటనే కారు ఆపేశారని, దాంతో యాక్సెల్ నుంచి బాడీ ఊడిపడిందని, ఆ వెంటనే నిందితులు అక్కడి నుంచి పారిపోయారని చెప్పారు. ఇదిలా ఉండగా, మృతురాలి శరీరం పూర్తిగా నగ్నంగా ఎందుకు ఉందని, ఇది ఏ తరహా ప్రమాదమని కుటుంబసభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు మృతదేహాన్ని సరిగా చూపించడం లేదని, తమ బిడ్డకు న్యాయం జరగాలని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఈ ఘటనపై కేంద్ర హోం శాఖ సవివర నివేదిక కోరింది. ఈ క్రమంలో బాధితురాలి జననాంగాలపై ఎలాంటి గాయాల్లేవని వెల్లడి కావడం విశేషం.

మౌలానా అజాద్ మెడికల్ కాలేజీ వైద్యుల బృందం ఈ పోస్ట్ మార్టమ్ నిర్వహించింది. ఈ నివేదిక ఈ రోజు పోలీసులకు అందనున్నట్లు తెలిసింది. అవసరమైతే మళ్లీ పరీక్షించేందుకు వీలుగా కొన్ని నమూనాలను భద్రపరిచారు. బాధితురాలిపై లైంగికదాడికి సంబంధించి ఎలాంటి ఆధారాల్లేవని పోలీసులు లోగడే ప్రకటన చేశారు.



# 27 మందికి ప్రవాస భారతీయ సమ్మాన్ పురస్కారాలు

**న్యూఢిల్లీ,జనవరి 3:** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వివాదాస్పద మూడు రైతు చట్టాలను రద్దు చేయాలని కొనసాగించిన ఉద్యమంలో రైతులకు మద్దతిచ్చిన బిలియనీర్‌కు ఇపుడు ప్రవాసభారతి సమ్మాన్ పురస్కారంతో కేంద్రం సత్కరిస్తోంది. ఆనాడు రైతులకు లంగార్ అందించేందుకు ఆర్థిక సాయం చేస్తున్నారన్న విమర్శలతో దర్శన్‌సింగ్ ధలివాల్‌అనే ప్రవాసభారతీయుడు భారత్‌కు వస్తున్నట్లు తెలుసుకున్న కేంద్రం ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టులో దిగగానే ఆయన్ను మళ్లీ వెనక్కు పంపించివేసారు. అదే బిలియనీర్‌కు ఇపుడు ఈనెల 8నుంచి 10 తేదీలమధ్య మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగే ప్రవాసభారతీయుల దినోత్సవం సందర్భంగా ఉత్తమ పురస్కారాన్ని అందచే స్తున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉంటున్న ధలివాల్ పంజాబ్ అకాలిదళ్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన సుర్జిత్‌సింగ్ రాఖ్రా తమ్ముడు. ఢిల్లీ సరిహద్దుల్లోని రైతులకు లంగార్ అందచేసినట్లు ఆయనపై అప్పుడు విమర్శలు వెల్లువెత్తాయి. దీనితో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారన్న లక్ష్యంతో కేంద్రం ఆయన్ను ఢిల్లీకి వచ్చిరాగానే వెనక్కిపంపించివేసింది. 2021 అక్టోబరు 23,24 తేదీల్లో ఈసంఘటన జరిగింది. అప్పటినుంచి మళ్లీ దర్శన్‌సింగ్ ఇక్కడకు రాలేదు. ఇపుడు ప్రవాసభారతీయులకు ప్రభుత్వం ఇస్తున్న అత్యున్నత పురస్కారాలు ప్రకటించిన 27 మంది జాబితాలో దర్శన్‌సింగ్ ధలివాల్‌పేరుకూడా ఉంది. వాణిజ్యం, సామాజిక సంక్షేమం కేటగిరీలో ధలీవాల్‌పేరును ఎంపికచేసారు. ఆయనతోపాటు గుయానాఅధ్యక్షుడు మహ్మద్ ఇర్ఫాన్ ఆలీ కూడా ఉన్నారు. డిఎస్‌బి గ్రూప్ సిఇఒ పియూష్ గుప్తాలతోపాటు ఫెడెక్స్ ఛైర్మన్ కూడా ఉన్నారు. 42 ఏళ్ల ఇర్ఫాన్ ఆలీ గుయానాకు తొమ్మిదవ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఇండోగుయానా ముస్లిం కుటుంబనుంచి ఆయన అంచలంచలెగా ఎదిగారు. ఇండోర్‌లోజరిగే కన్వెన్షన్‌కు ఆయనే ముఖ్యఅతిథిగా వస్తున్నట్లు విదేశాంగశాఖ ప్రకటించింది. వీరితోపాటే పోలండ్ కేంద్రంగా ఉన్న అమిత్‌కైలాష్ చంద్ర లాథ్‌కు సైతం ఈ పురస్కారం లభిస్తోంది. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర సమయంలో ఆయన అక్కడ ఉన్న భారతీయులను విద్యార్థులను తరలించడంలో కీలకంగా వ్యవహరించారు. వీరితోపాటు ఫెడెక్స్ సిఇఒ రాజేష్ సుబ్రహ్మానియన్, భారత ఆస్ట్రేలియా ఆర్థికవేత్త చెన్నుపాటి జగదీశ్, ఇథియోపియా కేంద్రంగా ఉన్న వోలేగా యూనివర్సిటీ ప్రొఫెసర్ కన్నమ్ అంబలంలకు ఈ పురస్కారాలు లభిస్తున్నాయి. అలాగే ఇజ్రాయిల్‌కేంద్రంగా ఉన్న రెస్టారెంట్ చీఫ్ రీనావినోద్ పుష్కర్ణకు కూడా పురస్కారం లభిస్తోంది.

ఇజ్రాయిల్ పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీకి ప్రత్యేక వంటకాలను ఆమె రుచి చూపించారు. 2017లో మోడీ ఇజ్రాయిల్ పర్యటనలో ఆయన వెంటనే ఉన్నారు. ఈ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతులమీదుగా ఉంటుంది. ప్రవాస భారతీయులు, భారతీయ మూలాలున్న వ్యక్తులు, సంస్థలు, ఎన్‌ఆర్‌ఐలు, లేదా పిఐఒలు స్థాపించిన సంస్థలను నడుపుతున్న వారికి వారుచేసిన కృషికిగాను ఈ పురస్కారాలు అందిస్తారని విదేశాంగశాఖ వెల్లడించింది.



# భారీ బందోబస్తు మధ్య అంజలిసింగ్ అంత్యక్రియలు

ఢిల్లీనగరంలో ముందురోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన 20 ఏళ్ల యువతి అంజలికి భారీ ఎత్తున జనసమూహం ర్యాలీగా రాగా భారీ బందోబస్తుమధ్య అంత్యక్రియలను ముగించారు. ఢిల్లీలో ఐదుగురు యువకులున్న కారు అమెను ఢీకొట్టి ఈడ్చుకెళ్లడంతో ఆమె తీవ్రగాయాలపాలయి మృతిచెందిన సంగతి తెలిసిందే. అంజలికి న్యాయం చేయాలి అంటూ ప్లకార్డులుచేతబూనిని వందలాదిమంది యువకులు, ప్రజలు మహిళలు యువతి మృతదేహంతో పాటు ర్యాలీగా శ్మశానవాటికవరకూ నడిచారు. నిందితులను ఉరితీయాలని వారు నినాదాలుచేసారు. అంజలిసింగ్‌ను కొత్త సంవత్సరం తెలవారుతున్న సమయంలోనే తన స్కూటీపై ఇంటికి వస్తుండగా ఒక కారు ఢీకొని ఆమెను 12 కిలోమీటర్లదూరం ఈడ్చుకెళ్లి పోయింది ఆ తర్వాత ఆమె మృతదేహం ఖంజా వాలాలో పడేసారు. ఈ ప్రమాదానికి బాధ్యులుగా ఉన్న ఐదుగురిని అదుపులోనికి తీసుకున్నారు. మూడు రోజులపాటు పోలీసు కస్టడీలో వారిని విచారణచేయనున్నారు. కాగా పోస్టుమార్టం తర్వాత అంజలి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. మౌలానా ఆజాద్ వైద్య కళాశాలలో అంజలి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. షాక్‌కారణంగా మెదడులో రక్తం గడ్డకట్టింది. తలకు బలమైన గాయం అయి రక్తంకూడా గడ్డకట్టినట్లు గుర్తించారు. వెన్నెముక, కిందిబాగంలోని అవయవాలు పూర్తిగా దెబ్బ తినడంతో అంజలిసింగ్‌మృతిచెందినట్లు వైద్యులు ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే ఆమెపై ఎటువంటి లైంగిక దాడి జరగలేదని గుర్తించారు. అంత్యక్రియలసందర్భంగా అవాంఛిత సంఘటనలు లేకుండా బందోబస్తు ఏర్పాటుచేసారు.

## చిన్నదేశాలను హడలెత్తిస్తున్న మహమ్మారి కరోనా

## 66.57 కోట్లకు వైరస్‌కేసులు..67 లక్షల మంది మృతి

**జెనీవా, జనవరి 3:** ప్రపంచదేశాలను మహమ్మారి కరోనా ఇప్పటికీ హడలెత్తిస్తోంది. రోజురోజుకూ కొత్తకేసులతో చిన్నదేశాలయితే మరీ సతమతం అవుతున్నాయి. మంగళవారంనాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 66.57 కోట్లమందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 67 లక్షలమంది చనిపోయారు. మరో 41,653 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 63.77 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.12కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో బాధపడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.31 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.82 లక్షలమందిచనిపోయారు. మరో 7517 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 23.75 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.14 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.15 కోట్లమందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.79 లక్షలమంది చనిపోయారు. మరో 9745 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.39 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతూనే ఉన్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.76 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.13 లక్షలమందిచనిపోయారు. మరో 13,067 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.22 కోట్లమంది ఇప్పటికీ మహమ్మారితో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.70 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.42 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.45 కోట్లకుపైగా నమోదుకాగా మరో 11.18లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు



# 'నా అన్నను ఎవరూ కొనలేరు' ప్రియాంక గాంధీ

న్యూఢిల్లీ, జనవరి 3: తన సోదరుడు రాహుల్ గాంధీ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రయత్నిస్తోందని అయినా తను వెనుకడుగు వేయడం లేదని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం భారత్ జోడో యాత్ర ఢిల్లీ నుంచి ఉత్తరప్రదేశ్‌లోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా రాహుల్‌కు స్వాగతం పలికిన ప్రియాంక గాంధీ, ఈ సందర్భంగా మాట్లాడుతూ రాహుల్ ప్రతిష్టతను దెబ్బతీసేందుకు కేంద్రప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా రాహుల్ ఎక్కడా వెనక్కి తగ్గలేదన్నారు. అదానీ, అంబానీలు రాహుల్ గాంధీని తప్ప అందరిని కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. పిఎస్‌యులు, మీడియాను కూడా కొనుగోలు చేశారని, కానీ నా సోదరుడిని కొనుగోలు చేయలేకపోయారని అన్నారు. రాహుల్‌ను చూసి తాను గర్వపడుతున్నానని చెప్పారు. రాహుల్ సత్య మార్గాన్ని అనుసరిస్తున్నందుకు ఆనందంగా ఉందని ఈ యాత్రలో పాల్గొనే వారు దేశంలోని అన్ని ప్రాంతాలకు ఐక్యత, ప్రేమ, గౌరవం వంటి సందేశాలను తీసుకువెళ్లాలన్నారు. తొమ్మిది రోజుల విరామం తర్వాత మంగళవారం ప్రారంభమైన భారత్ జోడో యాత్ర ఢిల్లీ నుంచి యూపిలో ప్రవేశించింది. మరో మూడు రోజుల పాటు యుపిలో ఈ యాత్ర కొనసాగనుంది. జనవరి 6న హర్యానాలో ప్రవేశిస్తుంది. జనవరి 11 నుంచి 20 వరకు పంజాబ్‌లో కొనసాగనుంది. జనవరి 19న హిమాచల్ ప్రదేశ్‌లో ఒక రోజు ఉండే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో యాత్ర మార్గం పంజాబ్‌తో పంచుకునే సరిహద్దుల్లో హిమాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల గుండా వెళ్లే అవకాశాలు ఉన్నాయని ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.



# రాహుల్ గాంధీకి అయోధ్య రామజన్మ భూమి ప్రధాన పూజారి లేఖ

**న్యూఢిల్లీ, జనవరి 3:** భారత్ జోడో యాత్రలో బిజీగా ఉన్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి అయోధ్య రామజన్మభూమి ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ లేఖ రాశారు. రాముడి ఆశీస్సులు రాహుల్‌కు లభించాలన్నారు. దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు రాహుల్ చేపట్టిన యాత్ర ఉద్దేశం ఫలవంతం కావాలని ఆకాంక్షించారు. మీరు ప్రజల సుఖం, సంతోషం కోసం ఉత్తమమైన లక్ష్యం దిశగా పనిచేస్తున్నారు. మీకు రాముడి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను అని తన సందేశంలో సత్యేంద్ర దాస్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అయోధ్య జిల్లా ప్రతినిది సునీల్ కృష్ణ గౌతం మాట్లాడుతూ సత్యేంద్ర దాస్ ఈ యాత్రలో పాల్గొనాలనుకున్నారు. ఆయన ఆరోగ్యం సహకరించకపోవడంతో రావడం లేదు. ఆయన నైతిక మద్దతును లేఖ ద్వారా వెల్లడించారు అని పేర్కొన్నారు. దాదాపు తొమ్మిది రోజుల విరామం తర్వాత భాత్ జోడో యాత్ర ఢిల్లీలో మంగళవారం పునఃప్రారంభమైంది. ఇప్పటికే ఈ యాత్ర 110 రోజుల్లో దేశవ్యాప్తంగా 3,000కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. సెప్టెంబరు 7వ తేదీన కన్యాకుమారీలో మొదలైన యాత్ర తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, హరియాణలను దాటింది. జనవరి 26 శ్రీనగర్‌లో ఈ యాత్ర ముగియనుంది.

# ఢిల్లీ మద్యం కేసులో నిందితులకు బెయిల్

**న్యూఢిల్లీ, జనవరి 3:** ఢిల్లీ మద్యం కేసులో నిందితులైన ఎక్సైజ్ శాఖ మాజీ అధికారులు కుల్దీప్‌సింగ్, నరేందర్‌సింగ్‌తో పాటు ముత్తా గౌతమ్, అరుణ్ పిళ్లై, వ్యాపారవేత్త సమీర్ మహేంద్రులకు బెయిల్ మంజూరైంది. సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై విచారణ సందర్భంగా రౌస్ అవెన్యూ కోర్టు వారికి మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఒక్కొక్కరికి రూ.50వేల పూచీకత్తుపై బెయిల్ ఇచ్చింది. అనంతరం తదుపరి విచారణను జనవరి 24కి వాయిదా వేసింది. మరోవైపు నిందితుల రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై సిబిఐకి న్యాయస్థానం నోటీసు ఇచ్చింది. ఇప్పటికే మరో ఇద్దరు నిందితులు విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లికి సిబిఐ నమోదు చేసిన కేసులో ట్రయల్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. నవంబరు 25న 10వేల పేజీలతో ఏడుగురిని నిందితులుగా పేర్కొంటూ తొలి ఛార్జిషీట్‌ను సిబిఐ దాఖలు చేసింది.

# తల్లులు చేసిన నేరానికి పిల్లలకూ జైలు శిక్ష!

## మొరాదాబాద్ జైలులో పిల్లల సంక్షేమంపై ఫోకస్

**లక్నో, జనవరి3:** ఉత్తరప్రదేశ్‌లో అమానుష ఘటన చోటుచేసుకుంది. మొరాదాబాద్ జిల్లా జైలులో మొత్తం 3849 మంది ఖైదీలు ఉండగా, జైలులో ఉండే ఖైదీల సామర్థ్యం 717 మంది మాత్రమే. మొరాదాబాద్ జిల్లా జైలులో మొత్తం 2032 మంది ఖైదీలు ఉన్నారు. వారిలో 1970 మంది పురుష ఖైదీలు, 62 మంది మహిళా ఖైదీలు ఉన్నారు. వీరిలో 15 మంది మహిళా ఖైదీల పిల్లలు తమ తల్లులతో నివసిస్తున్నారు. వారి చదువు, సంరక్షణ బాధ్యతలను జైలు యంత్రాంగం చేసుకుంటోంది. ఈ 15 మంది పిల్లలు అమాయకులు అయినప్పటికీ వారి తల్లి చేసిన నేరాలకు శిక్షను అనుభవించవలసి వస్తుంది. ఇక్కడ జైలు పరిపాలనా విభాగం అధికారులు ఈ పిల్లల సంరక్షణ, పోషణల బాధ్యతలను చూసుకుంటున్నారు. జైలు మాన్యువల్ ప్రకారం 6 సంవత్సరాల లోపు పిల్లలను తల్లి తన వద్ద ఉంచుకోవచ్చు. ఈ క్రమంలో 1 నుంచి 6 ఏళ్లలోపు 15 మంది పిల్లలు తల్లులతో కలిసి జైలు ఉంటున్నారు. శీతాకాలపు బట్టలు, ఆహారం, పానీయాల కోసం జైలు పరిపాలనా ప్రత్యేక ఏర్పాటు చేస్తోంది. నలుగురు మహిళలు జైలు వచ్చేనాటికి గర్భవతులు. వారు జైలులోనే బిడ్డలకు జన్మనిచ్చారు. పిల్లలకు ప్రాథమిక విద్యకోసం జైలు అధికారులు ఒక మహిళను నియమించారు. ఆమె నిత్యం ఇక్కడికి వచ్చి పిల్లలకు బోధిస్తారు. అంతేగాక 18 నుంచి 21 ఏళ్లలోపు బాల ఖైదీలకు బోధించేందుకు ప్రాథమిక విద్యాశాఖకు చెందిన పురుష ఉపాధ్యాయులు కూడా వచ్చి బోధిస్తారు. జైలులోకి ఎలాంటి వైరస్‌లు ప్రవేశించకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## రాజస్థాన్‌లో పట్టాలు తప్పిన రైలు - 26మందికి గాయాలు

**జైపూర్, జనవరి 3:** రాజస్థాన్‌లో ఓ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పడంతో 26మంది గాయపడ్డారు. వారిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పాలీ ప్రాంతంలో బాంద్రా నుంచి జోధ్‌పూర్ వెళ్తున్న సూర్యనగరి ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. దాంతో, 13 బోగీలు పక్కకు జరగ్గా, మూడు బోగీలు బోల్తా పడ్డాయి. ప్రమాద సమయంలో చాలామంది ప్రయాణికులు నిద్రలో ఉన్నట్లు తెలుస్తోంది. రైలులో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన 150మంది సౌట్లు ఉన్నారు. ఈ ఘటనతో ఆ మార్గంలో వెళ్లే నాలుగు ప్యాసెంజర్ రైళ్లను రద్దు చేయగా, ఒకదానిని దారిమళ్లించారు.



# రష్యా సైనికులపై ఉక్రెయిన్ రాకెట్లతో దాడి

## హతమైన 400 మంది, మరో 300 మందికి గాయాలు

**కీవ్, జనవరి3:** ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ప్రత్యర్థి దాడిలో పెద్ద ఎత్తున ప్రాణనష్టాన్ని చవిచూసింది. తూర్పు డొనెట్స్క్ ప్రాంతంలో రష్యా సైనికులు బసచేసిన శిబిరంపై జెలెన్‌స్కీ సేన అమెరికా తయారీ హిమార్స్ రాకెట్లతో విరుచుకుపడింది. ఈ ఘటనలో 400 మంది రష్యా సైనికులు హతమయ్యారని, మరో 300 మంది గాయపడ్డారని ఉక్రెయిన్ ప్రకటించింది. వీరంతా డొనెట్స్క్ ప్రాంతంలోని మకివ్కాలో ఒక వృత్తి విద్యా పాఠశాలలో బసచేసి ఉండగా దాడి జరిగింది. తమకు నష్టం జరిగిన మాట వాస్తవమేనని, మృతిచెందింది 63 మంది అని రష్యా రక్షణ శాఖ సైతం అంగీకరించింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రష్యా అధ్యక్షుడు పుతిన్ జాతిని ఉద్దేశించి ప్రసంగించిన కొద్ది సేపటి తర్వాత ఈ దాడి జరిగినట్లు సమాచారం. రష్యా వైపు ఎంతమంది చనిపోయారన్న దానిపై స్వతంత్ర సంస్థల నుంచి ధృవీకరణ లేదు. లక్ష్యాలను అత్యంత ఖచ్చితత్వంతో తాకడంలో హిమార్స్ రాకెట్లకుతిరుగులేదు. వీటి సాయంతో జెలెన్‌స్కీ సేన కొంతకాలంగా రష్యా స్థావరాలపై విరుచుకుపడుతోంది. మకివ్కాలో రష్యా సైనికులు బస చేసిన స్థావరం పక్కనే భారీ మందుగుండు నిలువ కేంద్రం ఉందని కొన్ని వర్గాలు పేర్కొన్నాయి. ఉక్రెయిన్ రాకెట్ దాడి వల్ల అది విస్ఫోటం చెందిందని వివరించాయి. ఉక్రెయిన్‌పై మరోసారి డ్రోన్లతో రష్యా దాడికి దిగింది.

కీవ్ దిశగా దాదాపు 40 డ్రోన్లు దూసుకొచ్చాయని నగర మేయర్ విటాలీ తెలిపారు. వాటన్నింటినీ తమ సైనిక దళాలు కూల్చేశాయని పేర్కొన్నారు. కీవ్‌లో ఒకచోట జరిగిన పేలుళ్ల వల్ల ఇంధన మౌలిక వసతులు దెబ్బతిన్నాయని చెప్పారు. ఇవి డ్రోన్ల కారణంగా జరిగాయా లేక శతఘ్ని గుళ్ల వల్ల చోటుచేసుకున్నాయా అన్నది వెల్లడి కాలేదు. ఈ పేలుళ్ల కారణంగా ఓ యువకుడు గాయపడ్డాడని విటాలీ తెలిపారు.

# పాక్‌లో విద్యుత్ ఆదాకు మార్కెట్ల మూసివేత!



**ఇస్లామాబాద్, జనవరి 3:** పాకిస్థాన్‌లో తీవ్రమైన విద్యుత్‌కొరత ఏర్పడుతుండటంతో అన్ని మార్కెట్లు, షాపింగ్‌మాల్స్‌ను రాత్రి 8.30 గంటలకల్లా మూసివేయాలని ఉత్తర్వులు జారీచేసింది. కొత్త ఇంధన సంరక్షణ కార్యాచరణకింద రక్షణమంత్రి మంగళవారం ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. దేశం ప్రస్తుతం ఆర్థికసంక్షోభం ఎదుర్కొంటున్నదని, అన్నిరంగాల్లోను పొదుపు అవసరమని భావించిన ప్రభుత్వం ఇంధన వ్యయాన్ని అదుపుచేసేందుకు ముందు ఇంధన సంరక్షణను పాటిస్తోంది. ఇందులోభాగంగానే రాత్రిపూట 8.30 గంటలు దాటితే మొత్తం విద్యుత్, ఇతర ఇంధన వనరులను నిలిపివేయాలని ఆదేశించింది. అంతేకాకుండా భారీ ఎత్తున ఇందన వనరులు విదేశాలనుంచి దిగుమతులను కూడా తగ్గించేందుకు యోచిస్తోంది. దేశ విదేశీ కరెన్సీ ఖజానా రానురాను మరింత కుచించుకుపోతోంది. దిగుమతులకు చెల్లింపులు చేసేందుకు డాలర్లు తగ్గుతున్నాయి. ఐఎంఎఫ్ ఆర్థికసాయం మరింత జాప్యం జరిగే అవకాశం ఉన్నందున ఇంధన వనరుల సంరక్షణకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తోంది. ఈ ఆదా చర్యలను కేబినెట్ ఆమోదించిందని, దీనివల్ల నగదు ఎదుర్కొంటునన దేశంలో 62 బిలియన్ పాకిస్తానీ రూపాయలు ఆదా అవుతాయని అంటే డాలర్లలో 273.4 మిలియన్ డాలర్లు పొదుపుచేసినట్లవుతుందని రక్షణమంత్రి క్వాజా ఆసిఫ్ వెల్లడించారు. అలాగే తక్షణమే రాత్రి పది గంటలకల్లా అన్ని వెడ్డింగ్ హాల్స్, కళ్యాణ మండపాలను కూడా మూసివేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ఆదేశాలు తక్షణమే అమలులోకి వస్తాయన్నారు. కొందరు మార్కెట్‌ప్రతినిదులు సుదీర్ఘకాలం పాటు తెరిచి లావాదేవీలు నిర్వహిస్తున్నారని, అయితే ప్రభుత్వం వీటన్నింటినీ ముందునే ఏకకాలంలోమూసివేయాలని నిర్ణయించిందన్నారు ప్రధాని షెబాజ్ షరీఫ్ అన్ని ప్రభుత్వశాఖలు కూడా విద్యుత్ వినియోగాన్ని 30శాతం తగ్గించుకోవాలని ఆదేశించారని మంత్రి ఖ్వాజా ఆసిఫ్ తెలిపారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 134


## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,78,956

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 134కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,78,956 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,45,667మంది కోలుకోగా 2582 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,707కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,687కి చేరగా,79,88,111మంది వరకు కోలుకున్నారు. 1,48,417మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,566కి చేరింది.అందులో 67,55,573మంది కోలుకున్నారు. 71,558మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,091 చేరింది.అందులో 40,31,488మంది కోలుకున్నారు. 40,308మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,456కి చేరింది. అందులో 35,56.318 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## సరిహద్దులను మరింత పటిష్టంచేస్తున్న బిఎస్‌ఎఫ్

## గుజరాత్‌లో సర్‌క్రీక్, హరామి సరిహద్దుల్లో బంకర్ల ఏర్పాటు

**న్యూఢిల్లీ, జనవరి 3:** సరిహద్దులను పరిరక్షిస్తున్న బిఎస్‌ఎఫ్ దేశంలోని అన్ని సరిహద్దుల్లోను ఔట్‌పోస్టులను మరింతగా పెంచుతోంది. మొట్టమొదటిసారిగా బిఎస్‌ఎఫ్ గుజరాత్‌లోని భుజ్ సెక్టార్‌లోని పాకిస్థాన్ సరిహద్దు వెంబడి బంకర్లను నిర్మిస్తోంది. సర్‌క్రీక్, హరామి నల్లా ప్రాంతంలో మరింతగా శాశ్వత చెక్‌పోస్టులను నిర్మించేందుకు గుజరాత్ రాష్ట్ర బిఎస్‌ఎఫ్ విభాగంనిర్ణయించింది. ఇండోపాకిస్థాన్‌లమధ్య 826 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. రాజస్థాన్‌లోని బార్మర్‌నుంచి గుజరాత్‌లోని కచ్, అండ్‌క్రీక్ ప్రాంతంలోని రణ్‌వరకూ ఈ సరిహద్దు ఉంది. ఈ సరిహద్దులో 85 కిలోమీటర్లు కోస్తాప్రాంతం కూడా ఉంది. అంతేకాకుండా 2022 సంవత్సరంలో భారీ ఎత్తున ఇక్కడే పలువురినిఅదుపులోకి తీసుకోవడం, డ్రగ్స్‌ను స్వాదీనంచేసుకోవడంకూడా జరిగింది. కాశ్మీర్, సియాచెన్‌లతోపాటే సర్‌క్రీక్ ప్రాంతం కూడా 1947నుంచి సరిహద్దులు ఏర్పడకుండా అస్పష్టంగా ఉంది. దీనివల్లనే పాకిస్థాన్‌లోని సింధ్ వైపున, గుజరాత్‌రాష్ట్రం వైపున సరిహద్దులు మార్కింగ్‌చేయాలని వివాదం కూడా నడుస్తోంది. రెండుదేశాలమధ్య 98 కిలోమీటర్ల పొడవున ఉన్న ఇరుకైన నది రణ్,కచ్‌ప్రాంతంమీదుగా అరేబియా సముద్రంలోకలుస్తుంది. ఈ ప్రాంతం అత్యంత శీతలప్రాంతంగా నిలుసప్తుంది. ఈ పొదలు విషపూరితమైన పాములు, తేళ్లకు నిలయంగా ఉంటుంది. 1967 యుద్ధంలో రెండుదేశాల సైన్యం ఈ ప్రాంతంలో ఘర్షణకు దిగాయి. ఈ సరిహద్దును బిఎస్‌ఎఫ్ పర్యవేక్షిస్తోంది. 2022లో బిఎస్‌ఎఫ్ సిబ్బంది 22 మంది పాకిస్థానీ మత్స్యకారులను అరెస్టుచేసి 79 పాకిస్థానీ చేపలపడవలను కూడా స్వాధీనంచేసుకుంది.



అలాగే 250 కోట్లవిలువైన 50 ప్యాకెట్ల గంజాయి, 61 ప్యాకెట్ల నల్లమందు 2.49 కోట్లవిలువైన ఉత్పత్తులను స్వాధీనంచేసుకున్నారు. బార్మర్‌సెక్టార్‌లోకూడా 14 ప్యాకెట్ల హెరాయిన్ 70 కోట్ల విలువైన మత్తు పదార్థాలను స్వాధీనంచేసుకున్నారు. స్మగ్లర్లనుంచి 12.05 లక్షలసొమ్మును కూడా రికవరీచేసుకున్నారు.సరిహద్దుల్లో అక్రమ కార్యకలాపాలకింద 22 మంది భారతీయులు, నలుగురు పాకిస్థానీలు, ఇద్దరు బంగ్లాదేశీయులు, ఇద్దరు కెనడా దేశస్తులు, ఒక రోహింగ్యాను కూడా ఈప్రాంతంలో అరెస్టులుచేసారు. గుజరాత్ బిఎస్‌ఎఫ్ 2021:22 సంవత్సరంలో అశ్విని ట్రోఫీని అందుకుంది. సేఉమారు 350 మంది మహిళాప్రహారీలు కూడా బిఎస్‌ఎఫ్ గుజరాత్‌లో పనిచేస్తున్నారు.

# మహిళా హక్కుల సాధన ద్వారానే మానవ హక్కుల సాధన సంపూర్ణం

## సావిత్రిబాయి పూలే చారిత్రక కృషిని స్మరించుకున్న ముఖ్యమంత్రి కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 3:** మహిళా హక్కులను సాధించడం ద్వారానే మానవ హక్కుల సాధన సంపూర్ణమవుతుందనే విశ్వాసంతో తన జీవితకాలం పోరాడుతూ, ఆ దిశగా భావజ్వాల వ్యాప్తి కొనసాగించిన సామాజిక చైతన్యమూర్తి సావిత్రీబాయి పూలే అని బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు,సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా భారత జాతికి ఆ మహనీయురాలు అందించిన సామాజిక సమానత్వ జ్ఞానాన్ని,చారిత్రక కృషిని స్మరించుకున్నారు. కుల,లింగ వివక్షలతో కూడిన విలువలు,మూఢ విశ్వాసాలతో కునారిల్లుతున్న నాటి సమాజాన్ని, సమ సమాజం దిశగా నడిపించేందుకు సావిత్రిబాయి పూతే తన జీవితాన్ని ధారపోసిందని సిఎం అన్నారు. ఈ క్రమంలో భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహం మహోన్నతమైందని,నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సిఎం పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలు, మహిళల సమాన హక్కుల సాధన కోసం తాను ఎంచుకున్న మార్గంలో ఎన్నో ఛీత్కరింపులు అవమానాలు ఎదురైనా, మొక్కవోని దీక్షతో ప్రతిఘటిస్తూ సావిత్రిబాయి ముందుకు సాగారని,విద్వేషాలకు వ్యతిరేకంగా తన ఆశయాల సాధన కోసం దృఢ చిత్తంతో మహా సంకల్పంతో సావిత్రిబాయి పోరాడారని సిఎం కీర్తించారు. సంఘ సంస్కర్తగా,రచయిత్రిగా సామాజిక సంస్కరణలపై నడుం బిగించిన బహుముఖ ప్రజ్ఞాశాలిగా దేశాభ్యున్నతికి సావిత్రీబాయి అందించిన స్ఫూర్తిని నేటి తరం కొనసాగించాలన్నారు. మహిళల సమాన హక్కుల సాధన కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషి మరువలేనిదని ఆయన మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేశాభివృద్ధికి సావిత్రిబాయి అందించిన దేశ ప్రగతి,సామాజిక అభివృద్ధికి సావిత్రిబాయి ఆలోచనలు ఆచరణ యోగ్యమైనవి అని తెలిపారు. నవ సమాజ నిర్మాణానికి పూలే చేసిన సేవలు చిరస్మరణీయం అని కెసిఆర్ కొనియాడారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తిని తెలంగాణ ప్రభుత్వం కొనసాగిస్తుందని,మహిళల సమాన హక్కుల కోసం కృషి చేస్తున్నదని సిఎం తెలిపారు. ఈ దిశగా అనేక కార్యక్రమాలను సంక్షేమ పథకాలను అమలు చేస్తూ,మహిళా సాధికారతను సాధించడంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని సిఎం తెలిపారు.

# ఆర్ఎస్‌పి ఐఫోన్ హ్యాకింగ్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలి

## బిఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధుల డిమాండ్

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ ఐఫోన్ హ్యాకింగ్ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆపార్టీ అధికార ప్రతినిధులు వెంకటేష్‌చౌహాన్, సాంబశివగౌడ్,అరుణ క్విన్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం బిఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఒక ఐఏఎస్ అధికారిగా పనిచేసిన ప్రవీణ్‌కుమార్ ఫోన్‌ను ట్యాంపరింగ్ చేయడం బాధాకరమన్నారు. గతంలో గవర్నర్ తమిళిసై సైతం తన ఫోన్ హ్యాకింగ్ గురవుతుందనే ఆందోళన వ్యక్తం చేశారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తున్నందుకే ఆర్ఎస్‌పికి భయపడి ఆయన ఫోన్‌ను హ్యాక్ చేస్తుందన్నారు. ఫోన్ హ్యాక్ వెనుక కేంద్ర ప్రభుత్వం ఉందా ? లేక రాష్ట్ర ప్రభుత్వం ఉందా ? అనేది తేల్చాలని డిమాండ్ చేశారు. లిక్కర్ స్కాంలో కెసిఆర్ కూతురు లేనప్పుడు ఫోన్ ఎందుకు పగులగొట్టారో సమాధానం చెప్పాలన్నారు. గోప్యంగా ఉంచాల్సిన సమాచారాన్ని దొంగిలించే కుట్రలు జరుగుతున్నాయని ఎన్నికలు దగ్గర పడ్డప్పుడే ఉద్యోగాల నోటిఫికేషన్లు గుర్తుకువస్తున్నాయని ఆరోపించారు. ప్రజాసమస్యలపై బిఎస్పీ పోరాటం కొనసాగుతుందని వారు పేర్కొన్నారు.

### ఆర్టీసి బస్సుల ట్రాఫిక్ ఉల్లంఘనలపై

# నేటి నుంచి స్పెషల్ డ్రైవ్

## రోడ్డు ప్రమాద మృతుల్లో 13 శాతం వాటా బస్సులదే

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** జంట నగరాలలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడుతున్న ఆర్టీసీ ఐ స్సులను కట్టడి చేసేందుకు బుధవారం నుంచి ట్రాఫిక్ పోలీ సులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు. ఈ మేరకు సిటీ ట్రాఫిక్ ఇంఛార్జి చీఫ్ ఏ.ఆర్ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల ఒకటవ తేదీన బోయిన్‌పల్లిలో ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరు దంపతులు మరణించిన ఘటన సంచలనం రేప డంతో నగరంలో ఆర్టీసీ బస్సుల ట్రాఫిక్ ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవా లని ఆయా ప్రాంతాల ప్రజల నుంచి పోలీసులకు విజ్ఞప్తులు రావడం పెరిగింది. బోయిన్‌పల్లిలో జరిగిన ఘటనలో ఇద్దరు మరణించడానికి ఆ ర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్య ం కారణమని తేలడంతో అక్కడ ఉద్రిక్తలు నెలకొనగా పోలీసులు వెంటనే రంగంలో దిగి పరిస్థితులను చక్కదిద్దారు. దీంతో ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన సిటీ పోలీసు విభాగం జంట నగరాలలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, ఇందులో ఆర్టీసీ బస్సుల కారణంగా చో టుచేసుకుంటున్న ఘటనలను పరిశీలించింది. ఈ నేపథ్యం లో నగరంలో గత ఏడాది ట్రాఫిక్ ఉల్లంఘనల కు పాల్పడినందుకు 3909 ఆర్టీసీ బస్సులకు ట్రాఫిక్ పోలీసు విభాగం చలాన్లు జారీ చేసింది. ఇందులో అత్యధికం సిగ్న ల్ జంపింగ్, ఓవర్ స్పీడింగ్, ప్రమాదకర డ్రైవింగ్,, రాంగ్ సైడ్ డ్రైవింగ్, అనధికార పార్కింగ్‌కు సంబంధించినవి ఎక్కువగా వున్నాయి. ఇదే సమయంలో గత ఏడాది నగరంలో ఆర్టీసీ బస్సుల వల్ల జరిగిన రోడ్డు ప్రమాదాలలో 41 మంది మరణించారు. ఇందులో 21 మంది పాదచారులున్నారు. నగరంలో రోడ్డు ప్రమాదాలలో మరణి ంచిన వారిలో ఆర్టీసీ బస్సుల కారణంగా 13 శాతం మృతులున్నారు.

ఆర్టీసీ బస్సు డ్రైవర్లకు ట్రాఫిక్ విషయంలో క్రమశిక్షణ వుండేలా చేసేందుకు, వారు నిబంధనలు పాటించేలా చూసేందుకు గత ఏడాది ట్రాఫిక్ పోలీసులు ఆర్టీసీ డిపోలలో 82 చైతన్య కార్యక్రమా లను నిర్వహించారు. ఇందులో 4303 మంది ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు. ప్రమాదాల నివారణకు ఆర్టీసీ సీనియర్ అధికారు లతో కలిసి ట్రాఫిక్ పోలీసు అధికారులు అనేకమార్లు సమావేశాలు కూడా నిర్వహించారు.అయినప్పటికీ ఆర్టీసీ బస్సుల వల్ల జరుగుతున్న ప్రమాదాలు, ఆర్టీసీ బస్సుల ట్రాఫిక్ ఉల్లంఘ నలు ఆగక పోవడంతో బుధవారం నుంచి నగర వ్యాప్తంగా ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించేం దుకు నిర్ణయించారు. కేవలం రహదారి భద్రతకోసం, పాదచారుల భద్రత కోసమే ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు ట్రాఫిక్ ఇంఛార్జి చీఫ్ ఏ.ఆర్ శ్రీనివాస్ తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన సిడిపిఒ పరీక్ష

## 23 పోస్టులకు 19,812 మంది దరఖాస్తు

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మహిళా, శిశు సంక్షేమ శాఖలో ఉన్న సీడీపీవో పోస్టుల భర్తీ కోసం మంగళవారం జరిగిన ఆన్‌లైన్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ప్రకటించింది. ఉదయం జరిగిన పేపర్-1కి 56.90 శాతం మంది అభ్యర్థులు హాజరు కాగా.. మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 58.04 శాతం మంది హాజరైనట్టు కమిషన్ అధికారులున ప్రకటించారు. పరీక్షను రాష్ట్ర వ్యాప్తంగా 17 జిల్లాల్లో 75 కేంద్రాల్లో నిర్వహించారు. పేపర్-1ను ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు.. పేపర్-2ను మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖలోని 23 సీడీపీవో పోస్టుల కోసం కమిషన్ సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ నంబర్ 13-2022ను జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ పరీక్షకోసం 19,812 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 16,763 మంది హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని కమిషన్ అధికారులు ప్రకటించారు. పరీక్షల కోసం కమిషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ నుంచి పరీక్షల నిర్వహణను టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డితోపాటు కమిషన్ సభ్యులు పరిశీలించారు. పరీక్షల నిర్వహణ కోసం 20 మంది క్లస్టర్ మేనేజర్లను అలాగే 90 మంది ఐటీ మేనేజర్లను నియమించి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్టు కమిషన్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

# సంక్షేమ పథకాల అమలులో రోల్‌మోడల్‌గా తెలంగాణ

- ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

**మర్రిగూడ, జనవరి 3 ప్రభాతవార్త :** రాష్ట్రం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో దేశానికి రోల్ మోడల్‌గా ఉందని, ఇతర రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేరు మార్చి రాష్ట్ర ప్రభుత్వాన్ని అనుసరిస్తూ అమలు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్లు, వైద్య సిబ్బందిని కోరారు. నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రంలో రూ. 5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని మంగళవారం ఆయన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో మౌళిక వసతుల కల్పనతో పాటు డాక్టర్లను వైద్య సిబ్బందిని నియమించి బలోపేతం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు 2022, డిసెంబర్ 31న రాష్ట్ర వ్యాప్తంగా 950 మంది డాక్టర్లను కొత్తగా నియమించినట్లు తెలిపారు. అందులో నల్లగొండ జిల్లాలో వివిధ ఆసుపత్రుల్లో 42 మంది కొత్త డాక్టర్లను నియమించినట్లు, మర్రిగూడ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎనిమిది మంది డాక్టర్లను నియామకం చేసినట్లు తెలిపారు. వీరంతా జనవరి 1వ తేదీన విధుల్లో చేరినట్లు ఆయన వెల్లడించారు. డాక్టర్లను నియమించి సదుపాయాలు కల్పించి ఆసుపత్రిని ప్రారంభించినట్లు తెలిపారు. కేటరాక్ పరీక్షలు కూడా ఆసుపత్రిలో నిర్వహిస్తారని ఆయన అన్నారు. కొత్తగా జనవరి 1న విధుల్లో చేరిన 8 మంది డాక్టర్లను సభాముఖంగా మంత్రి పరిచయం చేశారు. నల్లగొండ జిల్లాలో 59 శాతం ప్రభుత ్వ ఆసుపత్రులలో, 41 శాతం ప్రైవేట్ ఆసుపత్రుల్లో డెలివరీలు జరుగుతున్నాయని, రాష్ట్రంలో సరాసరి 66 శాతం ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖను ఆదేశించారు. జిల్లాలో 60 శాతం సిజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నట్లు, సిజేరియన్‌లుఎ



తగ్గించి సాధారణ ప్రసవాలు చేసేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. సిజేరియన్‌ల వలన తల్లీ, బిడ్డల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని, ఇన్‌ఫెక్షన్లు, రక్తస్రావం, ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు.

# శాంతి స్థాపనలో భాగస్వాములు కావాలి



## యాదాద్రి భువనగిరి జిల్లా మహాదేవపూర్‌లో బ్రహ్మకుమారి సైలెన్స్ రిట్రీట్ సెంటర్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

**బీబీనగర్, జనవరి 3, ప్రభాతవార్త :** ప్రపంచ శాంతిస్థాపంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహదేవ్‌పూర్‌లో భాగ్యవిధాతభవన్‌లోని బ్రహ్మకుమారి సైలెన్స్ రిట్రీట్ సెంటర్‌ను రాజస్థాన్ మౌంటబు నుండి వర్చువల్ విధానంలో రాష్ట్రపతి ప్రారంభించారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఉద్ఘాటన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం భారత ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తున్నదన్నారు. ప్రజల్లో ఆధ్యాత్మిక భావన జాగృతి అవుతుందని పేర్కొన్నారు. కరోనా నేపథ్యంలో ప్రపంచ దేశాలకు భారతదేశం ఆదర్శంగా నిలించిందన్నారు. మానసిక ప్రశాంతతకు కేరాఫ్‌గా బ్రహ్మకుమారి నిలయం కేంద్రాలు నిలుస్తున్నాయని అన్నారు. బ్రహ్మకుమారి సైలెన్స్ రిట్రీట్ కేంద్రాలు మానసిక ప్రశాంతతను పెంపొందించడమే కాకుండా మనుషుల్లో ఆధ్యాత్మిక భావాలను పెంపొందిస్తున్నాయని తెలిపారు. ప్రపంచస్థాయిలో పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మాట్లాడుతూ బ్రహ్మకుమారి సంస్థలు ప్రజల్లో శాంతి కలిగించే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. నిశబ్దం అనేది ఒక పవర్‌ఫుల్ ఆయుధమని అన్నారు. రిట్రీట్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన దృశ్యాలను తాను తిలకించానని ఒకచోట పులి, ఆవు బొమ్మలను ఏర్పాటుచేసి అవి నీళ్ల తాగే దృశ్యం తననెంతో ఆకట్టుకుందని, మనుషుల్లో ఒక మంచి భావన కలిగించేందుకు ఏర్పాటు చేసిన ఆ దృశ్యం ద్వారా శాంతి సందేశాన్ని అందించడం అభినందనీయం అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా, బ్రహ్మకుమారీస్ ప్రధాన చీఫ్ అడ్మినిస్ట్రేషన్ దాది రథన్ మోహిని, జైంట్ అడ్మినిస్ట్రేషన్ సంతోష్ దీదీ, ఢిల్లీ ఓంశాంతి రిట్రీట్ సెంటర్ డైరెక్టర్ ఆశ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ఎం.వి భూపాల్‌రెడ్డి, డిసిపి నారాయణరెడ్డి, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జడ్పీటిసి గోలి ప్రణితా పింగల్‌రెడ్డి, ఎంపిటిసి బీమ్లా నాయక్, సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, ఎన్సిబిసి మాజీ చైర్మన్ జస్టిస్ వి.ఈశ్వరయ్య, రిట్రీట్ సెంటర్ ఎస్సార్ బికె రాహుల్, సునీత, వై.బాబ్జి, సరళ, సోమ్, కుల్దీప్, సవిత, శకుంతల, మంజు, సరోజ్, సుధా, నిర్మల, సరళ, రజిని, పుష్ప, లక్ష్మి, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ సాధికారతకు సావిత్రిబాయి పూలే ఎనలేని కృషి

## బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** సమాజంలో అణగారిన వర్గాల కోసం విశేష కృషి చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రి బాయి పూలే చరిత్రలో నిలిచిపోయారని బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కొనియాడారు. సావిత్రి బాయి పూలే 192వ జయంతి సందర్భంగా మంత్రి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను అనుసరిస్తూ సావిత్రా బాయి పూలే స్త్రీ సాధికారత కోసం ఎనలేని కృషి చేశారని మంత్రి కొనియాడారు. ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు సారధ్యంలో తెలంగాణ ప్రభుత్వం బహుజన సంక్షేమ కోసం విశేష కృషి చేస్తోందన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే పేరున 310 బీసీ గురుకులాలతోపాటు విదేశీ విద్యా స్కాలర్‌సిప్‌ను సైతం అందిస్తున్నామని మంత్రి గంగుల స్పష్టం చేశారు. జనాభాలో అత్యధిక శాతం ఉన్న వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నామని.. పూలే స్ఫూర్తిని ఇంక ముందూ కొనసాగిస్తామని మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు.

**దేశానికి మొదటి క్రాంతిదర్శిని సావిత్రిబాయి పూలే : కూనంనేని**

దేశపు మొదటి చదువులతల్లి క్రాంతి జ్యోతి, సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతిఒక్కరూ ఆచరించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదరిశ కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం మగ్దూమ్ భవన్‌లో సావిత్రి బాయి పూలే జయంతిని సీపీఐ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూనంనేని పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌పి రంగాచార్యులు, సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాష, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొ న్నారు. చదువు ప్రధానమైన ఆయుధమని ఆనాడే దేశంలో ప్రతి ఒక్కరికీ చదువుకోసం పరితపించిన మొట్టమొదటి మహిళ సావిత్రిబాయిపూలే అని కొనియాడారు.



జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# ఆర్టీసిని మరింత బలోపేతం చేస్తాం

- వెయ్యి కొత్త బస్సుల కొనుగోలుకు అనుమతి
- కార్గో సేవలతో మంచి ఫలితాలు.. ఉద్యమంలో కార్మికులది కీలక పాత్ర
- త్వరలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభిస్తాం: పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ మహబూబ్‌నగర్, జనవరి 3, ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్సు లు సురక్షితమైనదని, ప్రమాదాలు కేవలం నామమాత్రమేనని, సంస్థ బలోపేతానికి కృషి చేస్తామని పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో సూపర్ లగ్జరీ బస్సులను ప్రారంభించి మాట్లాడారు. నూతన అధునాతన టెక్నాలజీని ఉపయోగించుకొని ఆర్టీసీ ఉద్యోగులను లాభాల బాటలో నడిపించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తామంతా కృషి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఆర్టీసీ సిబ్బంది అనేక ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. కానీ స్వరాష్ట్రంలో సంస్థలో అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు తెలిపారు. వెయ్యి కొత్త బస్సులను కొనుగోలుకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. కార్గో సేవలతో ఆర్టీసీ మంచి ఫలితాలు అందుతు న్నాయన్నారు. హైదరాబాద్ తర్వాత అతిపెద్ద అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీగా మహబూబ్‌నగర్‌ను పటిష్ట పరిచేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యకమ్రంలో ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి,మున్సిపల్ చైర్మన్ నర్సింహులు,డీపో మేనేజర్ సుజాతా పాల్గొన్నారు.

# పనిలేని కార్పొరేషన్లను మూసివేయాలి


## ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా తయారైన పని లేని కార్పొరేషన్లను మూసివేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ విజ్ఞప్తి చేసింది. అదే సమయంలో రాజకీయ నాయకులకు పునరావాస కేంద్రాలుగా మార్చేందుకు కొత్తగా ఎటువంటి కార్పొరేషన్లను ఏర్పాట్లు చేయవద్దని సూచించింది. ఈ మేరకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఒక లేఖ రాశారు. రాష్ట్రంలో కార్పొరేషన్లు, డెవలప్‌మెంట్ అథారిటీలు కలిపి 70 వరకూ ఉన్నాయన్నారు.

అయితే అందులో చాలా కార్పొరేషన్లు, డెవలప్‌మెంట్ అథారిటీల పనితీరును ఎప్పుడూ, ఎవరూ విశ్లేషణ చేయలేదని తెలిపారు. వీటిలో చాలా సంస్థలు పని లేక కేవలం రాజకీయ నాయకులకు చైర్మన్ పదవులను కట్టబెట్టేందుకే ఏర్పాటు చేస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. గొర్రెలు, మేకల డెవలప్‌మెంట్ కార్పొరేషన్, డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, చేపల పెంపకం అభివృద్ధి కార్పొరేషన్ల పనిని పశు సంవర్ధకశాఖ, బిసి సహకార ఫైనాన్స్, విశ్వబ్రాహ్మణ సహకార ఫైనాన్స్ కార్పొరేషన్, కల్లు, గీత సహకార కార్పొరేషన్ చేసే పనులను బిసి సంక్షేమ శాఖ చేయవచ్చున్నారు. అయితే ఈ విధంగా వివిధ ప్రభుత్వ శాఖలు చేయాల్సిన పనులను రకరకాల కార్పొరేషన్లను ఏర్పాటుచేసి వాటిని నెత్తిన వేసుకుని కాలం గడుపుతున్నాయని విమర్శించారు. ఇందువల్ల కార్పొరేషన్ల చైర్ పర్సన్‌లకు జీతభత్యాలు, కార్యాలయం, తగిన సిబ్బంది, ప్రభుత్వ వాహనం, డ్రైవర్లు, అటెండర్లు, వారి వతేనాలు ఇలా ఒక కార్పొరేషన్‌కు సుమారు 2 కోట్ల రూపాయల వరకూ ప్రజా ధనం వృధా అవుతోందని అభ్యంతరం వ్యక్తం చేశారు.

# ప్రపంచానికి ఎంతోమంది మేధావులను అందించిన ఒయు

- రక్షణమంత్రి సాంకేతిక సలహాదారు డా.సతీష్‌రెడ్డి
- ఉస్మానియా వర్సిటీలో ఘనంగా ప్రారంభమైన గ్లోబల్ పూర్వవిద్యార్థుల మీట్



పరిశోధన అవార్డును అందజేస్తున్న డా. సతీష్‌రెడ్డి

**హైదరాబాద్ (తార్నాక), జనవరి 3, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీ అద్భుత ప్రతిభ కలిగిన ఎంతో మంది మేధావులను ప్రపంచానికి అందించిందని రక్షణ మంత్రి సాంకేతిక సలహాదారు డా.సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఒయులో గ్లోబల్ అలుమ్నీ మీట్ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అధ్యాపకులు, పరిశోధనలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఒయు ప్రకటించిన వైస్‌చాన్స్‌లర్ ఉత్తమ పరిశోధనా అవార్డు ప్రదాన కార్యక్రమానికి డా.సతీష్‌రెడ్డి పాల్గొని ఉత్తమ పరిశోధనా అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒయు కేంద్రంగా ఎన్నో అంకుర సంస్థలు ఆవిర్భవించాలని ఆకాక్షించారు. ఒయుతో తనకు 35 యేళ్ల అనుబంధం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ హోదాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు ఉస్మానియా పురోభివృద్ధికి వెన్నముకగా నిలవాలని కోరారు. మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ సహా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విధానాలు శాస్త్ర, సాంకేతిక, పారిశ్రామిక రంగాల్లో వినూత్న మార్పులు తీసుకు వచ్చాయన్నారు. దీని ఫలితంగా దేశీయ పరిజ్ఞానంతో ఆయుధాలు, యుద్ధ విమానాల తయారీ చేపట్టగలిగామన్నారు. ఉన్నత విద్యా సంస్థల్లో చదివిన 75 శాతం మంది మేధావులు గతంలో విదేశాలకు వలస వెళ్లేవారని, ప్రస్తుతం 75 శాతం మంది తిరిగి భారత్‌కు వస్తున్నారని వెల్లడించారు. 2022 నాటికి 75వేల అంకుర సంస్థలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. గ్లోబల్ అలుమ్నీ ద్వారా ఒయు విసి గ్లోబల్ మైండ్స్‌ను ఒక్కచోటకు చేర్చారని కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్ ప్రొ. బీజే రావు అభినందించారు. అధ్యాపకులు భవిష్యత్తు సవాళ్లపై దృష్టి సారించాలని పేర్కొన్నారు.

ప్రపంచ విశ్వవిద్యాల యాలకు ఒయు ఏమాత్రం తీసిపోదని టెక్సాస్ విశ్వవిద్యాలయంలోని మెటాస్టాసిస్ రీసర్చ్ సెంటర్ డైరెక్టర్ ప్రొ. రఘు కల్లూరి పేర్కొన్నారు. భవిష్యత్ భారత్‌దే అన్నారు. ఆత్మ విశ్వాసంతో అనుకున్నది సాధించాలని పిలుపునిచ్చారు. ప్రపంచానికి శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ నాయకత్వం వహిస్తుందని వివరించారు. 21 పాయింట్ల ఎజెండా ద్వారా ఒయు పురోభివృద్ధికి కృషి చేస్తున్నామని వైస్‌చాన్స్‌లర్ ప్రొ.దండెబోయిన రవీందర్‌యాదవ్ అన్నారు. మరిన్ని ఉత్తమ పరిశోధనలు చేయడంతోపాటు పరిశోధకులను ప్రోత్సహించేందుకు ఉపకులపతి అవార్డు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. లింబాద్రి, రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మీనారాయణ, ప్రొ.రెడ్యానాయక్, యుజిసి డీన్ ప్రొ. జి.మల్లేశం, ప్రొ.మంగు నాయక్, డా. చలమల్ల వెంకటేశ్వర్లుతోపాటు ఆయా విభాగాల డీన్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లో 36వేల మందికిపైగా ఉద్యోగులకు వైద్యపరీక్షలు

## గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్‌లో 300 మంది ప్రాణాలు కాపాడాం: ఎండి సజ్జనార్

**హైదరాబాద్ (తార్నాక), జనవరి ,3 ప్రభాతవార్త:** నవంబర్ నెలలో రికార్డు స్థాయిలో 46,340 మంది ఆర్టీసీ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించామని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ పేర్కొన్నారు.



బ్లడ్ బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న ఆర్టీసి ఎండి సజ్జనార్

మంగళవారం తార్నాకలోని ఆర్టీసీ ఆసుపత్రిలో గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్, సిబ్బంది ఆరోగ్య పరిస్థితిపై సంస్థ ఎండి సజ్జనార్ సమీక్షించారు. సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించిన కాల్ హెల్త్ సంస్థ ప్రజంటేషన్‌ను ఆయన చూశారు. భవిష్యత్ లో ఉద్యోగులు రోగాల బారిన పడకుండా తీసుకోవల్సిన చర్యల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య పరీక్షల్లో తీవ్రమైన గుండె సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్న 300 మంది ఉద్యోగుల ప్రాణాలను కాపాడినట్లు చెప్పారు. రెండు నెలల వ్యవధిలోనే విడతల వారిగా సుమారు 50వేల మంది సిబ్బందికి నైపుణ్య శిక్షణ ఇచ్చామన్నారు. క్షేత్ర స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు త్వరలో ప్రతి డిపోలో హెల్త్ వాలింటర్‌ను నియమించే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా కాల్ హెల్త్ సంస్థ సీఈఓ హరి, సీవోవో రత్నేష్, తరుణ్ తధితరులను ఎండీ సజ్జనార్ ఘంగా సన్మానించారు.

**తార్నాక ఆర్టీసి హాస్పిటల్‌లో బ్లడ్ బ్యాంక్ ప్రారంభం**

చల్లా చారిటబుల్ ట్రస్ట్, టీఎస్ఆర్టీసీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన నూతన బ్లండ్ బ్యాంక్‌ను ఎండి సజ్జనార్ ప్రారంభించారు. అదేవిదంగా అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్‌ను సజ్జనార్ ప్రారంభించారు. అనంతరం ఆర్టీసీ ఆసుపత్రి భవన విస్తరణ పనులను పరిశీలించారు. వీలైనంత త్వరలో పనులను పూర్తి చేసి రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అడ్వైజర్ సైదిరెడ్డి, సీపీఎం కృష్ణకాంత్, సీఎఫ్ఎం విజయపుష్ప, ఆర్టీసీ ఆసుపత్రి సూపరిండెంట్, చీఫ్ మెడికల్ ఆఫీసట్ డా. శైలజ, మెడికల్ అడ్మినిస్టేటర్ డా. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పిసిసి శిక్షణకు వెళ్లండి.. సీనియర్లకు ఖర్గే ఫోన్

నేడు గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో శిక్షణా శిబిరం

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అసమ్మతి కొనసాగుతూనే ఉంది. పార్టీలో నేతలు ఎప్పుడు కలిసి ఉంటారో? ఎప్పుడు రచ్చరచ్చ చేస్తారో ఎవరికి తెలియని పరిస్థితి నెలకొంది. బుధవారం టిపిసిసి ఆధ్వర్యంలో ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు పార్టీ సర్వం సిద్ధం చేసింది. అయితే సీనియర్‌లు వెళ్లేందుకు ససేమిరా అన్నట్లు సమాచారం. దీంతో పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే రంగంలోకి దిగారు. సీనియర్‌లతోపాటు పలువురు అసమ్మతి నేతలకు ఫోన్ చేసినట్లు సమాచారం. శిక్షణ తరగతులకు హాజరు కావాలని సూచించినట్లు సమాచారం. దీంతో సీనియర్ నేతలతో పాటు అసమ్మతి నేతలు హాజరు కావాలా? వద్దా అన్న మిమాంస కొనసాగుతుంది. ఇటీవలే ఏఐసిసి సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ రాష్ట్రానికి వచ్చి అసమ్మతిన నేతలతోచర్చించారు. సీనియర్‌లతో వరుస భేటిలు నిర్వహించారు. వారి అభిప్రాయాలు తీసుకున్నారు.

## మంత్రి ఎర్రబెల్లికి రెడ్కో చైర్మన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** నూతన సంవత్సరం సందర్భంగా రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి, నల్గొండ జిల్లా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, ఐ అండ్ పిఆర్ డైరక్టర్ రాజమౌళి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారంనాడు మంత్రుల క్వార్టర్స్‌లోని ఆయన ఛాంబర్‌లో వారు కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వారికి ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 8

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 3:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 8 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,379పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 5182 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,82,82,801 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,201మంది కోలుకోగా (99.50శాతం)మంగళవారం 5 మంది కోలుక న్నారు. మొత్తం యాక్టీవ్ కేసులసంఖ్య 67కుచేరింది. మంగళవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 8మందికి కరోనాపాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## విజయవాడ జాతీయ రహదారిపై అదుపుతప్పి బోల్తాపడిన భారీ గ్యాస్‌ట్యాంకర్

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), జనవరి 3, ప్రభాతవార్త:** గుజరాత్ నుండి చెన్నై వెళుతున్న గ్యాస్ ట్యాంకర్ అబ్దుల్లాపూర్‌మెట్టు వద్ద విజయవాడ జాతీయ రహదారిపై అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. ట్యాంకర్ గ్యాస్‌తో నిండి ఉండడంతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అబ్దుల్లాపూర్‌మెట్టు పోలీసులు ట్రాఫిక్‌ను మరలించే ఏర్పాటు చేసినప్పటికీ జాతీయ రహదారిపై పడిన గ్యాస్ ట్యాంకర్‌ను తీసేందుకు సాధ్యం కావడంలేదు. దీంతో అధికారులు గ్యాస్ ట్యాంకర్ గ్యాస్‌తో నిండి ఉండడంతో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకుండా పలు ప్రయత్నాలు చేపడుతున్నారు.



విజయవాడ జాతీయ రహదారిపై అదుపుతప్పి బోల్తాపడిన భారీ గ్యాస్‌ట్యాంకర్

## 26 నుంచి రెండు నెలలే పాదయాత్రలు!

కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల్లో పాదయాత్రకు ఏఐసిసి అనుమతి ఇచ్చినట్లు ఆ పార్టీ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. జనవరి 26వ తేదినుంచి రెండునెలల పాటు నియోజకవర్గాల్లో పాదయాత్ర ఉంటుందన్నారు. నియోజకవర్గాల్లో పాదయాత్ర అనంతరం రాష్ట్ర రాజధానిలో జాతీయ,రాష్ట్ర నాయకత్వం పాదయాత్ర చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి నేతలతో పాటు అగ్రనేత రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ పాల్గొంటారని తెలిపారు.

## 18న కంటి వెలుగు

≫ కంప్యూటరీకరణ పరీక్షలను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రాకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన యంత్ర పరికరాలను జిల్లాలకు సరఫరా చేశామని, మిగిలిన జిల్లాలకు రెండు, మూడు రోజుల్లో పంపిణీ చేయనున్నట్టు మంత్రి వీడియోకాన్ఫరెన్స్‌లో తెలిపారు. మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమం 8 నెలలు జరిగిందని, రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం వంద వర్కింగ్ డేస్‌లలో పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం కంటి వెలుగు కార్యక్రమంలో గతం కంటే టీమ్‌లు పెంచామని, మొదటిసారి 827 బృందాలు పనిచేస్తే, ఇప్పుడు 1500 ఏర్పాటు చేసిందన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు క్యాంపుల నిర్వహణ ఉంటుందని, మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో 8 మంది వైద్య సిబ్బంది ఉంటుందని తెలిపారు. ఒక అప్టోమెట్రిస్ట్, ఒక సూపర్‌వైజర్, ఇద్దరు ఏఎన్ఎం,ముగ్గురు ఆశా వర్కర్లు, ఒక డీఈవో ఉంటారన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ పరీక్షలు చేసి ఉచితంగా అద్దాలు పంపిణీ చేస్తామన్నారు.

## భారీగా ఐపిఎస్‌ల బదలీలు

≫ స్టీఫెన్ రవీంద్రకు కొత్తగా ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఐజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. రాచకొండ అదనపు అదనపు పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబును నగర ట్రాఫిక్ అదనపు కమిషనర్‌గా బదిలీ చేశారు. మైనారిటీ సంక్షేమ డైరెక్టర్‌గా ఉన్న షహనావాజ్ ఖాసీమ్‌ను మల్టీజోన్2 ఐజీగా బదిలీ చేశారు. పోస్టింగ్ కోసం వేచియున్న డాక్టర్ తరుణ్ జోషిని ట్రెయినింగ్ ఐజీగా బదిలీ చేశారు. పోస్టింగ్ కోసం వేచియున్న కమలాహాసన్‌రెడ్డిని పర్సనల్ ఐజీగా బదిలీ చేశారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డిని మల్టీజోన్1 ఐజీగా బదిలీ చేశారు. నగర జాయింట్ పోలీస్ కమిషనర్ ఎం.రమేశ్‌ను ప్రొవిజనింగ్ లాజిస్టిక్స్ డిఐజీగా బదిలీ చేశారు. సిఏఆర్ కమిషనర్ కార్తికేయను ఇంటెలిజెన్స్ డిఐజీగా బదిలీ చేశారు. టిఎస్‌పిఏ జాయింట్ డైరెక్టర్‌గా ఉన్న కె.రమేశ్‌నాయుడును రాజన్న జోన్ డిఐజీగా బదిలీ చేశారు. సిఐడి డిఐజీగా ఉన్న ఎం.శ్రీనివాసులును సిఏఆర్ జాయింట్ కమిషనర్‌గా బదిలీ చేశారు. పోస్టింగ్ కోసం వేచియున్న తస్వీఆర్ ఇక్బాల్‌ను ఇంటెలిజెన్సీ సెక్యూరిటీ వింగ్ డిఐజీగా బదిలీ చేశారు. డీడీ జాయింట్ కమిషనర్‌గా ఉన్న గజారావు భూపాల్‌ను రాచకొండ జాయింట్ కమిషనర్‌గా బదిలీ చేశారు. నల్లగొండ ఎస్పీగా ఉన్న రెమా రాజేశ్వరిని యాదాద్రి జోన్ డీఐజీగా బదిలీ చేశారు. ఇదే సమయంలో నల్లగొండ ఎస్పీగా ఇంకొరు వచ్చే వరకు ఆమె ఆదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. పోస్టింగ్ కోసం వేచియున్న ఎల్ఎస్ చౌహాన్‌ను జోగులాంబ జోన్ డిఐజీగా బదిలీ చేశారు. పోస్టింగ్ కోసం వేచియున్న కె.నారాయణ్ నాయక్ సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీగా బదిలీ అయ్యారు. సిఐడి ఎస్పీగా ఉన్న జె.పర్మిలా హనా నూతన్‌ను అడ్మిన్ హైదరాబాద్ జాయింట్ సీపీగా బదిలీ అయ్యారు. పోస్టింగ్ కోసం వేచియున్న కె.భాస్కరన్‌ను సిఐ సెల్ ఇంటెలిజెన్స్ ఎస్పీగా బదిలీ చేశారు.

# ప్రజాప్రతినిధుల భావప్రకటన స్వేచ్ఛకు పరిధులేమిటి?

● సుప్రీంకోర్టు కీలకతీర్పు

**న్యూఢిల్లీ, జనవరి 3:** ప్రజాప్రతినిధుల భావ ప్రకటన స్వేచ్ఛపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధుల భావ ప్రకటన స్వేచ్ఛపై అధిక పరిమితులు విధించలేమని దేశ సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(2) కింద నిర్దేశించినవి మినహా ఎలాంటి అదనపు ఆంక్షలను పౌరుడు ఎవరైనా సరే విధించరాదని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది.* మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల భావ ప్రకటన స్వేచ్ఛపై అధిక పరిమితులు విధించలేం. వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా హక్కు దృష్ట్యా ఈ తీర్పు వెల్లడిస్తున్నాం. పౌరుల హక్కులకు విరుద్ధంగా ఒక మంత్రి చేసిన ప్రకటన రాజ్యాంగ హింసగా పరిగణించబడదు. అలాగే ఆ మంత్రి చేసిన ప్రకటనను మొత్తానికి ప్రభుత్వానికి కూడా ఆపాదించలేదు. ఈ మేరకు సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 4:1 తేడాతో తీర్పును వెల్లడించింది.

ధర్మాసనంలో మెజారిటీ తీర్పుతో విభేదించారు జస్టిస్ నాగరత్న. పౌరుల హక్కులకు విరుద్ధంగా మంత్రి చేసిన ప్రకటన రాజ్యాంగపరమైన హింసగా పరిగణించబడదు. కానీ అది ఒక ప్రభుత్వ అధికారిని తప్పించడం లేదా నేరం చేయడానికి దారితీస్తే అది రాజ్యాంగ హింస. నేతల విద్వేషపూరిత వ్యాఖ్యలపై మార్గదర్శకాలు జారీచేయలేం. పార్లమెంటు ఈ సమస్యకు పరిష్కారం చూపాలి. మంత్రుల విద్వేషపూరిత వ్యాఖ్యలను నియంత్రించాల్సిన బాధ్యత పార్టీలది. అందుకు ఒక ప్రవర్తన నియమావళి వారి రూపొందించుకోవాలి. విద్వేషపూరిత వ్యాఖ్యల వల్ల పౌరులు ఇబ్బందిపడితే సివిల్ కోర్టులను ఆశ్రయించవచ్చు. నేతల విద్వేషపూరిత ప్రసంగాలు రాజ్యాంగంలోని సోదరభావం, స్వేచ్ఛ, సమానత్వానికి పెద్ద దెబ్బ. సమాజంలో ప్రతి ఒక్కరి గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత మరొక పౌరుడిగా ఉంది. ఆరోగ్యవంతమైన ప్రజాస్వామ్యానికి భావ ప్రకటన స్వేచ్ఛ ముఖ్యం అని ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయపడింది.



# సంస్కృతి, కళలు, సంప్రదాయాల సమ్మిళితం తెలంగాణ

● గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

● అద్భుతం.. అపురూపం నమామిగంగే నృత్యరూపకం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 3, ప్రభాతవార్త :** భారతీయ సంస్కృతి, కళలు, సంప్రదాయాలను కాపాడుతున్నది కళాకారులేనని, తమ ప్రతిభతో భారతీయ ఔన్నత్యాన్ని దశదిశలా చాటిచెబుతున్నారని, ఆ కళాకారుల సమ్మిళితమే తెలంగాణ రాష్ట్రమని తెలంగాణ, పుదుచ్చేరి రాష్ట్రాల గవర్నరు డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. నదీమతల్లి గంగ ఔచిత్యాన్ని, ఔన్నత్యాన్ని కొన సాగించే ప్రక్రియలో భాగంగా గంగా నది ప్రక్షాళనకు ప్రధాని నరేంద్రమోడీ ప్రత్యేక చర్యలు చేపట్టారని, గంగానది వైభవాన్ని కూచిపూడి నృత్యరీతిలో ప్రదర్శించడం హర్షదాయకమని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత నాట్యగురువు, నర్తకీమణి పద్మశ్రీ డా. జి.పద్మజారెడ్డి స్వీయ నృత్యదర్శకత్వంలో తన శిష్యబృందంతో కలిసి ప్రదర్శించిన కూచిపూడి నృత్యరూపకం నమామి గంగే ఆహుతులను మంత్రముగ్ధులను చేసింది.



పద్మజారెడ్డిని సత్కరిస్తున్న గవర్నరు తమిళిసై సౌందరరాజన్, టి.సుబ్బరామిరెడ్డి, యోగితారాణా తదితరులు

రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రణవ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి డాన్స్ 16వ వార్షికోత్సవ వేడుకలను ముఖ్యఅతిథిగా విచ్చేసిన గవర్నరు డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ మొదటిరోజు మంగళవారం రాత్రి జ్యోతిప్రకాసనంచేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా పార్లమెంటు పూర్వసభ్యుడు డా. టి.సుబ్బరామిరెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ కమిషనర్ డా. యోగితారాణా, జి.శ్రీనివాస్‌రెడ్డి తది తరులు పాల్గొని నమామిగంగే కూచిపూడి నృత్య రూపకాన్ని అత్యంత అద్భుతంగా ప్రదర్శించిన పద్మజారెడ్డి, శిష్యులను ఎంతగానో అభినందించి ఘనంగా సత్కరించారు.

# ఉత్కంఠగా సాగిన తొలిమ్యాచ్‌లో భారత్ విక్టరీ

● రెండు పరుగుల తేడాతో శ్రీలంక ఓటమి

**వాంఖడే(ముంబయి):** భారత్ శ్రీలంకలమధ్య జరిగిన మొట్టమొదటి టి20 మ్యాచ్‌లో తుదివరకూ ఉత్కంఠభరితంగా సాగిన పోరుకు శివమ్‌మావి చెక్‌పెట్టాడు. చిట్టచివరి ఓవర్‌లో మావి చూపించిన తడాఖాకు భారత్ రెండుపరుగుల తేడాతో శ్రీలంకపై విజయం సాధించింది. టాస్‌గెలిచి బౌలింగ్ ఎంచుకున్న శ్రీలంకకు టీమిండియా బ్యాటర్లు చుక్కలుచూపించారు. దీపక్‌హుడా, అక్సర్‌పటేల్‌లు ముందువరకూ కూడా టీమిండియా కొన్ని వికెట్లు నష్టపోయింది. హుడా 41, పటేల్ 31 పరుగులతో భారత్‌జట్టును ముందుకు నడిపించారు. చివరకు ఐదు వికెట్ల నష్టానికి భారత్ 162 పరుగులుచేసింది. 163 పరుగులు శ్రీలంకకు ఛేదన లక్ష్యం విధించింది. అయితే బ్యాటింగ్‌చేపట్టిన ఇన్నింగ్స్‌లో వికెట్లు కోల్పోతూనే వచ్చింది. చమిక కరుణరత్నే ఒక్కడే ఈ మ్యాచ్‌లో 23పరుగులుచేసాడు. చిట్టచివరివరకూ పోరాడుతూ 160 పరుగులకే శ్రీలంకజట్టు ఆలౌట్ అయ్యారు. దీనితో రెండుపరుగుల తేడాతో భారత్ విజయంసాధించినట్లయింది. శ్రీలంక జట్టులో దసున్‌శనక 45 పరుగులుతీసారు. భారత్‌బౌలరక్లలో ఉమ్రాన్ మాలిక్, హార్షల్‌పటేల్‌లు రెండేసి వికెట్లు తీసారు. టీమిండియా ఈ మ్యాచ్ గెలవడంతో సిరీస్‌లో 1:0 స్కోరుతో అధిక్యంలోనిలిచింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా దీపక్‌హుడా నిలిచాడు. క్రీడా వెబ్‌సైట్‌ల ప్లేయర్‌గా శివమ్‌మావి నిలిచాడు. మ్యాచ్ తొలి అర్ధభాగంలో బ్యాటర్లు శ్రీలంక బౌలర్లకు చుక్కలుచూపిస్తే భారత్ టీమ్‌లోనియువ బౌలర్లు శ్రీలంక బ్యాటర్లకు వణుకుపుట్టించారు. వికెట్‌కీపర్ ఇషాన్‌కిషన్‌కూడా వికెట్ల వెనుక చురుకుగా కదిలి ఆటకు మరింత ఉత్కంఠపెంచాడు. భారత బౌలర్లలో శివమ్‌మావి నాలుగు ఓవర్లలో 22పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీస్తే ఉమ్రాన్ మాలిక్ రెండు వికెట్లు, హార్షల్‌పటేల్ రెండు వికెట్లుతీసారు. భారత ఇన్నింగ్స్ చివరిలో దూకుడుగా ఆడిజట్టుకు మంచి స్కోరు అందించిన దీపక్‌హుడా 41చేసి ప్లేయర్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు.




# నాగర్‌కర్నూల్‌లో మద్యం మత్తుకు ఇద్దరు మృతి

● కాల్వలో పడి మరొకరు మృతి

● కల్తీ మద్యం వల్లనేనంటూ కుటుంబసభ్యుల ఆరోపణ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 3 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మద్యం మత్తుకు గురై ఇద్దరు మృతి చెందగా, మరోకరు మద్యం మత్తులో ద్విచక్ర వాహనంపై వెళ్తూ కాల్వలో పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. సంఘటనలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... జిల్లా కేంద్రంలోని మోతి మద్యం దుకాణం ముందు నల్లవెల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ నరసింహ (52) మృతి చెందగా, సోమవారం రాత్రి అదే మద్యం దుకాణంలో మద్యం కొనుగోలు చేసి మద్యం సేవించి మత్తులో ఉన్న నరసింహ ఉదయం మృతి చెందినట్లు గుర్తించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహన్ని జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. మండల పరిధిలోని కుమ్మెర గ్రామానికి చెందిన మంగళవారం మధ్యాహ్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా కూర్చొన్న దగ్గరే ఊషన్న(51) మృతి చెందినట్లు స్థానికులు గుర్తించారు. అతని జేబులో మద్యం బాటిల్ గుర్తించగా అది మోతి వైన్స్‌లో కొనుగోలు చేసినట్లు గుర్తించినట్లు సమాచారం. అదే విధంగా తాడూర్ మండలం చెర్ల ఇటిక్యాల గ్రామానికి చెందిన బాబుగౌడ్ (48) నాగర్‌కర్నూల్‌లో మద్యం సేవించి బైక్‌పై గ్రామానికి వెళ్తుండగా కుమ్మెర గ్రామం వద్ద గల కాల్వలో పడి సోమవారం రాత్రి మృతి చెందాడు. వీరందరి మృతదేహలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించి ఆయా కుటుంబ సభ్యుల ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఒకే రోజు మద్యం సేవించి ముగ్గురు మృతి చెందడం జిల్లాలో కలకలం రేపింది..

జిల్లా కేంద్రంలోని మోతి వైన్స్ షాపులో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు హడావుడిగా తనిఖీలు చేపట్టి మద్యం నమూనాలను సేకరించారు.

జిల్లా కేంద్రంలోని మోతి వైన్స్‌లో కల్తీ మద్యం సేవించి తమ కుటుంబ సభ్యులు మృతి చెందారని ఆరోపించారు. తమ కుటుంబాలకు జరిగిన నష్టానికి ప్రభుత్వం బాధ్యత వహించి మద్యం దుకాణదారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**కల్తీ మద్యం వల్ల మృతి చెందలేదు : ఎక్సైజ్ ఇఎస్ ఫయాజ్**

జిల్లా కేంద్రంలో సోమవారం రాత్రి, మంగళవారం మధ్యాహ్నం మద్యం సేవించి మృతి చెందిన నరసింహ, ఊషన్నలు కల్తీ మద్యం సేవించడం వల్ల మృతి చెందలేదని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఫయాజ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని మోతి వైన్స్ షాపులో నమూనాలను సేకరించామని, నమూనాలను ల్యాబ్‌కు పంపించామని, అందులో కల్తీ మద్యం విక్రయించినట్లుగా తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడ కల్తీ మద్యం లేదని, ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా కల్తీ మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

# బాసరలో స్వచ్ఛంద బంద్

జ్ఞానసరస్వతి అమ్మవారిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన యువకుడు

వెంటనే అరెస్ట్ చేయాలని పూజారుల ఆందోళన

అఖిలపక్షాల రాస్తారోకోలు

**ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** మొన్న జరిగిన అయ్యప్ప సంఘటన మరువకముందే మరొక సంఘటనకు తెరలేపిన ఒక వర్గానికి చెందినటువంటి రేంజర్ల నరేష్, హిందూ దేవతలను అవమానపరిచేవిధంగా మాట్లాడడం, బాసర అమ్మవారిని యావత్ హిందూ సమాజాన్ని కించపరిచేవిధంగా మాట్లాడి ప్రజల ఆగ్రహానికి గురయ్యాడు. జ్ఞాన సరస్వతి అమ్మవారుగా పిలవబడే బాసర సరస్వతిదేవిని, హిందూ మతాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేసి పిడి యాక్ట్‌లు పెట్టాలని ఆలయ పూజారులు, గ్రామ ప్రజలు, అఖిలపక్ష నాయకులు రోడ్లపై బైఠాయించి రాస్తారోకోలు నిర్వహించారు అన్ని వర్గాల వారు స్వచ్ఛందంగా బంద్‌ను పాటించి మద్దతును తెలిపారు.దాంతో బాసర రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. పోలీసులు వచ్చి రాజేష్‌ను అరెస్ట్‌చేసి కేసు పెడతామని హామీ ఇవ్వడంతోటి నిరసన కార్యక్రమాలను విరమించారు. రాజేష్‌ను అరెస్ట్ చేయని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆలయ పూజారులు, అఖిలపక్షాల నాయకులు, గ్రామస్థులు అక్కడి నుండి వెళ్లడం జరిగింది. ఇలా ఒక మతాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం అలవాటైపోయిందని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, పరమత సహనాన్ని పాటించాలని, భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న భారతీయ సాంస్కృతి, సాంప్రదాయాలను అన్య మతస్తులు గౌరవించాలని, అప్పుడే సహృద్భావ వాతావరణం నెలకొంటుందని రాష్ట్ర ప్రజలందరూ, మన ఔన్నత్యాన్ని కాపాడేవిధంగా ప్రవర్తించాలని పలు ధార్మిక సంఘాల నాయకులు ఆశిస్తున్నారు.


ధర్నా చేస్తున్న ప్రజలు, ఇన్‌సెట్- వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రాజేష్

## సందీప్‌కుమార్ సుల్తానియా, అనితారాజేంద్రకు ముఖ్యకార్యదర్శులుగా పదోన్నతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 3:** రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరు ఐఎఎస్ అధికారులకు పదోన్నతి కల్పించింది. పదోన్నతి పొందిన వారిలో సందీప్ కుమార్ సుల్తానియా, అనితారాజేంద్ర ఉన్నారు. వీరు 1998 బ్యాచ్‌కు చెందిన వారు. పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శిగా ఉన్న సుల్తానియా ముఖ్య కార్యదర్శిగా పదోన్నతి పొందారు. అదే శాఖలో కొనసాగుతారు. మర్రి చెన్నారెడ్డి హెచ్‌ఆర్డీలో జాయింట్ డైరెక్టర్‌గా ఉన్న అనితారాజేంద్ర అదే పోస్టులో కొనసాగిస్తూ హోదాను అడిషనల్ డైరెక్టర్ జనరల్ స్థాయికి పెంచారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆర్టిస్టుల క్యాంప్ నిర్వహించిన ఎస్‌బిఐ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 3:** నగరంలోని కోఠిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పెయింటింగ్‌కు సంబంధించిన దేశంలోని ప్రముఖ కళాకారులతో మంగళవారం క్యాంప్ నిర్వహించింది. ఈ ఆర్టిస్టుల క్యాంప్ కార్యక్రమాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎస్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ అమిత్ జింగ్రాన్ అధ్యక్షత వహించారు. ఈ ఆర్ట్ క్యాంప్ ఈ నెల 7వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ క్యాంప్‌లో 27 మంది కళాకారులు పాల్గొంటున్నారు.




## గోదాదరి నదీ యజమాన్య బోర్డు భేటీలో వాదోపవాదాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 3:** గోదావరి జలాల్లో రెండు తెలుగు రాష్ట్రాలకు అందుబాటులో ఉన్న నీటిని తేల్చేందుకు అధ్యయనం చేయించాలని గోదావరి నదీ యాజమాన్య బోర్డు నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం జలసౌధలో చైర్మన్ ఎంకే సిన్హా అధ్యక్షతన బోర్డు సమావేశమైంది. బోర్డు ఆధ్వర్యంలో కేంద్ర జలసంఘంతో చేయిస్తే మేలన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఈ అంశాన్ని సిడబ్ల్యూసీకి నివేదించాలని నిర్ణయించారు. తెలంగాణకు చెందిన గూడెం,మోడికుంటవాగు ఎత్తిపోతల పథకాల అనుమతుల ప్రక్రియలో భాగంగా డిపిఆర్‌లపై రెండు రాష్ట్రాల అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సమావేశంలో కొంత వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. అనుమతుల ప్రక్రియ ఆలస్యం కావడం వల్ల ప్రాజెక్టు వ్యయం పెరుగుతోందని తెలంగాణ నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ అన్నారు. ఏపీ అధికారులు మాత్రం కొత్త ప్రాజెక్టులకు నీటి లభ్యత లేనందున తెలంగాణ ప్రాజెక్టులపై తమ అభ్యంతరాలను ఎందుకు పరిగణలోకి తీసుకోరని ప్రశ్నించారు. వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్న కేంద్ర జల సంఘం అధికారి రాయ్.. నీటి లభ్యత ఉందని స్పష్టం చేశారు. సాంకేతి సలహా మండలి సమావేశ సమయంలో తమ అభ్యంతరాలను పట్టించుకోలేదని, స్టేక్‌హోల్డర్‌గా కనీసం తమను పిలువలేదని ఎపి ఇఎన్సీ నారాయణరెడ్డి పేర్కొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో రాగిజావ..

16 జిల్లాల్లో అమలు

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో రాగిజావను అందించనున్నారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులు ఎక్కువమంది బడుగుబలహీన వర్గాలకు చెందినవారు కావడంతో వారిలో రక్తహీనత, ఐరన, విటమిన్ లోపాలను నివారించడానికి వారికి రాగి జావను అందించేయాలని రాష్ట్ర సర్కార్ భావించి కొన్ని జిల్లాలోలన అమలు చేస్తోంది. గత ఏడాది కొన్ని జిల్లాల్లో ప్రారంభించగా.. ఈ ఏడాది మరికొన్ని జిల్లాల్లో అమలు చేస్తోంది. వచ్చే యేడాది నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ అమలుచేసేలా ప్రణాళికను సిద్ధం చేసుకుంది. కేంద్ర ప్రభుత్వం కూడా మధ్యాహ్న భోజనంలో కేవలం మధ్యాహ్న భోజనమే కాకుండా పోషకారాహాలను ఇవ్వాలని సూచించిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలోని 1.18 లక్షల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో రాగిజావను అందించనున్నారు.

## పోలవరంపై కెసిఆర్ వైఖరి ఏమిటి?

≫ కెసిఆర్ మాట్లాడుతున్నారని, తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడైనా వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నారా అంటూ ప్రశ్నించారు. విశాఖ ఉక్కు గురించి మాట్లాడుతున్నారని, మరి తెలంగాణలో నిజం చక్కెర పరిశ్రమను ఎందుకు పునరుద్దరణ చేయడం లేదన్నారు. అజాంజాహీ మిల్లు ఏమైందని ఆయన అడిగారు. రాష్ట్రంలో ఆర్‌టిసి ఆస్తులను కెసిఆర్ అమ్ముకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచింది నిజం కాదా అన్నారు. కెసిఆర్ కట్టిన కాళేశ్వరం నీట మునిగింది నిజం కాదా అన్నారు. ఏపి సిఎంతో కుమ్మక్కై కెఆర్ఎంబి సమావేశానికి కెసిఆర్ వెళ్లలేదు అన్నారు. పోలవరం ప్రాజెక్టుపై మీ వైఖరి ఏమిటో తెలుపాలన్నారు. పోలవరం ఎత్తు పెంచాలో, తగ్గించాలో కెసిఆర్ చెప్పాలన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు 18లక్షల వ్యవసాయ బోర్లు ఉంటే తెలంగాణ ఏర్పడిన తరువాత 23 లక్షల బోర్లు ఉన్నాయన్నారు. పాఠశాల విద్యలో తెలంగాణ 21వ స్థానంలో ఉందన్నారు. నిరుద్యోగంలో తెలంగాణ 4వ స్థానంలో, రైతుల ఆత్మహత్యలలో 5వ స్థానంలో ఉందన్నారు. యువతను బిజెపికి దూరం చేసేందుకే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తున్నారన్నారు. తెలంగాణలో ఆంధ్రావాళ్లు ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకోవాలంటే కల్వకుంట్ల కుటుంబానికి వాటా ఇవ్వాల్సిందేనన్నారు. గతంలో ఆంధ్రా ప్రజల ఆహారాన్ని ఎగతాళిగా మాట్లాడి రాక్షసానందం పొందిన విషయాన్ని అక్కడి ప్రజలు మరిచిపోగలరా అన్నారు. పెండ బిర్యాని, ఉలవచారు అక్కడి పశువులు తింటాయని కెసిఆర్ చేసిన వ్యాఖ్యలని వాళ్లేవిధంగ జీర్ణించుకుంటారన్నారు. మోడి ప్రభుత్వం దేశంలో లక్షా 25వేల బ్యాంకు బ్రాంచీల్లో ప్రతి యేటా రూ.10కోట్ల రుణాలివ్వాలన్ని నిబంధనలతో 10 లోల మంది దళితుల్ని వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలన్ని చేసిందన్నారు. రోజ్‌గార్ మేళా పేరుతో మోడి ప్రభుత్వ సంవత్సరంలో 10లక్షల మందికి ఉద్యోగాలిస్తోందన్నారు. భారత్‌లో భారత్ బజార్ ఉంటుందన్నారు. భారత్‌లో చైనా బజార్లు తపన భారత్ బజార్లు కనిపించలేదని, అలా అయితే తెలంగాణలో తెలంగాణ బజార్ ఉందా అన్నారు మిగిలిన దేశాల్లో భారత్ బజార్లు ఉంటాయని, స్వదేశంలో ఎందుకుంటాయన్నారు. మైసూర్‌పాక్ అంటే మైసూర్‌లో తయారు చేస్తారా? ఇరానీ చాయ్ ఇరాన్‌లో తయార్ చేస్తారా? అన్నారు.


# లాస్ ఏంజిల్స్‌లో గోల్డెన్ గ్లోబ్ అవార్డ్స్ ఈవెంట్‌కు మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్

సెన్సేషనల్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఫిక్షనల్ పీరియాడిక్ విజువల్ వండర్ ఆర్ఆర్ఆర్ ఇంటర్నేషనల్ రేంజ్ ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈచిత్రం అవార్డులను సైతం సొంతం చేసుకుంది.. అదే క్రమంలో ప్రతిష్టాత్మకమైన గోల్డెన్ గ్లోబ్ అవార్డులో బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరి కింద నాటు నాటు సాంగ్.... అలాగే బెస్ట్ నాన్ ఇంగ్లీషు లాంగ్వేజ్ ఫిల్మ్ కేటగిరీలో నామినేట్ అయ్యింది.. ఆర్ఆర్ఆర్ సినిమాలో మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పాత్రలో నటించిన సంగతి తెలిసిందే.. ఆర్ఆర్ఆర్ సినిమా బ్లాక్‌బస్టర్ సాధించిన 202లో చరణ్‌కు మంచి మెమోరబుల్ ఎక్స్ పీరియన్స్‌ను నిలపటమే కాకుండా 2023 ప్రారంభానికి మంచి ఉత్సాహాన్ని ఇచ్చింది.. కాబట్టి రామ్‌చరణ్., ఎస్ఎస్ రాజమౌళి , జూనియర్ ఎన్టీఆర్‌తో కలిసి లాస్ ఏంజిల్స్‌లో జరగనున్న గోల్డెన్ గ్లోబ్ అవార్డుల కార్యక్రమానికి హాజరుకానున్నారు.. ఆర్ఆర్ఆర్ లోగో ఉనన బ్లాక్ కలర్ రాయల్ షూట్ వేసుకున్న స్టైలిష్ లుక్ ఉన్న ఫొటోను కూడ రామ్‌చరణ్ తన సోషల్‌మీడియాలో షేర్ చేశారు. ఈ గోల్డెన్ గ్లోబ్ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి కొన్ని రోజులే ఉండటంతో తెలుగు ప్రేక్షకుల్లో ఓ ఉత్కంఠ నెలకొంది.. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ఆర్ ప్రెస్టీజియస్ అవార్డులను దక్కించుకుంటుందని ఎంటైర్ ఇండియా ఎదురుచూస్తోంది.. ఏటా ఎంతో ప్రెస్టీజియస్‌గా జరిగే ఆస్కార్ అవార్డులకు ఈ గోల్డెన్ గ్లోబ్ అవార్డులను కర్టన్ రైజర్‌గా పరిగణలోకి తీసుకుంటారు.. కాబట్టి ఆర్ఆర్ఆర్ ఎంపికైన ఇదే అవార్డుల కేటగిరీలను మార్చిలో జరగబోయే అకాడమీ అవార్డుల్లోనూ గెలుచుకుంటుందని అందుకు ఇది ఓ హిట్ అని అనుకోవచ్చు..త్వరలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగబోయే 80వ గోల్డెన్ గ్లోబ్ అవార్డుల కార్య క్రమంలో ఆర్ఆర్ఆర్ టీంతోపాటు సినీ తారా లోకమంతా హాజరై ప్రేక్షకులకు కనువిందుచేయనుంది.



**దళపతి విజయ్, ప్రముఖ దర్శకుడు వంశీ పైడిపల్లి భారీ అంచనాల చిత్రం వారసుడు, తెలుగు, తమిళ భాషల్లో సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల కానుంది.. విజయ్ సరసన నేషనల్ క్రష్ రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, పివిపి సినిమా పతాకాలపై ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, పరమ్ వి.పొట్లూరి, పెరల్ వి.పొట్లూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో ప్రముఖ హీరో శ్రీకాంత్ కీలకపాత్రో నటస్తున్నారు. ఈసందర్భంగా శ్రీకాంత్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**

# అదే హ్యాపీ సంక్రాంతి



'వారసుడు' ఒక పండగలా ఉంటుంది: శ్రీకాంత్

**విజయ్ 'వారసుడు' సినిమాతో మీ జర్నీ ఎలా మొదలైంది.? సినిమా ఎలా ఉండబోతోంది?**

నా కెరీర్‌లో తమిళ సినిమా చేయటం ఇదే తొలిసారి, దర్శకుడు వంశీ పైడిపల్లి వారసుడు కథ చెప్పారు. ఇందులో విజయ్‌కి బ్రదర్‌గా కన్పిస్తా.. చాలాకీలకమైన పాత్ర ఇది. వారసుడు అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.. అద్భుతమైన హ్యూమన్ ఎమోషన్స్ ఉంటాయి. సినిమా ఒక దృశ్యకావ్యంగా ఉంటుంది.. విజువల్స్ అద్భుతంగా ఉంటాయి. తెలుగు, తమిళ రెండు భాషల్లో చేసినప్పటికీ ఇది పక్కా తెలుగు సినిమాలాగే ఉంటుంది. రష్మిక, జయసుధగారు, నేను, కిక్ శ్యామ్, శరత్ కుమార్, సంగీత ప్రభు ఇలా అందరం తెలుగులో సినిమాలు చేసిన వారే ఉండటంతో ఇది పూర్తి తెలుగు నేటివిటీ ఉన్న సినిమాగా ఉంటుంది

**ఇందులో మీది పాజిటివ్ క్యారెక్టరా? నెగిటివ్ నా?**

బ్రదర్స్ మధ్య జరిగే ఎమోషన్స్ ఇందులో ఉంటాయి.. వారి మధ్య ఎలాంటి పరిస్థితులు ఉంటాయో.. అన్నీ చక్కగా ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది.. వంశీ పైడిపల్లి సినిమాల్లో గ్రేట్ ఎమోషన్స్ ఉంటాయి. ఈసినిమా చేయటం చాలా ఆనందంగా ఉంది.. విజయ్‌కు అద్భుతమైన క్రేజ్ ఉంది.. ఈ మధ్యకాలంలో ఆయన కూడా ఫ్యామిలీ సినిమాలు చేయలేదు.. దర్శకుడు అద్భుతమైన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వారసుడు చిత్రాన్ని తెరకెక్కించారు.. ఇందులో నా పాత్ర మొదటి నుంచి చివరి వరకు ఉంటుంది. విజయ్‌లాంటి స్టార్ హీరోతో ఒక మంచి సినిమాతో తమిళంలోకి అడుగుపెట్టినందుకు చాలా ఆనందంగాఉంది.



**అఖండ తర్వాత డిఫరెంట్‌గా ఉండాలని ఈపాత్ర చేశాను.. అలాంగే శంకర్‌గారి రామ్‌చరణ్ సినిమా చేస్తున్నాను. అందులో మరో డిఫరెంట్ క్యారెక్టర్.. డిఫరెంట్ క్యారెక్టర్ చేయాలనే ఆలోచన ఉంది..**

**విజయ్‌లో ఎలాంటి ప్రత్యేకతలు గమనించారు?**

ఇంతకుముందు కొన్నివేడుకల్లో కలిశాను.. కలిసి పనిచేయటం ఇదే తొలిసారి.. విజయ్ చాలా సైలెంట్‌గా ఉంటారు. ఎక్కువగా మాట్లాడరు. క్యారీవాన్ వాడరు.. సెల్‌ఫోన్ దగ్గర ఉండదు. ఒకసారి సెట్‌లో అడుగుపెడితే ప్యాకప్ చెప్పినంతవరకూ అక్కడ నుంచి కదలరు.. చాలా అంకితభావంతో పనిచేస్తారు.

**'వారసుడు' సంక్రాంతికి వచ్చే సినిమాలకు పోటీ అంటున్నారు?**

ఇపుడు సినిమాలన్నీ పాన్‌ఇండియాలా అయిపోయాయి.. మన తెలుగు సినిమాలు కూడ అక్కడ హిట్స్ కొడుతున్నాయి.. సంక్రాంతి సినిమాల పండగ కూడ.. అన్ని సినిమాలను ప్రేక్షకులు ఆదరిస్తారు. వారసుడు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.. పండగకి పండగ లాంటి సినిమా.

**మీకు, విజయ్ మధ్య సెంటిమెంట్, ఎమోషన్స్, పోటాపోటీ సీన్స్ ఉన్నాయా?**

ఉన్నాయి.. ఒక ఫ్యామిలీలో అన్నదమ్ముల మధ్య ఎలాంటి పరిస్థితులు , గొడవులు ఉంటాయో అలాంటి సీన్స్ ఉంటాయి.

**డైరెక్టర్ వంశీపైడిపల్లితో పనిచేయటం ఎలా అన్పించింది?**

వంశీ పైడిపల్లి చాలా క్లారిటీతో ఉన్న దర్శకుడు.. ఫిల్మ్ మేకింగ్‌లో చాలా పర్ఫెక్షన్ ఉంటుంది. ఎక్కడా రాజీపడకుండా తీస్తారు.

**'అఖండ' లో విలన్‌గా చేసిన తర్వాత మళ్లీ ఇపుడు ఫ్యామిలీ రోల్ చేస్తున్నారు.. మున్ముందు ఇలాంటి పాత్రలు చేయటానికి ఆసక్తి చూపిస్తారా?**

అఖండ తర్వాత డిఫరెంట్‌గా ఉండాలని ఈపాత్ర చేశాను.. అలాంగే శంకర్‌గారి రామ్‌చరణ్ సినిమా చేస్తున్నాను. అందులో మరో డిఫరెంట్ క్యారెక్టర్.. డిఫరెంట్ క్యారెక్టర్ చేయాలనే ఆలోచన ఉంది.. కథ, క్యారెక్టర్ నచ్చితే కచ్చితంగా చేస్తాను.

**సంక్రాంతిని ఎలా సెలబ్రేట్ చేసుకుంటారు?**

సినిమాలు రిలీజ్ అవుతున్నాయి.. అన్నిసినిమాలు బాగా ఆడాలి.. అదే హ్యాపీ సంక్రాంతి



# గ్లామర్ రేంజ్ తగ్గేదేలే!

అందాల భామ రకుల్ ప్రీత్‌సింగ్.. ఒకవైపుసినిమాలు మరోవైపు ఫొటో షూట్స్‌తో ఫ్యాన్స్‌కు నిత్యం అందాల విందు వడ్డిస్తూ వస్తున్న సంగతి తెలిసిందే.. తన సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా ఎప్పటికపుడు అందంతో అట్రాక్ట్ చేసే ప్రయత్నం విదితమే.. ఇటీవల రకుల్ బీచ్‌లో ఎంజాయ్ చేస్తూ అందమైన ఫొటోలకు ఫోజులిచ్చింది. ఆ ఫొటోలను ఒకింత ఘాటుగానే అభిమానులతో పంచుకుంది.. అని స్టిల్స్ చాలా నాచురల్‌గా బ్యూటిఫుల్‌గా ఉన్నాయని కొందరునెటిజన్లు పాజిటివ్‌గానే స్పందిస్తున్నారు. అమ్మడు రేంజ్ అసలు ఏమాత్రం తగ్గలేదని అంటున్నారు. కెరీర్ పరంగాచూస్తూ రొటీన్‌గా కాకుండా కాస్త భిన్నమైన కథలను ఎంపిక చేసుకునే ప్రయత్నంలో ఉంది.. సక్సెస్‌లు, ఫెయిల్యూర్స్‌తో సంబంధం లేకుండా వరుసగా ప్రాజెక్టులను ఒకేచేస్తోంది. ఇదిలా ఉంటే అమ్మడు పూర్తిగా బాలీవుడ్‌కు పరిమితం అయ్యిందనే టాక్ కూడ విన్పిస్తోంది.

# సందీప్ కిషన్ మూవీ 'మైఖేల్'



ప్రామిసింగ్ హీరో సందీప్ కిషన్ తొలిసారి పాన్ ఇండియా చిత్రం మైఖేల్... రంజిత్ జయకోడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం పోస్టర్లు, టీజర్, ఇటీవల విడుదలై క్యూరియాసిటీని పెంచాయి.. సామ్ సిఎస్ సంగీతం అందించారు. తాజాగా చిత్రం విడుదల తేదీని మేకర్స్ ప్రకటిం చారు.. మైఖేల్ ఫిబ్రవరి 3న ప్రపంచ వ్యాప్తంగాఅనిన సౌత్ ఇండియన్ భాషలతో పాటు హిందీలో గ్రాండ్‌గా విడుదల కానుంది.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో ప్రధాన నటీనటులందరినీ రా, రస్టిక్ లుక్స్ లో ప్రజెంట్ చేశారు. సందీప్ కిషన్ ముఖంపై గాయాలతో కన్పిస్తుండగా, విజయ్ సేతుపతి సిగరేట్ వెలిగిస్తూ కన్పించారు.. గౌతమ్ మీనన్, దివ్యాంశ కౌశిక్, వరలక్ష్మీశరత్‌కుమార్, వరుణ్ సందేశ్, అనసూయ భరద్వాజ్ కూడ పోస్టర్‌లోకన్పించారు. పోస్టర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది.. ఈచిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, కరణ్ సి ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి కలిసి భారీస్థాయిలో నిర్మిస్తున్నాయి.. ఇది ప్రముఖ డిస్ట్రిబ్యూటర్‌భరత్ చౌదరి, పుస్కూర్ రామ్మోహనరావు జాయింట్ ప్రొడక్షన్ వెంచర్, నారా యణదాస్ కె.నారంగ్ సమర్పకులుగా ఉన్నారు. స్టార్ డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ విలన్‌గా నటిస్తున్నారు. వరలక్ష్మీశరత్‌కుమార్, వరుణ్ సందేశ్ కన్పించనున్నారు.

# 'భూతద్ధం భాస్కర్ నారాయణ'

పురుషోత్తం రాజ్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ , స్నేహల్ జంగాల, శశిధర్ కాశి, కార్తీక్ ముదుంబై సంయుక్తంగా మిలి యన్ డ్రీమ్స్ క్రియేషన్స్, మరియు విజయ సరాగ ప్రొడక్షన్స్ బ్యానర్లపై నిర్మించిన చిత్రం భూతద్ధం భాస్కర్ నారాయణ. డిఫరెంట్ కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలను చేస్తున్న యంగ్ హీరోశివ కందుకూరి ఈ సినిమాలో మెయిన్ లీడ్‌గా కన్పించబోతున్నారు. రీసెంట్‌గా ఈ చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈచిత్రంలో శివ కందుకూరి సరసన రాశీసింగ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఓం నమశ్శివాయ అనే అద్భుతమైన బ్యాగ్రౌండ్ మ్యూజిక్‌తో స్టార్ట్ అయిన ఈ మోషన్ పోస్టర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది..ఈచిత్రం ప్రస్తుతం ఎడిటింగ్ పనులు జరుపుకుంటోంది.. ఈచిత్రానికి శ్రీచరణ్ పాకాల, విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది..




# 'మన్మథరాజా' ట్రైలర్ విడుదల

మాక్ కింగ్స్ క్రియేషన్స్ పతాకంపై రోషన్, పూజ దే, అమీక్ష పవర్ హీరో, హీరోయిన్లుగా ఎండి అబిద్ దర్శకత ంలో ఎండి అహ్మద్ ఖాన్ నిర్మించిన చిత్రం మన్మథరాజా.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైన సందర్భంగా చిత్రం యూనిట్ ట్రైలర్ లాంచ్ వేడుకను నిర్వహించింది.. మాజీ ఎమ్మెల్యే నగేష్, అడిషనల్ డిఎస్పీ లక్ష్మణ్‌రావ , తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్, ఎంఎంఎస్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ దుబాయ్ వాజీద , డైరెక్టర్ ప్రసాద్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. అనంతరం అతిథులు మాట్లాడుతూ, ఈచిత్రం ట్రైలర్ చాలా బాగుందన్నారు. నిర్మాత ఎండి అహ్మద్‌ఖాన్ ఇంతకు ముందు చేసిన సినిమాలుహిట్ అయినట్టే ఇపుడు వస్తున్న ఈచిత్రం కూడ బిగ్ హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు.. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ,ఈచిత్రం మంచి హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. తాజాగా సినిమా అడెంట్ అనే హాస్పిటల్‌ను ఓపెన్ చేయటం జరిగిందని, అందులో ఇండస్ట్రీలో ఉన్న ప్రతి టెక్నీషియన్స్‌కు కార్డులు ఇస్తామన్నారు. వాటి దా ్వరా ఫ్రీ ట్రీట్మెంట్ ఇపి ్పస్తామన్నారు. దీన్నిఅందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత ఎండి అహ్మద్ ఖాన్, చిత్ర దర్శకుడు అబిద్, సంగీత దర్శకుడు త్రినాథ్ తదితరులు మాట్లాడారు.



# 'అల్లరి' నరేష్ 'ఉగ్రం'

'అల్లరి' నరేష్ హీరోగా విజయ్ కనకమేడల దర్శకత్వంలో రూపొందుతున్నచిత్రం ఉగ్రం.. నాంది వంటి సూపర్‌హిట్ తర్వాత ఈ ఇద్దరి క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్నరెండో చిత్రమిది.. ఇందులో అల్లరి నరేష్ ఫెరోషియస్ పాత్రలో కన్పించనున్నారు. ఈసినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది.. ఒక స్పెషల్ గ్లింప్స్ ద్వారా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిం చారు.ఆ వీడియోలో నరేష్ బైక్ నడుపుతూ ఇంటెన్స్‌గా కన్పించారు.. బైక్‌ను ఆపి తుపాకీ తీసుకుని గట్టిగా అరుస్తూ ఎవరినో కాల్చటం ఆసక్తికరంగా ఉంది. వీడియో చివల్లో ఏప్రిల్ 14న విడుదల తేదీని ప్రకటించారు. నరేష్ తన తుపాకీని ఒకరిపై గురిపెట్టిన పోస్టర్‌ను కూడ విడుదల చేశారు.. వీడియో, పోస్టర్ నరేష్ పాత్ర యొక్క వైల్డ్ క్యారెక్టర్‌ను తెలియజేస్తున్నాయి.. షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది, ప్రొడక్షన్ నెం5గా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈసినిమాలో అల్లరి నరేష్ సరసన మిర్నా హీరోయిన్‌గా నటిస్తోంది. కొందరు ప్రముఖ నటీనటులు సినిమాలో నటిస్తున్నారు.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు..




# నవ్వుతోనే ఫొటోకు సగం అందం!

'మహానటి' కీర్తి సురేష్ అందమైన నవ్వుతో కుర్రాళ్లను చూపుతిప్పుకోనివ్వదనే సంగతి విదితమే. కెరీర్‌లో ఆమె రేంజ్ పెరుగుతున్నకొద్దీ గ్లామర్ డోస్‌ను కూడ అంతే మొత్తం పెంచుతూ ఉందనే టాక్ ఉంది.. మహానటి చిత్రం తర్వాత పలు లేడీ ఓరియెంటెడ్ మూవీస్‌లో నటించి ప్రేక్షకుల, అభిమానుల మెప్పు పొందింది.. సినిమా సినిమాకు ఈ బ్యూటీరేంజ్ పెరుగుతూ వస్తోంది. అంతేకాదు అడపాదడపా ఫ్యాషన్ షో ఈవెంట్స్‌లో అందాల విందు వడ్డిస్తూనే ఉంది. తాజాగా ఆమె న్యూఇయర్ సెలబ్రేషన్స్‌ను విదేశాల్లోజరుపుకుందని తెలుస్తోంది..దీనికి సంబంధించిన కొన్ని ఫొటోలువైరల్‌అయ్యాయి.. ఆమె నవ్వుతోనే ఆ ఫొటోకు సగం అందం వచ్చేసిందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. కెరీర్ పరంగా చూస్తే ప్రస్తుతం ఈ అమ్మడిచేతిలో చాలా సినిమాలున్నాయి. నాచురల్‌స్టార్ నాని మూవీ 'దసరా' రిలీజ్‌కు రెడీ అయ్యింది..



# చండీఘర్ చిన్నోడు... తెలుగు తెరకు సరికొత్త యంగ్ విలన్

సినిమా పరిధి ఇపుడు బాగా పెరిగింది.. తెలుగు సినిమా, ఇపుడు ఇండియన్ సినిమాగా ఎదిగింది.. దీంతో పలు భాషల నటీనటులు తెలుగు సినిమాల్లో నటించి ప్రేక్షకుల అభిమానం పొందాలని , మంచి పేరు తెచ్చుకోవాలని ఎంతో ఉత్సాహం చూపిస్తు న్నారు.. ఆ కోవలో తెలుగు సినిమాల్లో నటుడిగా తన అదృష్టాన్ని పరీక్షించుకోవటానికి వచ్చారు పంజాబీ పోరడు ప్రీత్ షేర్ గిల్. పంజాబ్ యూనివర్సిటీ నుంచి థియేటర్ ఆర్ట్సలో ఎంఎ పట్టా పొందారు.. వార్నింగ్, ఎక్కో మీక్కే, నిడర్, ఖిడారి అనే నాలుగు పంజాబీ సినిమాల్లో యంగ్ విలన్‌గా నటించారు. అంతేకాదు రంగ స్థలం మీద 25 పంజాబీ నాటికలు, నాటకాలోల నటించి మంచి నటుడిగా పేరతెచ్చుకు న్నారు.. మిక్స్డ్ మార్షల్ ఆర్ట్సలో జాతీయస్థాయిలోరెండు మెడల్స్ సంపాదించారాయన.. ఈ చండీఘర్ చిన్నోడికి కరాటేలో కూడప్రవేశం ఉంది.. ఇలా నటన, ఫైట్స్‌లో చక్కని శిక్షణ పొంది తనకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవటానికి రెడీ అయ్యాడరు.. ప్రస్తుతం మదర్ ల్యాండ్ అనే వెబ్‌సిరీస్, ఒక హిందీ సినిమాలో నటిస్తున్న ప్రీత్ గిల్ తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు హైదరాబాద్ తెలుగు సినిమా రంగానికి వచ్చారు.. పలువురు దర్శకులను కలిశారాయన. దీంతో పలువురు దర్శక,నిర్మాతలు ప్రీత్ గిల్‌కు తమ సినిమాల్లో మంచి పాత్ర ఇవ్వటానికి సుముఖత వ్యక్తం చేశారు. తనకు ఇచ్చిన పాత్రకు తన నటనతో పూర్తిన్యాయంచేస్తానని ప్రీత్ గిల్ పేర్కొన్నారు.



# ఆంధ్ర, కర్ణాటక సరిహద్దుల్లో ప్రేమకథ: 'లవ్‌రెడ్డి'



గీతాన్స్ ప్రొడక్షన్స్, సెహెరి స్టూడియో, ఎమ్జీఆర్ ఫిలిమ్స్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం లవ్‌రెడ్డి. అంజన్ రామచంద్ర, శ్రావణి రెడ్డి హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఆంధ్ర, కర్ణాటక సరిహద్దుప్రాంతంలో జరిగే స్వచ్ఛమైన ప్రేమకథగా తెరకెక్కుతున్న ఈచిత్రంతో స్మరన్ రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతు న్నారు. హేమలతారెడ్డి, మదన్‌గోపాల్ రెడ్డి, ప్రభంజనం రెడ్డి, నాగ రాజు బీరప్ప సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. ఈచిత్రం గ్లిమ్స్‌ను దర్శకుడు ప్రశాంత్ వర్మ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. లవ్‌రెడ్డి గ్లిమ్స్ చాలా ఫ్రెష్‌గా ఉందన్నారు. నాకు కూడ ఒక లవ్ స్టోరీ చేయాలని అన్పిస్తోందన్నారు.. ఈ గ్లిమ్స్ చూస్తుంటే యంగ్ టీం కలిసి చేస్తున్న ఈసినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. డైరెక్టర్ స్మరణ్ మాట్లా డుతూ, ఒక స్వచ్ఛమైన ప్రేమకథ లవ్‌రెడ్డి అన్నారు. అన్నిసెక్షన్ ఆడియెన్స్‌కు కనెక్ట్ అయ్యేలా ఈసినిమా ఉంటుందన్నారు.. త్వరలో టీజర్ రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామన్నారు. ఈసినిమాకు సపోర్ట్‌చేస్తున్న నిర్మాతలకు, ఇతర టెక్నీషియన్లకు ముఖ్యంగా హీరో అంజన్ రామచంద్రకు కృతజ్ఞతలు అని అన్నారు. హీరో అంజన్ రామచంద్ర మాట్లాడుతూ, లవ్‌రెడ్డి టైటిల్ లోగోను నందమూరి బాలకృష్ణగారు ఆవిష్కరించారని అన్నారు.సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. దర్శకుడు స్మరన్ కథను నడిపిన విధానం బాగుందన్నారు. ఒక మంచిసినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

# వైఫల్యాలనే పాఠాలుగా మలుచుకుని..



**జీవితంలో అనుకున్నవి సాధించలేకపోయామని కుంగిపోయే వారే ఎక్కువ. లేదంటే సర్దుకుపోతారు. కానీ, వైఫల్యాలనే పాఠాలుగా మలుచుకుని అవకాశాల్ని సృష్టించుకునే వారు తక్కువే. అలాంటి వ్యక్తుల కోవలోనే చెందుతారు తిరుపతికి చెందిన డాక్టర్ ఎ.శ్రీదేవి. సృజనాత్మక ఆలోచనలే పెట్టుబడిగా ప్రకృతే ముడిసరుకుగా.. తన ఇంటినే ప్రయోగశాలగా మలుచుకుని వినూత్న వ్యాపారంలో దూసుకుపోతున్నారు.**

అవకాశాలు రావడం లేదని బాధపడుతూ కూర్చున్నా, వచ్చిన అవకాశం అనుకూలంగా లేదని కుంగిపోయినా.. జీవితం అక్కడే ఆగిపోతుంది. అందుకే ఓటమి నుంచి కలిగే బాధనే పంతంగా మార్చుకున్నా. మాది గుంటూరు. మధ్యతరగతి కుటుంబం. నాన్న రైల్వేలో పనిచేసి పదవీ విరమణ తీసుకున్నారు. అమ్మ గృహిణి. అధ్యాపక వృత్తిలో స్థిరపడాలన్నది నా చిన్ననాటి కోరిక. 2007లో అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వ విద్యాలయంలో మైక్రోబయాలజీలో 'బయో ఇథనాల్ తయారీలో ఎంజైమ్స్ పాత్ర'పై పిహెచ్‌డి చేశా. మరుసటి ఏడాది తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో నెలకు రూ.18వేల వేతనానికి టీచింగ్ అసిస్టెంట్‌గా చేరా. 2013లో దాన్ని రూ.15 వేలకు కుదించారు. బాధ్యతలు పెరిగే కొద్దీ ఆ మొత్తం సరిపోయేది కాదు. దాంతో డిగ్రీ కళాశాల అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేశా. ఏదో సాధించాలన్న పంతాన్ని మాత్రం పెంచింది.

**అదే నా తొలి విజయం..** ఉద్యోగానికి రాజీనామా చేశా. రాత్రింబవళ్లూ కష్టపడి చదివి అదే విశ్వవిద్యాలయంలో అయిదేళ్లకు గాను రూ.33 లక్షల ఉపకారవేతనంతో పోస్ట్ డాక్టోరల్ వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నా. నా భర్త కూడా ప్రోత్సహించారు. అలా 2019లో వ్యాపారంలోకి అడుగుపెట్టా. ఇది చేపలు, రొయ్యలకు ఉపయోగపడే పోషకాలు, చేపల చెరువుల్లోని వ్యర్థాలను శుద్ధి చేసే బ్యాసిల్లస్ అనే బ్యాక్టీరియాను అభివృద్ధి చేసే ప్రాజెక్టు. దీన్ని కేంద్ర పరిశోధన సంస్థ డిఎస్టఇ స్వనిధి ప్రయాస్ ద్వారా సంపాదించా. నేను చదివిన మైక్రోబయాలజీకి సంబంధించిన సబ్జెక్టు కావడంతో చొరవగా ముందడుగు వేశా. నెల్లూరు జిల్లాలో ఈ ఉత్పత్తులకు మంచి ఆదరణ లభించింది. ఇది నా తొలి విజయం.

**వ్యర్థాల నిర్వహణతో..** నెల్లూరు నుంచి తిరుపతికి తరచూ వెళ్లొస్తూ ఉండేదాన్ని. ఆ సమయంలో రహదారికి ఇరువైపులా ఉన్న ఫుడ్ ప్రాసెసింగ్ కర్మాగారాల దగ్గర దుర్వాసన వచ్చేది. ఎందుకిలా జరుగుతోందా అని ఓ మామిడి జ్యూస్ కర్మాగారానికి వెళ్లి పరిశీలించా. రసం తీసిన మామిడి టెంకలు, తొక్కలను ఒక్కచోటే నిల్వ చేయడం వల్ల వచ్చిన సమస్య అని గుర్తించి.. అలా రాకుండా వారికి సూచనలు చేశా. టెంకలు, తొక్కల నుండి కారుతున్న ద్రావణంపై పరిశోధనలు చేశా. ఆ దుర్వాసనను అరికట్టి టెంకలను శాస్త్రీయ పద్ధతుల్లో ఎరువుగా మార్చగలిగా.

**20 లక్షల ప్రాజెక్టు...** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 25కు పైగా మామిడి కర్మాగారాలున్నాయి. వీటి నుంచి సీజన్‌కు 400 టన్నుల వరకు వ్యర్థాలు వస్తుంటాయి. టొమాటో, బొప్పాయి, కర్బూజ, అరటి వంటివీ ప్రాసెసింగ్ చేస్తున్నారు. వాటి వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతుల్లో ట్రీట్మెంట్ చేస్తే ఆ కర్మాగారాల దగ్గర వాతావరణ, జల కాలుష్యాన్ని నియంత్రించొచ్చు. మంచి పోషకాలతో కూడిన సేంద్రియ ఎరువులను తయారు చేయచ్చనే ఆలోచన వచ్చింది. కేంద్ర వ్యవసాయశాఖ వ్యవసాయాధారిత అంకుర సంస్థల ఏర్పాటు, అభివృద్ధికి గ్రాంటు రూపంలో ఆర్థిక సహకారం అందిస్తుందని తెలిసింది. వెంటనే తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో శాస్త్రవేత్తలను సంప్రదించా. వారు కొద్దిపాటి శిక్షణ ఇచ్చారు. ఆ తర్వాత అంకుర సంస్థల ప్రతిపాదన పోటీలో నెగ్గి రూ.20లక్షల గ్రాంటు అందుకున్నా. ఓ వైపు ప్రయోగాలు చేస్తూనే.. వ్యవసాయ, ఫుడ్ ప్రాసెసింగ్ కర్మాగార వ్యర్థాల ట్రీట్మెంట్ ద్వారా ఏడుగురికి ఉపాధి కల్పిస్తూ, పెద్ద మొత్తంలో ఆర్జిస్తున్నా. మా వారు డాక్టర్ జి. నరసింహ. ఎస్వీయూ వైరాలజీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్. మాకు ఒక పాప లక్ష్మీహారిక. పదో తరగతి చదువుతోంది. ❑

# 20వ పాశురం

## తిరుప్పావై



**'ముప్పత్తుమూవర్ అమరర్కుమున్ శెన్రు,**
**కప్పమ్ తవిర్కుమ్ కలియే !**
**తుయిలెళాయ్,**
**శెప్పముడైయాయ్! తిఅలుడై యాయ్! శెత్తార్కు**
**వెప్పం కొడుక్కుమ్ విమలా! తుయిలెళాయ్**
**శెప్పన్న మెన్ములైచ్చెవ్వాయ్ చ్చిఱు మరుఙ్గుల్**
**నప్పిన్నైనఙ్గాయ్! తిరువే! తుయిలెళాయ్**
**ఉక్కముమ్ తట్టొళియుమ్ తన్దున్ మణాళనై**
**ఇప్పోతే యెమ్మై నీరాట్టేలో రెమ్బవాయ్**

**భావం:** ముప్పది మూడుకోట్ల దేవతలకు ఆపద వచ్చునేమోయని, వారి భయమును పోగొట్టు టకై శత్రువులనుభయపెట్టువాడు, మనోవ క్కాయ కర్మలచేతఆశ్రితశత్రువులకు భయ జ్వరము కలిగించువాడు. బలము గలవాడు అయిన ఓ కృష్ణా మేల్కొనుము' 'బంగారు చెండులవంటి మరియు సుకుమారమైన స్థనసౌందర్యముకల ఎర్రని పెదవులుకల సన్నని నడుము కల లక్ష్మీసంపన్నురాలా! నీలా! నిద్ర మేల్కొని నడిచిరావమ్మా! విసనకర్ర మరియు అద్దము ఇవ్వమ్మా! నీ వల్లభుని మాతో స్నానమాడు టకు ఒప్పించవమ్మా!' అని వెలుపలి గోపికలు నీలాదేవిని కోరుతున్నారు.

**ఫలం :** అన్యోన్యదాంపత్యం. ❑

# కెమెరా ఫోబియా ఉందా!

**కొందరికి కెమెరా ముందుకెళ్లాలంటే భయంగా ఉంటుంది. తెగ సిగ్గుపడుతుంటారు. దానివల్ల జీవితంలోని మధుర క్షణాలను జ్ఞాపకాలను జ్ఞాపకాలుగా దాచుకోలేకపోతున్నామని తర్వాత ఫీలవుతుంటారు. మరి కెమెరా ఫోబియా పోవాలంటే ఏం చేయాలంటే.. ఇవి పాటించండి.**

**అందం గురించి భయం వద్దు ..** ముఖ్యంగా చాలా మందికి ఫొటోలు దిగాలంటే ఎలా ఉన్నానో.. ఇతరులు ఏమనుకుంటారో అని భయపడుతుంటారు. అందం గురించి ఆందోళన చెందుతుంటారు. మీరు ఊహించినట్టుగా ఎదుటివారు మీ అందం గురించి తప్పుగా అనుకోరని ఇటీవల ఓ అధ్యయనం వెల్లడించింది. ధైర్యంగా, చిరు నవ్వుతో కెమెరా ముందు నిలబడితే అందంగా కనబడతారని వెల్లడించింది. అందుకే ఎవరైనా ఫొటో తీస్తానంటే అందం గురించి ఏమనుకుంటారోనని భయపడాల్సిన అవసరం లేదు. చిరునవ్వుతో ఫొటోకు రెడీ అయిపోండి.

**చిరునవ్వే అందం ..** ఫొటో దిగాలంటే కొందరు ముందుగా చాలా రెడీ అవుతుంటారు. హడావుడి చేస్తుంటారు. ఇలా చేయడం వల్ల భయం మరింత ఎక్కువవుతుంది. అందుకే ప్రశాంతంగా ఉండాలి. మీ కళ్లు, ముఖ కవళికల వల్ల ఫొటోలో అందంగా కనపడతారు. అందుకే ముఖంపై నవ్వు ఉంటే ఎంతో అందం గా ఫొటోలో ఉంటారు. ఇది గుర్తుంచుకొని చిరుమందహాసం చిందస్తూ ఉండాలి.

**ఆత్మ విమర్శ తగ్గించుకోవాలి ..** చాలా సార్లు ఫొటోలో మిమ్మల్ని మీరు చూసుకొని బాగాలేదను కుంటారు. ఎందుకు బాధ పడకుండా కారణాలను చూడాలి. ఒక్కోసారి కెమెరా సరిగా ఉండదు. కెమెరా మిర్రర్ మోడ్ లో ఉన్నప్పుడు ఫొటో రివర్స్‌లో పడుతుంది. అలాంటప్పుడు ఫొటో




తేడాగా ఉంటుంది. అలాగే వీడియో రికార్డ్ చేసినప్పుడు స్వరంలో కూడా మార్పులు వస్తాయి. అంతమాత్రన గొంతు సరిగా లేనట్టుకాదు.

**కొనిసార్లు కెమెరా నుంచి తపిపంచుకోలేదు..** పార్టీలు వేడుకల్లో ఎవరెప్పుడు ఫొటోలు తీస్తారో అనే భయంతో ఉంటారు. ఆనంద క్షణాలను కోల్పోతారు. ఏదో ఒక గదిలో దాక్కుంటారు. కానీ ప్రస్తుతం అందరి దగ్గర స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి. మీరు తెలియకుండానే మీ స్నేహితులుఫొటోలు తీయగలరు. వాటిని ఫేస్‌బుక్ వంటి సామాజిక మాద్యమాల్లో పోస్ట్ చేయగలరు. అందుకే ఇది గుర్తుంచుకొని ఫొటోలు దిగేందుకు మీరే సిద్ధమవ్వాలి.

**మౌనం వీడాలి ...** మీరు అందర్లోకి వచ్చేందుకు ఇబ్బందికరంగా అనుకుంటుండొచ్చు. కానీ ప్రపంచాన్ని పరిశీలిచడానికి దాన్ని అవకాశంగా భావించాలి. సంతోషంగా ఉండేందుకు చాలా కారణాలు ఉంటాయి. మీరు మౌనంగా ఉండాల్సి అవసరం లేదు. అందరితో కలవాలి. దీనివల్ల ఇతరులతో ఫొటోలు దిగే సమయంలో ఇబ్బందిగా ఉండదు. ❑

# బ్రేక్‌ఫాస్ట్ బ్రెడా..



చాలామంది బ్రెడ్‌ని ఎంతో ఇష్టంగా తింటారు. త్వరగా అయిపోయే బ్రేక్‌ఫాస్ట్‌లలో బ్రెడ్ రెసిపీస్ ముందుంటాయి. అందుకే వీటిని ప్రిపర్ చేస్తారు. కానీ, ఇలా తినడం వల్ల ఆరోగ్యానికి మంచిది కాదని తేలింది. బ్రెడ్.. ఈ మాట వినగానే కొంతమంది పేషెంట్స్ తినే తిండి అంటే.. మరికొంత మంది బ్రెడ్‌ని ఎన్ని రకాలుగానైనా చేసుకుని తినొచ్చని సంతోషపడతారు. అయితే, ఏది ఏమైనా త్వరగా తయారయ్యే రెసిపీస్‌లో బ్రెడ్ వంటకాలు ముందుంటాయి. అందుకే క్షణం తీరిక లేని మహిళలు ఉదయాన్నే ఎంతో బ్రేక్‌ఫాస్ట్ చేయ డానికి ఆసక్తి చూపిస్తారు. అయితే బ్రెడ్ రెసిపీస్‌ని ఉదయాన్నే తీసుకోవ డం మంచిది కాదంటు న్నారు. నిపుణులు.. దీని వల్ల అసిడిటీ సమస్యలు రావ డమే కాకుండా.. డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు కూడా తలెత్తుతాయని చెబుతున్నారు. దీనిని కారణం లేకపోలేదు. బ్రెడ్‌లో గ్లూటెన్ అనే ఆమ్లం ఉంటుంది. ఇది మెదడుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని చెబుతున్నారు. కాబట్టి ఉదయాన్నే బ్రెడ్ తీసుకోవడం వల్ల మెదడు పనితీరు తగ్గుతుందని. ఒత్తిడి పెరుగు తుందని చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో తప్పకుండా తీసు కోవాలంటే మాత్రం.. ఇది తీసుకున్న వెంటనే పండ్లు తీసుకుంటే సరి అని చెబుతున్నారు. అయితే .. అది కూడా రెగ్యులర్ వద్దని చెబు తున్నారు. ❑

## చెలి చిట్కా

క్యాలీఫ్లవర్‌తో వంటకాలు చేసేటప్పుడు అందులో కాసిని పాలు కలిపితే వంట మరింత రుచిగా ఉంటుంది. ❑

# నల్ల ఉప్పుతో అందం..

చర్మ సౌంద ర్యాన్ని పెంచే గుణాలు నల్ల ఉప్పులు బోలెడు.. అవేటంటే..

నల్ల ఉప్పు చర్మాన్ని సూక్ష్మ క్రిముల నుంచి, ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. శిరోజాలకు నల్ల ఉప్పును పట్టిస్తే నల్లగా నిగ నిగలాడుతాయి. ఆరోగ్యంగా ఉంటాయి.

- పాదాల దగ్గరి చర్మం పగుళ్లు ఏర్పడి ఇన్‌ఫెక్షన్ బారిన పడ్డ తాయి. దాం తో పాదాలు బాగా నొప్పి పెడు తుంటాయి. అలాంటప్పుడు సగం బకెట్ నీళ్లలో కాస్త నల్ల ఉప్పువేసి ఆ నీటిలో పాదాలను పదేహేను నిమిషాలు ఉంచాలి. తరువాత పాదాలను బయటకు తీసి సున్నితంగా స్క్రబ్ చేయాలి. ఇలా చేయడం వల్ల పాదాలు సాంత్వన పొందుతాయి.



- నల్ల ఉప్పు సహజసిద్ధమైన స్క్రబ్బర్, శీతా కాలంలో కొద్ది నల్ల ఉప్పును చర్మంపై సున్నితంగా రుద్ది నీటితో శుభ్రం చేసుకుంటే మొటిమలు, బ్లాక్‌హెడ్స్ రావడం, చర్మం పొడి బారడం వంటి సమస్యలు తలెత్తవు.
- చుండ్రు సమస్యకు నల్ల ఉప్పు బాగా పనిచేస్తుంది. జుట్టుకు నల్ల ఉప్పు రుద్దుకుని పది నిమిషాలయ్యాక కడుక్కుంటే చుండ్రు తగ్గిపోతుంది. ❑

# వంటింట్లో ఆరోగ్య దినుసులు

## పసుపు



పసుపుకు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిం చడంలో ఎంతో ఉపయోగపడు తుదంది. శరీరం లోని రక్తాన్ని శుద్ధి చేయడమే కాకుం డా, కఫం, వాత, పిత్తం రోగాలను నయం చేసే గుణం కలిగి వుంది. అలాగే మహిళ ల ఈ పసుపులో అలోవెరా గుజ్జుని కలుపుకుని ముఖానికి రాస్తే ముఖారవిందం పెరుగుతుంది. పసుపును వేడి నీటిలో లేదా పాలలో కలుసుకుని సేవిస్తే జలుబు, పొడ దగ్గు లాంటివాటికి ఉపశమన లభించి.. గొంతులో, ఊపిరితిత్తుల్లో పేరుకుపోయిన కఫం బయటకు వచ్చేస్తుంది.

## జీలకర్ర



**జీలకర్ర** జీర్ణక్రియను సాఫీగా ఉంచుతుంది. కడుపు ఉబ్బరంగా ఉండటం. ఆహారం తినేందుకు మనస్కరించకపోవడం, ఆజీర్తి లాంటి వాటితో సతమతమౌతుంటే జీలకర్ర సేవిస్తే ఉపశమనం కలుగుతుంది. ఈ జీలకర్రని నిమ్మరసముతో కలిపి సూర్యోదయం, సూర్యాస్తమ సమయాల్లో తింటే.. తలతిరుగుడు, కడుపులోని వేడి మొదలగు పైత్యరోగాలు తగ్గుతాయి.

## మెంతులు



**మధుమేహ** రోగులకు మెంతులు ఎతో ఉపయోగకరంగా ఉందంటున్నారు వైద్యులు. ప్రతిరోజుజు మెంతులు తీసుకోవడం లన రక్తం పలుచగా తయారువుతుంది. పరిగడుపున మెంతులను నీళ్లతో కలిపి తీసుకుంటే మోకాళ్ల నొప్పులతో పాటు మధుమేహ వ్యాధి అదుపులో వుం టుంది. వీటితోపాటు శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వును కరిగించడంలో ఇవి ఉపయోగ పడతాయి.

## ధనియాలు



**ధనియాలు** జీర్ణక్రియ సమస్యలకు ఒక చికిత్స గా ఉంటాయి. అంతేకాకుండా, ధనియాల కషాయంలో పంచదార కలిపి తాగితే మంచి నిద్ర వస్తుంది. ధనియాలు, జీలకర్ర, మిర్చి, కరివేపాలను నేతిలో వేయించి ఉప్పు కలిపి భద్రపరిచి ప్రతిరోజూ అన్నంతో తింటే రుచి పెరుగు తుంది. జీర్ణశక్తి పెరుగుతుంది. ధనియాలను పేస్టులాగా మెత్తగా నూరి తలమీద పూవేసుకుంటే తలనొప్పి వేడి తగ్గుతాయి

## ఆవాలు



**ఆవాలు** జీర్ణవ్యవస్థను వృద్ధిచేస్తాయి. ప్రతిరోజూ నాలుగు గ్రాముల నల్ల ఆవాలను మింగి నీరు తాగితే జీర్ణశక్తి వృద్ధి చెందుతుంది. మల బద్ధకం పోతుంది. ఇవి మైగ్రేన్ తలనొప్పి ఉపశమనానకి కూడా ఎంతో ఉపయోగపడుతాయి. వీటిని నీటితో కలిపి మెత్తగా నూరి తలనొప్పి వస్తున్న వైపు లేపనంగా రాస్తే మైగ్రేన్ నొప్పి తగ్గిపోతుంది. జలుబు వల్ల ముక్కు నుంచి నీరుకారుతుంటే పాదాలపైన, పాలకాంద ఆవాల తైలాన్ని రాస్తే తెల్లారేకి మంచి గుణం కనిపిస్తుంది. అంతేకాకుండా, వాంతులు తీవ్రంగా వున్నప్పుడు ఆవాల పిండిని నీటితో కలిపి తాగితే వాంతి రావడం ఆగిపోతుంది. ఆ తర్వా నల్ల ఆవాల పిండిని తడిచేసి పొట్టమీద రాయాలి.

# బరువు తగ్గించే తమలపాకు

బరువు తగ్గించే తమలపాకు పెళ్లి, పేరంటం లాంటి సందర్భాలూ సంప్రదాయాల్లో తమలపాకులు ఉండితీరాల్సిందే! విందు భోజనం తర్వాత తాంబూలం సేవించామంటే స్వర్గసౌఖ్యం అనుభూతి కొచ్చినట్టే ఉంటుంది. ఇంతకీ తమల పాకులో ఆరోగ్యాన్ని సంరక్షించే సుగుణాలెన్ని ఉన్నాయో తెలుసా..



- బకెట్ నీళ్లలో ఒక తమల పాకును తుంపి వేసి అరగంట తర్వాత స్నానం చేస్తే దేహానికి మరింత స్వచ్ఛత చేకూరుతుంది. రోజంతా చెమట వాసన రాదు. సాయంత్రం వేళ ఈ ఆకుతో మరిగించిన నీళ్లను చల్లార్చి ముఖం కడుక్కుంటే ఎంతో తేటగా ఉంటుంది.
- తమలపాకును నూరి రాయడం ద్వారా చర్మం ఎర్రబారడం, పేలడం, దద్దుర్లు లాంటి సమస్యలను నివారించవచ్చు.
- ఇది జిహ్వకు రుచిని కలిగించడమే కాదు, ఆహారాన్ని తేలిగ్గా జీర్ణం చేస్తుంది. మలబద్దక సమస్య ఉత్పన్న కాదు.
- రెండు తమలపాకులు నూరి మల్తానీ మట్టితో జతచేసి తగినన్ని నీళ్లు కలిపి ఫేస్ ప్యాక్ వేసుకుంటే ముఖానికి నునుపుదనం రావడంతో పాటు ఒంట్లో వేడి తగ్గుతుంది.
- ఇందులో ఉన్న కాల్షియం ఎముకలు, దంతాలకు మేలు చేస్తే, సి-విటమిన్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. రైబోఫ్లేవిన్ నోటిపూత లాంటి సమస్యలు రానివ్వదు.
- యాంటీ బ్యాక్టీరియల్ గుణాలున్నందున పుండ్లు, గాయాలు, కాలిన బొబ్బలు, ఫంగల్ ఇన్‌ఫెక్షన్లకు మంచి ఔషధం.
- ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాల వల్ల బ్రాంకైటిస్, ఉబ్బసం లాంటి శ్వాసకోశ ఇబ్బందులు అదుపులో ఉంటాయి.
- మధుమేహాన్ని నియంత్రిస్తుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. తలనొప్పి, కడుపులో అల్సర్లు, కీళ్లనొప్పులు తగ్గుతాయి. బరువు తగ్గడంలో ఉపయోగపడుతుంది. మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. అన్నింటికీ మించి తాజాదనాన్ని, ఆహ్లాదాన్ని కలిగిస్తుంది.
- ఇంత మేలు చేసే తమలపాకు మోతాదు మించితే క్యాన్సర్ లాంటి మహమ్మారితో సహా అనేక అనారోగ్యాలకు కారణమవు తుంది. ❑

## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్: cheli@vaartha.com

# ముత్యాల ముగ్గు

**17 చుక్కలు**
**1 వచ్చే వరకు**
**( చుక్క వదిలి చుక్క)**





**డి. విజయదుర్గ**
**పోతావరం**
**తూ.గో. జిల్లా**





**ఎం.ధనలక్ష్మి**
**కల్లూరిపల్లి**
**నెల్లూరు జిల్లా**

**15 చుక్కలు**
**1 వరుసలు**
**సరి చుక్కలు**

## ఐపిఎల్‌కుముందే 'ముంబయి ఇండియన్స్'కు షాక్

**ముంబయి:** క్యాష్‌రిచ్‌లీగ్ ఐపిఎల్2023 ప్రారంభానికిముందే ముంబయి ఇండియన్స్‌కు షాక్ తగిలింది. మినీవేలంలో భారీ ధరకు కొనుగోలుచేసిన ఆసీస్ ఆల్‌రౌండర్ కామెరూన్‌కు గాయం కావడంతో ఆతడు జట్టులోకి రావడం అనుమానంగానే ఉంది. దక్షిణాఫ్రికాతో ఆడిన టెస్టుసిరీస్‌లో యువ ఆల్‌రౌండర్ గ్రీన్ చేతివేలు విరిగింది. అయినా లెక్కచేయకుండా గ్రీన్ అద్భుతంగా రాణించాడు. మ్యాచ్‌ముగిసిన తర్వాతెక్స్‌రేతీస్తే వేలు ఎముక విరిగిందని తేలింది. ఫిబ్రవరిలో భారత్ వేదికగాజరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోను ఆడటం అనుమానమేనని తేలింది. అయితే ఆసిరీస్‌కు గ్రీన్‌కోలుకుంటాడని అంచనా. అనతికాలంలోనే జట్టులో కీలకసభ్యుడిగా ఎదిగిన గ్రీన్‌సేవలు ఈసిరీస్‌లో కీలకం అవుతాయని అందరూ భావించారు.



బిసిసిఐకి తాజాగా రాసిన లేఖలో గ్రీన్ కోలుకొని బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఆడితే తర్వాత కనీసం నాలుగు వారాలపాటు ఆతడు బౌలింగ్‌చేయడానికి వీల్లేదని వైద్యుల సూచనమేరకే ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దీనితో ఒకవేళ ఐపిఎల్‌లో ఆతడు ఆడినా టోర్నీ ఆరంభ దశంలో ఆతడు బౌలింగ్‌చేయడం వీలుపడదు. ఏప్రిల్ 13 తర్వాతమాత్రమే ఆతని బౌలింగ్‌సేవలు అందుబాటులోకి వస్తాయి. బిసిసిఐ సిఇఒ, ఐపిఎల్ సిఒఒ హేమంగ్ అమిన్‌నుంచి అన్ని ఫ్రాంచైజీలకు ఇమెయిల్ వచ్చింది. క్రికెట్ ఆస్ట్రేలియా అందించిన సమాచారం మేరకు కామెరనూన్‌గ్రీన్ ఈ టోర్నీమొత్తం అందుబాటులో ఉంటాడు. చఅయితే బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో నాలుగుటెస్టుమ్యాచ్‌ల్లో ఆడితే చివరిటెస్టు పూర్తయిన నాలుగు వారాలు బౌలింగ్ వీలుకాదని చివరి టెస్టుమ్యాచ్ మార్చి 9నుంచి 23వరకూ జరుగుతుందని తెలిపారు. క్రికెట్ ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్‌బోర్డుతోసహా అన్ని బోర్డులు కూడా ఇపుడు ఐపిఎల్‌లో తమ ఆటగాళ్ల వర్క్‌లోడ్‌ను పర్యవేక్షిస్తు కొత్తపాలసీలు తెచ్చాయి. అదేబాటలో బిసిసిఐకూడా నడిచింది.



# కోహ్లీ, రోహిత్‌తోనే వరల్డ్‌కప్ గెలవలేం!

## మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్

**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ,మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీలతోనే ప్రపంచకప్ గెలవలేమని దిగ్గజ ప్లేయర్ కపిల్‌దేవ్ అన్నాడు. ఇద్దరు లేదా ముగ్గురు ఆటగాళ్లపై ఆధారపడితే మెగా టోర్నీలు గెలవడం కష్టమన్నాడు. జట్టులో కనీసం నలుగురునుంచి ఐదుగురు మ్యాచ్ విన్నర్లు ఉండాలని ఆదిశగా టీమిండియా ప్రణాళికలు ఉండాలనిసూచించాడు. ఈ ఏడాది టీమిండియా సొంతగడ్డపై వన్డేప్రపంచకప్ ఆడుతుంటే వచ్చే ఏడాది టి20 ప్రపంచకప్‌సైతం సిద్ధం అవుతోంది. ఈ రెండుమెగా టోర్నీలకు బిసిసిఐ ఇప్పటికే 20 మందిని జట్టుగా కూర్చింది. కోహ్లీ, రోహిత్ లాంటి ఆటగాళ్ల నాయకత్వంలో భారత్ ఐసిసి టోర్నీల్లో దిగినా గడచిన 13 ఏళ్లుగా ఒక్క టైటిల్‌కూడా గెలవలేదు. ఈ క్రమంలోనే ఈసారి ఎలాగైనా విజేతగా నిలవలాని భావిస్తున్న టీమిండియా మేనేజ్‌మెంట్ అందుకు కావాల్సిన కసరత్తులుచేస్తోంది. వచ్చే వరల్డ్‌కప్‌లో గెలవాలంటే కోహ్లీ, రోహిత్‌లాంటి ఆటగాళ్లపై ఆధారపడకూడదని కపిల్‌దేవ్‌సూచించాడు.వీరితోపాటు ఇద్దరుముగ్గురిపైనే ఆధారపడితే భారత్‌జట్టు వరల్డ్‌కప్ గెలిచే వీలులేదని కపిల్ స్పష్టంచేసాడు.జట్టులో ఐదారుగురు మ్యాచ్ విన్నర్లు ఉండేటట్లుటీమ్‌ను సిద్ధంచేయాలని మేనేజ్‌మెంట్‌కు సూచించాడు. ఒకవేళ కప్ గెలవాలని అనుకుంటే కోచ్, సెలక్టర్లు,జట్టుమేనేజ్‌మెంట్ కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాలని వ్యక్తిగతప్రయోజనాలుపక్కనపెట్టి జట్టుగురించి ఆలోచించాలని కపిల్‌దేవ్ చెప్పాడు. యువ ఆటగాళ్లతో జట్టును బిల్డప్‌చేయాలని సూచించాడు. ఇక బిసిసిఐ కూడా టి20ల పరంగా సీనియర్లను పక్కనపెట్టింది. హార్ధిక్ పాండ్యా లీడర్‌షిప్‌లో యువఆటగాళ్లను పొట్టి ఫార్మాట్‌కు ఎంపికచేస్తోంది. వన్డేల్లోమాత్రం రోహిత్, కోహ్లీ, శిఖర్‌ధావన్ తదితరులు ఇప్పటికీ కీలకంగాఉన్నారు.టాపార్డర్‌లో ఈముగ్గురు కీలకంగాఉన్నారు.వరల్డ్‌కప్ గెలవాలంటే భారత్‌కుజడేజా,బుమ్రాకూడాముఖ్యం కానున్నారు.



## పంత్‌కారులో కిట్స్ అప్పగించిన టీనేజర్స్‌కు ప్రశంసలు

**డెహ్రాడూన్:** రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఉత్తరాఖండ్‌క్రికెటర్ రిషబ్‌పంత్‌ను ప్రమాదంలో రక్షించిన ఇద్దరు యువకులు ఆసుపత్రిలో పంత్‌ను పరామర్శించారు. పంత్‌ను రజత్,నిషూ అనే ఇద్దరు యువకులు డ్రైవర్‌తోపాటు కాపాడి ఆతడి కిట్స్, వస్తువులు, నగదు మొత్తం మంటలనుంచి సురక్షితంగా బయటికి తీసుకువచ్చారు. అంతేకాకుండా వారు స్వాదీనంచేసుకున్న సొమ్మును కూడా పంత్‌కుటుంబసభ్యులకు అందచేసారు. కారుప్రమాదానికి గురైనసమయంలో అక్కడే ఉన్న రజత్‌కుమార్,నిషుకుమార్‌లు వెంటనే స్పందించి కారునుంచి పంత్‌నుబయటకు తీసారు. తర్వాత అక్కడికి వచ్చిన బస్‌డ్రైవర్ సుశీల్‌కుమార్ అంబులెన్స్ ఏర్పాటుచేసి పోలీసులకు ఫోన్‌చేసారు.కారు కాలిపోతున్న సమయంలోక్రికెటర్ వస్తువులు నగదును ఇద్దరూ బయటకు తీసారు. కారునుంచి తీసిన నాలుగువేలను పోలీసులకునిజాయితీగా అందించారు. వీరిద్దరూ డెహ్రాడూన్ మాక్స్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న పంత్‌ను కూడా పరామర్శించారు. వీరి నిజాయితీకి పంత్‌కుటుంబసభ్యులు ఫిదా అయ్యారు.

## ఢిల్లీకేపిటల్స్ డైరెక్టర్‌గా గంగూలీ

### ఐపిఎల్ 2023లోకి బిసిసిఐ మాజీ బాస్ ఎంట్రీ

**న్యూఢిల్లీ:** బిసిసిఐ మాజీ అధ్యక్షుడు టీమిండియా దిగ్గజ మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ మళ్లీ ఐపిఎల్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు. వచ్చే సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్‌కు డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా సేవలందించనున్నాడు. ఇదే విషయమై ఢిల్లీ కేపిటల్స్ అధికారికంగాప్రకటించకపోయినా ఫ్రాంచైజీ వర్గాలు వెల్లడించినట్లు వార్తలు వెలువడ్డాయి. బిసిసిఐఅధ్యక్షుడిగా బాద్యతలు తీసుకోడానికి ముందు సౌరవ్ గంగూలీ ఢిల్లీ కేపిటల్స్‌కు హెడ్‌కోచ్, మెంటార్‌గా బాద్యతలు నిర్వహించాడు. ఇపుడు డైరెక్టర్ ఆఫ్‌క్రికెట్‌గా సేవలందించనున్నాడు. ఢిల్లీకేపిటల్స్ టీమ్‌తోపాటు ఆ ఫ్రాంచైజీకి చెందిన ఐఎల్‌టి20లోని దుబాయ్‌కేపిటల్స్, దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లోని ప్రిటోరియా కేపిటల్స్ టీమ్‌లకు కూడా డైరెక్టర్‌గా వ్యవహరించనున్నాడు. ఆయనతో చర్చలుజరుపుతున్నామని, ఫైనల్ అవుతున్న




దని, త్వరలోనే అధికారిక ప్రకటన వస్తుందని మేనేజ్‌మెంట్‌ప్రతినిధి ఒకరు తెలిపారు. ఇపుడు ఇక రికీపాంటింగ్‌కోచింగ్, సౌరవ్‌గంగూలీ గైడెన్స్‌లో ఢిల్లీకేపిటల్స్‌టీమ్ పనిచేస్తుంది. కరోనా విపత్కర పరిస్థితుల్లోను ఐపిఎల్‌ను విజయవంతంగాపూర్తిచేసాడు. ఐపిఎల్ 2020, ఐపిఎల్ 2021, సీజన్‌లను దుబాయివేదికగా విజయవంతంగాపూర్తిచేసాడు.

2022లో కొత్తఫ్రాంచైజీలు తీసుకొచ్చి 2023: 27 ఐపిఎల్‌ప్రసార హక్కుల అమ్మకంద్వారా వేలకోట్ల ఆదాయాన్ని బిసిసిఐ ఖజానాలో నింపాడు. అయితే జట్టు మార్పులపరంగా గంగూలీ నిర్ణయాలు బెడిసికొట్టడంతో ఆతడిని అధ్యక్షపదవినుంచి తప్పించాల్సివచ్చింది.

## మళ్లీ చేతన్‌శర్మకే సెలక్షన్‌కమిటీ ఛైర్మన్‌గిరీ!



**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌లో టీమిండియా ప్రదర్శన పేలవంగా మారడంతో జట్టు ఎంపికపై విమర్శలు వెల్లువెత్తి సెలక్షన్ కమిటీనే మొత్తంమార్చాలని బిసిసిఐ నిర్ణయించింది. తర్వాతజరిగిన న్యూజిలాండ్ సిరీస్‌లోకూడా అర్హత కలిగిన అనేకమంది యువ ఆటగాళ్లకు సెలక్షన్‌కమిటీ ఛాన్స్ ఇవ్వలేదు. దీనితోపదవీకాలంపూర్తికాకముందే బిసిసిఐ సెలక్షన్‌కమిటీపై వేటువేసింది. కొత్త అధ్యక్షుడు రోజర్‌బిన్నీ కఠిననిర్ణయం తీసుకున్నారు. చీఫ్ చేతన్‌శర్మతోసహా మొత్తం కమిటీని రద్దుచేస్తున్నట్లుప్రకటించారు. అయితే బిసిసిఐ ఆశించినస్థాయిలో స్పందన రాకపోవడంతో ఈసారి కూడా చేతన్‌శర్మకే అప్పగించాలని బిసిసిఐ భావిస్తోంది. ఆతనితోపాటు హర్వీందర్‌సింగ్‌కూడా సెలక్షన్ కమిటీలోకొనసాగనున్నాడు. బిసిసిఐ సలహా కమిటీ ఈపదవులకోసం కొందరిని ఇంటర్వ్యూలుచేసింది. వీరిలో చేతన్‌శర్మ, హర్వీందర్‌సింగ్, అమయ్ ఖురేషియా, అజయ్‌రాత్రా, ఎస్ఎస్‌దాస్, ఎస్‌శరత్, కానర్ విలియమ్స్ తదితరులున్నారు. ఇంటర్వ్యూల అనంతరం సిఎసి తాము షార్ట్‌లిస్ట్‌చేసిన వారిపేర్లను బిసిసిఐకి అందించింది. చేతన్‌శర్మ స్థానం భర్తీచేయడంలోఫ్రంట్‌రన్నరనిభావించిన వెంకటేశ్‌ప్రసాద్ పేరులేదు. 2020లో చేతన్‌శర్మ నాయకత్వంలో సెలక్షన్ కమిటీ ఏర్పాటయింది. చేతన్‌శర్మ కమిటీని రద్దుచేసినా వచ్చేసారి కూడా ఆతడే సెలక్షన్ కమిటీ ఛీఫ్‌గా ఉండవచ్చన్న అంచనాలు జోరందుకున్నాయి.

# వాణిజ్యం

## యేడాదిలో 10% రూపాయి పతనం

**ముంబై, జనవరి 3:** రూపాయి గతేడాది ఎందుకంతగా పడిపోయిందని ఎన్నో పార్టీల నేతలు విమర్శలు కురిపించారు. నిజానికి మన కరెన్సీ విలువ క్షీణత అన్నది మన ఆర్థిక వ్యవస్థ బలహీనత వల్ల కాదని, కేవలం అమెరికా డాలర్ బలోపేతం కావడం వల్లేనని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా పార్లమెంటులో స్పష్టం చేశారు. అలాగే ఇతర కరెన్సీలతో పోలిస్తే రూపాయి బలపడినట్లు చెప్పారు. ఆసియా కరెన్సీల్లో డాలర్‌తో ఎక్కువగా నష్టపోయింది నమ రూపాయే. ఆర్థిక మంత్రి చెప్పినట్లు డాలర్ బలపడడం ఇందుకు ప్రధాన కారణం. దీనికి తోడు ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం కొనసాగుతోంది. రష్యాపై అమెరికా, యూరప్ దేశాలు ఆంక్షలు విధించడం, ఇంధన సరఫరాలు తగ్గడం, కమోడిటీల ధరలు పెరగడం ఇలాంటి అనిశ్చిత పరిస్థితుల్లో డాలర్‌లోకి పెట్టుబడులు పెరిగాయి. పైగా అమెరికా సెంట్రల్ బ్యాంకు వడ్డీరేట్లను గణనీయంగా పెంచుతూ వస్తోంది. సున్నా నుంచి 4.25 శాతానికి రేట్లు చేరాయి. ఫలితంగా అమెరికా డెట్ మార్కెట్లోకి పెట్టుబడులు కొంత మేర తిరిగి వెళ్లడం సహజం. భారత కేపిటల్ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. ఒక యేడాదిలో ఇంత పెద్ద మొత్తం వెనక్కి వెళ్లిపోవడం కూడా రికార్డే. గతేడాది చైనా యువాన్, ఫిలిప్పీన్ పెసో, ఇండోనేషియా రూపయా 9శాతం నష్టపోయాయి. దక్షిణ కొరియా వాన్ 7శాతం, మలేషియా రింగిట్ 6శాతం చొప్పున క్షీణించాయి.కానీ మన రూపాయి 10 శాతం నష్టంతో ఓ దశలో 83.20కు పడిపోయింది. రూపాయికి ఇది జీవితకాల కనిష్టస్థాయి. అక్కడి నుంచి కొంత కోలుకుంది. రూపాయి విలువను కాపాడేందుకు ఆర్‌బిఐ కూడా కొంత ప్రయత్నించింది. అందుకే విదేశీ మారకం నిల్వలు 70బిలియన్ డాలర్ల మేర తరిగాయి. తిరిగి ఇప్పుడు ఇవి క్రమంగా పెరుగుతున్నాయి. దీనికి తోడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ కనుక రూపాయి క్షీణత మరింత కాలం కొనసాగదని, డాలర్‌తో 80 వద్ద స్థిరపడుతుందన్నఅంచనాను నిపుణులు వ్యక్తీకరిస్తున్నారు.




## రెండో రోజూ స్టాక్ సూచీలకు లాభాలే

**ముంబై, జనవరి 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ లాభాల్లోనే ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు కాసేపటికే కాస్త కోలుకుని లాభాల్లోకి మళ్లాయి. గరిష్టాల వద్ద అమ్మకాల సెగతో మధ్యాహ్నం తిరిగి నష్టాల్లోకి జారుకున్నాయి. మళ్లీ కొనుగోళ్ల మద్దతుతో పుంజుకుని ఇంట్రాడే గరిష్టాలకు చేరాయి. ఇలా రోజంతా ఊగిసలాట మధ్య సాగిన సూచీల పయనం చివరకు సెన్సెక్స్ 126.41 పాయింట్లు లాభపడి 61,294.20 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 35.10 పాయింట్లుపెరిగి 18,232.55 పాయింట్ల వద్ద నిలిచింది. యాక్సిస్ బ్యాంకు, టైటాన్ కంపెనీ, టిసిఎస్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంకు, విప్రో, నెస్లే ఇండియా వంటి షేర్లు పుంజుకున్నాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి, ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్, ఎన్‌టిపిసి, మారుతీ సుజుకీ, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.83 వద్ద నిలిచింది. రిలయన్స్ నావల్ కొనుగోలుకు ఎన్‌సిఎల్‌టి నుంచి అనుమతి లభించిన నేపథ్యంలో స్వాన్ ఎనర్జీ షేరు ధర మంగళవారం 6.55శాతం పెరిగి రూ.331.10వద్ద స్థిరపడింది. జోమాటో సిటిఒ, సహ వ్యవస్థాపకుడు గుంజన్ పాటిదార్ రాజీ నామా చేసిన నేపథ్యంలో సంస్థ షేర్లు 2.49 శాతం క్షీణించి రూ.58.80 వద్ద నిలిచింది.





## అదానీ-అంబానీ మధ్య ఎస్‌కెఎస్ 'పవర్'

**ముంబై, జనవరి 3:** దేశంలో ఏ కంపెనీని కొనాలన్నా, అమ్మాలన్నా అది తప్పకుండా అదానీ, అంబానీలను దాటాల్సిందే అన్నంత పోటీ నడుస్తోంది. రంగం ఏదైనా అవకాశాలను మాత్రం అంబానీ, అదానీలే అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. దిగ్గజ వ్యాపారవేత్తలైన గౌతమ్ అదానీ, ముఖేష్ అంబానీల మధ్య మరో ఆసక్తికర పోటీ నెలకొంది. ఈ రెండు వ్యాపారవేత్తలకు చెందిన కంపెనీలతో సహా మొత్తం ఏడు కంపెనీల ఛత్తీస్‌గఢ్‌కు చెందిన పవర్ కంపెనీ ఎస్‌కెఎస్ పవర్ జనరేషన్ కోసం బిడ్ చేశాయి. ఇదే సమయంలో అంబానీ-అదానీలతో పాటు ప్రభుత్వం కూడా ఈ కంపెనీని దక్కించుకునేందుకు ఆసక్తిచూపుతోంది. బ్యాంకు ఆఫ్ బరోడా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా పవర్ కంపెనీకి రూ.1,890 కోట్లకుపైగా రుణాన్ని అందించాయి. దీనికి ముందు అంబానీ, అదానీలు కూడా ల్యాంకో అమర్‌కంటక్ పవర్ కోసం వేలంలో పోటీపడ్డాయి. బ్యాంకులకు సంబంధించిన మూలాల ప్రకారం మొత్తం ఏడు బిడ్లు వచ్చాయని తెలుస్తోంది. తాజా బిడ్డింగ్ ప్రక్రియలో కంపెనీని దక్కించుకోవడానికి అదానీ, అంబానీ, ఎన్‌టిపిసిలతోపాటు టొరెంట్ పవర్, జిందాల్ పవర్, శారదా ఎనర్జీ అండ్ మినరల్స్, సింగపూర్‌కు చెందిన వాంటేజ్ పాయింట్ అసెట్ మేనేజ్‌మెంట్ కూడా ఎస్‌కెఎస్ జనరేషన్ కంపెనీ కోసం బిడ్ చేశాయి. కంపెనీకి చెందిన 600 మెగావాట్ల బొగ్గు ఆధారిత పవర్ ప్లాంట్ వర్కింగ్ కండిషన్లో ఉంది. దీనిని దక్కించుకునేందుకు మొత్తం 23కంపెనీలు ఆసక్తి చూపాయి. చివరి బిడ్ల సమర్పణకు గడువును బ్యాంకులు ఇప్పనటికి 4 సార్లు పొడిగించాయి. దీన్ని ముందుకు తీసుకెళ్లాలని కొందరు బిడ్డర్లు డిమాండ్ చేయడమే ఇందుకు కారణం. ఎన్‌టిపిసి తన సొంత బోర్డు, ప్రభుత్వం నుంచి అనుమతి పొందడానికి మరింత సమయం అవసరమని పేర్కొంది. ఎస్‌కెఎస్ కార్పొరేట్ దివాలా, పరిష్కార ప్రక్రియ ఏప్రిల్‌లో ప్రారంభమైంది. ప్రభుత్వ యాజమాన్యంలోని ఎన్‌టిపిసి ప్రస్తుతం 300 మెగావాట్ల సామర్థ్యం ఉన్న రెండు యూనిట్లను నడుపుతోంది. ఆర్థిక సంక్షోభం కారణంగా హాంకాంగ్‌కు చెందిన అగ్రిట్రేడ్ రిసోర్సెస్ కంపెనీ దీన్ని ఆపరేట్ చేయడంలో విఫలమైంది. ఈ కారణంగా విఫలమవడంతో గత యేడాది ప్రారంభంలో కంపెనీని మూసివేయాల్సి వచ్చింది. ఈ పవర్ కంపెనీని అగ్రిట్రేడ్ 2019లో కొనుగోలు చేసింది.



## ఎన్‌డిటివి షేరుకు రూ.48 డివిడెండ్

**న్యూఢిల్లీ, జనవరి 3:** న్యూఢిల్లీ టెలివిజన్ ఓపెన్ ఆఫర్లో షేర్లు విక్రయించిన వారికి అదానీ గ్రూప్ గుడ్‌న్యూస్ అందించింది. ఒక్కో షేరుపై రూ.48.65 చొప్పునన చెల్లించనున్నట్లు ప్రకటించింది. ఎన్‌డిటివి వ్యవస్థాపకులు రాధికా, ప్రణయ్ రాయ్‌లకు చెందిన మెజారిటీ వాటాలను ఒక్కో షేరుకు రూ.342.65 చొప్పున చెల్లించి అదానీ గ్రూప్ దక్కించుకున్న విషయం విదితమే. ఇప్పుడు అంతే మొత్తాన్ని ఓపెన్ ఆఫర్‌లో షేర్లు విక్రయించిన వారికి చెల్లించాలని అదానీ గ్రూప్ నిర్ణయించింది. ఎన్‌డిటివిలో రాధికా, ప్రణయ్ రాయ్‌లకు చెందిన 27.26 శాతం వాటాలను ఇటీవల అదానీ గ్రూప్ కొనుగోలు చేసింది. ఇందులో భాగంగా ఒక్కో షేరుకు రూ.342.65 చొప్పున మొత్తం 1.75 కోట్ల విలువైన షేర్లకుగానూ రూ.602.30 కోట్లను రాధికా, ప్రణయ్ రాయ్‌లకు చెల్లించింది. అయితే గతంలో ఎన్‌డిటివలో 26శాతం వాటాల కొనుగోలు చేసి అదానీ గ్రూప్ ఓపెన్ ఆఫర్ ప్రకటించింది. ఆ సమయంలో ఒక్కో షేరుకు 294 రూపాయల చొప్పున చెల్లించింది. ఓపెన్ ఆఫర్ ధరకు, ప్రమోటర్లకు చెల్లించిన ధరకు మధ్య వ్యత్యాసం ఉండడంతో భవిష్యత్‌లో చిక్కులు తలెత్తకుండా అదనపు చెల్లింపులకు తాజాగా ముందుకొచ్చింది. ఓపెన్ ఆఫర్‌లో దాదాపు 50లక్షలకు పైగా షేర్లను అదానీ గ్రూప్ కొనుగోలు చేసింది.




## చైనాను ఢీ కొడుతున్న టాటా, రిలయన్స్

**చైనా, జనవరి 3:** ప్రపంచ భౌగోళిక రాజకీయాలు, ఇతర ఉద్రిక్తతల నేపథ్యంలో కొన్ని దేశాల కు కంపెనీలు దూరంగా జరుగుతున్నాయి. ఈ నిర్ణయాలు మరికొన్నింటికి అదృష్టాన్ని తెచ్చి పడుతున్నాయి. రెండేళ్ల కిందట చైనా నుంచి చాలా కంపెనీలు వెళ్లిపోవాలని నిర్ణయించిన సమయంలో అవి వియత్నాంను ఎంచుకున్నాయి. దీంతో 2022లో ఆ దేశ జిడిపి 8.02శాతానికి పెరుగుతుందని అంచనా. 1997 తర్వాత ఈ స్థాయి వృద్ధి ఇదే తొలిసారి. ప్రపంచవ్యాప్తంగా టెలికం రంగం చాలా వేగంగా విస్తరిస్తోంది. కొత్త జనరేషన్ హైస్పీడ్ సర్వీసులతో చాలా దేశాలు ముందుకు సాగుతున్నాయి. ఈ క్రమంలో చైనాలో తయారైన టెలికం పరికరాలపై ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత రావడంతో ఈ విభాగంలో భారీ శూన్యత ఏర్పడింది. ఈ నిర్ణయంతో రిక్సన్ భారీ వ్యాపారాన్ని పొందుతోంది. 5జి పరికరాలకు ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకూ డిమాండ్ పెరుగుతోంది. ఈ క్రమంలో డిమాండ్‌కు తగినట్లుగా సరఫరా లేకపోవడంతో, భారత దేశంలో తయారైన 5జి పరికరాలకు గ్లోబల్ మార్కెట్‌లో భారీ అవకాశం ఉంది. టెలికం రంగంలో పెద్ద పోటీగా ఉన్న చైనాకు ప్రపంచం చెక్ పెడుతుండగా ఈ ప్రయాణంలో భారత్‌కు చాలా అవకాశాలు వచ్చాయి. 5జి టెలికం పరికరాల సరఫరా అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు టాటా గ్రూప్, రిలయన్స్ జియో అగ్రగామిగా మారాయి. టాటా గ్రూప్ అభివృద్ధి చేసిన 4జి ఆర్కిటెక్చర్‌ని ఉపయోగించడం ద్వారా బిఎస్ఎన్ఎల్ మార్కెట్లో తన వేగాన్ని పెంచింది. ఇదే సమయంలో జియో కూడా తన సొంత 5జి సాంకేతికతను మరింతగా అభివృద్ధి చేస్తోంది. చైనాకు ప్రత్యామ్నాయంగా మారేందుకు భారత దేశానికి అమెరికా సహాయం చేయగలదని ప్రొఫెసర్ ఏజే బాల్‌రాజ్ అభిప్రాయపడ్డారు. దేశంలో 4జి నెట్‌వర్క్‌ను ప్రవేశపెట్టడానికి దేశంలోని అతిపెద్ద ఐటి సేవల సంస్థ అయిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌తో బిఎస్ఎన్ఎల్ ఒప్పందం కుదుర్చుకున్న సంగతి విదితమే. ఈ డీల్ విలువ దాదాపు 16వేల కోట్ల రూపాయలుగా ఉంది. దీని ద్వారా టాటా గ్రూప్ సొంత సాంకేతికతను అభివృద్ధి చేసే పనిలో ఉంది. ఇందుకోసం టాటాలకు చెందిన టిసిఎస్ ప్రభుత్వ సంస్థలైన సి-డాట్, ఐటిఐ 4జి నెట్‌వర్క్, పరికరాలను అభివృద్ధి చేయడానికి కలిసి పనిచేస్తున్నాయి.

## భారత్‌పే సిఇఒ సుహైల్ సమీర్ రాజీనామా

**న్యూఢిల్లీ, జనవరి 3:** ఫిన్ టెక్ దిగ్గజం భారత్‌పేలోని పరిణామాలు మరోసారి చర్చకు దారితీశాయి. గత సంవత్సరం సహ వ్యవస్థాపకుడు అష్నీర్ గ్రోవర్‌ను తొలగించినప్పటి నుంచి కంపెనీ కార్యకలాపాలను పట్టించుకోలేదనే కారణంగా సిఇఒ సుహైల్ సమీర్‌ను తొలగించేందుకు ఆ సంస్థ యాజమాన్యం సిద్ధమైంది. సిఇఒ పదవి నుంచి తప్పించి సమీర్‌కు చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ ఈ పదవిని కట్టబెట్టనుంది. జనవరి 7 నుంచి సిఎఫ్ఒ బాధ్యతలు చేపట్టనున్నట్లు భారత్‌పే ప్రకటించింది. ఇక ప్రస్తుత సిఎఫ్ఒ నలిన్ నేగీ తాత్కాలిక సిఇఒగా విధులు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా భారత్‌పే బోర్డు చైర్మన్ రజనీష్ కుమార్ మాట్లాడుతూ, సమీర్ తన అద్భుతమైన సహకారం అందించినందుకు, వివిధ సవాళ్లను అధిగమించడంలో కంపెనీకి సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నేగి గతేడాది ఆగస్టులో భారత్‌పేలో చేరారు. గతంలో ఆయనకు సుమారు 10 సంవత్సరాల పాటు ఎస్‌బిఐ కార్డ్‌లలో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌గా పని చేసిన అనుభవం ఉంది. భారత్‌పే సంస్థలో గత కొద్దికాలంగా జరుగుతున్న వరుస ఘటనలతో నెలల వ్యవధిలో అనేక మంది సీనియర్ స్థాయి ఉద్యోగులు రాజీనామాలు చేశారు. వారిలో ఇటీవల చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ విజయ్ అగర్వాల్, పోస్ట్‌పే హెడ్ నెహుల్ మెల్హోత్రా,లెండింగ్-కన్స్యూమర్ ప్రొడక్ట్స్ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ రజత్ జైన్ సహా ముగ్గురు సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు కంపెనీకి రాజీనామా చేశారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.